
అనుదినం... జనస్వరం

నవతెలంగాణ

సమగ్ర తెలుగు దినపత్రిక

వరంగల్-హనుమకొండ

ములుగు, భూపాలపల్లి, జనగామ, మహబూబాబాద్



రైతు వేదిక నిర్వహణ ఎలా ?

నిర్వహణకు నిధులు ఆపేసిన ప్రభుత్వం

బకాయిలు 18 లక్షల 99000

నవతెలంగాణ-తొర్రూరు

రైతు వేదికల నిర్వహణకు ప్రభుత్వం నుంచి వచ్చే నిధులు ఆగిపోయాయి. దీంతో రైతు వేదికల నిర్వహణ వ్యవసాయ విస్తరణ అధికారులకు భారంగా మారింది. కొంతవరకు నిర్వహణకు సొంతంగా అధికారులు ఖర్చు చేసుకుంటున్నారు. ప్రభుత్వం ఇటీవల దశాబ్ది ఉత్సవాలను నిర్వహించింది. రైతు వేదికల వద్ద ఆర్భాటంగా ఉత్సవాలు నిర్వహించిన వ్యవసాయ శాఖ వాటి నిర్వహణకు నిధులు ఇవ్వడంలో మాత్రం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నట్లు వ్యవసాయ అధికారులు వాపోతున్నారు. మూడేళ్ల కిందట కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల నిధులతో క్లస్టర్ వారీగా రైతు వేదికలను నిర్మించిన ప్రభుత్వం వ్యవసాయ విస్తరణ అధికారులను నియమించి రైతు వేదికల నుంచి కార్యకలాపాలు సాగించాలని సంకల్పించింది. ప్రతిరోజు ఉదయం సాయంత్రం కేటాయించిన వ్యవసాయ విస్తరణాధికారులు రైతు వేదికలో రైతులకు అందుబాటులో ఉంటూ మిగతా సమయంలో క్షేత్రస్థాయిలో సందర్శించి వారికి సలహాలు ఇవ్వాలని ఆదేశాలు ఇచ్చింది. మంచినీరు, విద్యుత్తు, పారిశుద్ధ్యం వంటి నిర్వహణ ఖర్చులకు ప్రతినెల తొమ్మిది వేల రూపాయలు అందిస్తామని ప్రభుత్వం ప్రకటించింది. కానీ గత రెండున్నర సంవత్సరాల నుంచి వీటిని విడుదల చేయకపోవడంతో విస్తరణ అధికారులు సొంతంగా నెల నెల ఖర్చులు చెల్లించుకోలేక అవస్థలు పడుతున్నారు. తొర్రూరు మండల వ్యాప్తంగా మున్సిపల్ కేంద్రంలో ఒకటి, నాంచారి మడూరు గ్రామంలో ఒకటి, కంటాయపాలెం గ్రామంలో ఒకటి, హరిపురాల గ్రామంలో ఒకటి, మాటేడు గ్రామంలో ఒకటి, అమ్మపురం గ్రామంలో ఒక రైతు వేదికను నిర్మించారు. వీటి నిర్వహణకు మొదటి ఐదు నెలలు ఒక్కొక్క దానికి తొమ్మిది వేల రూపాయల చొప్పున ప్రభుత్వం చెల్లించింది. అటు తర్వాత నిర్వహణ ఖర్చులను నిలిపివేసింది. మొత్తం 18 లక్షల 99 వేల రూపాయల నిధులు రావాల్సి ఉంది. తాజాగా ఉత్సవాల పేరుతో చేపట్టిన కార్యక్రమాల్లోనూ వీరు స్వయంగా ఆవరణలు శుభ్రం చేయించడం ఇతరత్రా పనుల్ని సొంతంగా నిర్వహించాల్సి వచ్చింది. ఎందుకు ఒక్కొక్క కేంద్రానికి కనీసం పదివేల రూపాయలు పైగా ఖర్చు అయినట్లు తెలుస్తుంది.



ఊరికి దూరంగా....!

పలుచోట్ల రైతు వేదికలు గ్రామాలకు దూరంగా ఉండటంతో రైతులు అక్కడికి వచ్చేందుకు ఆసక్తి చూపడం లేదు. అధికారుల ఆదేశాల మేరకు వ్యవసాయ విస్తరణ అధికారులు అక్కడే ఉంటూ ప్రతిరోజు రైతు వేదికల్లో రైతుల కోసం ఎదురుచూడాల్సి వస్తుంది. ఈ వేదికలో వ్యవసాయ అధికారి, రైతుబంధు అధ్యక్షుడు కూర్చునేందుకు కుర్చీలు, బల్లలు, మైక్ సెట్ వంటివి సమకూర్చారు. ప్రజా ఉపయోగ కార్యక్రమాలు వివిధ శాఖల సమావేశాలకు వీటిని వాడుకునేలా ప్రభుత్వం అవకాశం కల్పించింది. సమావేశం తర్వాత రైతు వేదికను శుభ్రం చేసుకోవాల్సిన బాధ్యత వ్యవసాయ విస్తరణ అధికారిపై పడుతోంది. వీటి నిర్వహణ భారంగా మారుతుంది. ఒకవైపు మరుగుదొడ్లు శుభ్రం చేయడానికి నిధులు లేక అవి ఉపయోగం లో లేవు.

నిర్వహణకు నిధులు లేక......!

రైతు వేదిక నిర్వహణకు ప్రభుత్వం నెలవారి నిధులు కేటాయించాలని పలువురు అధికారులు పేర్కొంటున్నారు. కనీసం మరుగుదొడ్ల నిర్వహణ కూడా నిధులు లేవని అన్ని మేమే సమకూర్చుకోవాల్సి వస్తుందని వాపోయారు. అధికారులకు ఈ విషయం గురించి చెబితే ప్రభుత్వం నుంచి నిధులు రావడం లేదంటున్నారని, మీరే భరించుకోవాలని చెబుతున్నారని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. సొంతంగా కొన్ని భరిస్తున్న మొత్తం మోయలేని భారంగా మారిందని వారు వాపోతున్నారు.

రైతు భీమాకు దరఖాస్తు చేసుకోవాలి

నవతెలంగాణ -మహాముత్తారం

తెలంగాణ ప్రభుత్వం జారీ చేసిన పట్టా పాస్ బుక్కులు వచ్చినవారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని మహముత్తారం ఏవో సతీష్ తెలిపారు. 18-06 -2023 వరకు రెవెన్యూ పాస్ పుస్తకం, కొత్తపోడు హక్కు పత్రం కలిగి ఉండి 18 నుండి 59 సంవత్సరాల వయసు కలిగిన వారు ఈనెల 31 ఒక్క తేదీ లోపు సంబంధిత సెక్టార్ ఏఈఓల వద్ద రైతు బీమా దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. రైతు బీమాకు కావాలసిన పత్రాలు పట్టా పాసు పుస్తకం, రైతు ఆధార్, నామిని ఆధార్‌తో స్వయంగా పట్టాదారు వచ్చి రైతు వేదికలో ఏఈఓ వద్ద దరఖాస్తు చేసుకోవాలని సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.

పంటల సాగులో విత్తనాల ఎంపికే 'కీలకం'

అప్రమత్తతే మేలు- నకిలీ విత్తనాలతో జాగ్రత్త

వ్యవసాయ అధికారుల సూచనలు పాటించాలి

మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్



నవతెలంగాణ-పెద్దవంగర

పంటల సాగులో విత్తనాల ఎంపికే అత్యంత కీలకమని పెద్దవంగర మండల వ్యవసాయ అధికారి కుమార్ యాదవ్ అన్నారు. వానాకాలం సీజన్ ప్రారంభమైంది. రుతుపవనాలు రావడంతో రైతులు సాగు చేసేందుకు సన్నద్ధమయ్యారు. ఇప్పటికే విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేసి సాగుకు సిద్ధంగా ఉన్నారు. ఈ సమయంలో రైతులు తగు జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ శాఖ అధికారులు సూచిస్తున్నారు. ప్రతి ఏటా నకిలీ విత్తనాల బారిన పడిన రైతులు ఆర్థికంగా నష్ట పోతున్నారు. విత్తు కొద్ది పంట అనే నానుడిని రైతులు గుర్తించి ఎంపికలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులు సూచిస్తున్నారు. గత రబీ సీజన్లో మండలంలో 14వేల ఎకరాల్లో సాగు విస్తీర్ణం నమోదైంది.వరి12,606 ఎకరాల్లో, మొక్కజొన్న 714 ఎకరాల్లో, మిర్చి 190 ఎకరాల్లో, మామిడి 850 ఎకరాల్లో సాగు చేశారు. గత ఖరీఫ్ సీజన్లో పత్తి 5100 ఎకరాల్లో సాగు చేశారు. మండలంలో 9590 మంది రైతులు వివిధ పంటలతో సాగు చేస్తున్నారు. వ్యవసాయ శాఖ లైసెన్సు పొందిన దుకాణాల్లో మాత్రమే విత్తనాలు కొనుగోలు చేయాలి. ప్రభుత్వంతో ఒప్పందం కుదుర్చుకున్న సంస్థల నుంచి తీసుకోవడం మంచిది. కొనుగోలు చేసిన విత్తనాలకు బిల్లులు తప్పని సరిగా తీసుకోవాలి. బిల్లుపై రైతు చిరునామా, గడువు తేదీ, కంపెనీ పేరు, లేబుల్, పరిమాణం, విత్తనధర, అమ్మినవారి సంతకం వంటివి తప్పకుండా ఉండాలి. విత్తన బస్తాపై ముద్రించిన ధ్రువపత్రం, పంట చేతికి వచ్చే వరకు బిల్లును రైతులు భద్రపరచుకోవాలి. విత్తనాలు కొన్న వెంటనే మొలక శాతం పరీక్షించుకోవాలి. విత్తన సంచులను, రైతుల నమూనా వివరాల కోసం పంట కోతకు వచ్చేవరకు ఉంచుకోవాలి.నకిలీ విత్తనాలతో మోసపోతే వ్యవసాయ అధికారులకు ఫిర్యాదు చేయాలి. బిల్లులన్నీ జాగ్రత్తగా ఉంచుకుంటే విత్తనాలు అమ్మిన వారిపై తగు చర్యలకు సిఫారసు చేయవచ్చు. బాధిత రైతు నష్టపరిహారం పొందే అవకాశం ఉంటుంది.

అప్రమత్తతే మేలు...

నకిలీ విత్తనాలతో నష్టపోయిన రైతులు పరిహారం పొందడానికి అవకాశం ఉంటుంది. విత్తన నాణ్యత ప్రమాణాల కన్నా తక్కువ మొలక శాతం ఉండి, దిగుబడిపై ప్రభావితం చూపినట్లు భావిస్తే కంపెనీపై మండల వ్యవసాయ అధికారి ద్వారా జిల్లా వ్యవసాయ సంచాలకులకు ఫిర్యాదు చేయవచ్చు. ముందు జాగ్రత్తతో విత్తనాలు కొనుగోలు చేసుకుంటే మంచిదని తెలిపారు. రైతులు వ్యవసాయ అధికారుల సూచనలు విధిగా పాటించాలి.

ఆపదలో అండగా రైతు బీమా

కొత్తగా పట్టాపాస్ బుక్ పొందినవారు అర్హులే

రైతు బీమాకు ఆగస్టు 5 వరకే గడువు

వ్యవసాయ విస్తరణ అధికారి యశస్విని



నవతెలంగాణ-పెద్దవంగర

రైతన్నలకు ఆపదలో అండగా రైతు బీమా నిలుస్తుందని వడ్డెకొత్తపల్లి క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారి యశస్విని అన్నారు. ఇటీవల కాలంలో కొత్తగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన వారు రైతు బీమా కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఇటీవల పోడు పట్టాలు పొందిన వారితో పాటుగా, కొత్తగా భూములు కొని పట్టాపాస్ పుస్తకాలు వచ్చిన వారు సైతం దరఖాస్తు చేసుకోవాలని పేర్కొన్నారు. మండల పరిధిలోని అన్ని గ్రామాలకు చెందిన రైతులు, కొత్తగా పట్టా పాస్ బుక్ పొందిన కూడా ఇప్పటివరకు రైతు బీమా చేయించుకొని 18-59 సంవత్సరాల వయస్సు గల రైతులు వెంటనే రైతు బీమా కోసం వ్యవసాయ విస్తరణ అధికారులకు దరఖాస్తులు అందజేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అందించిన పోడు పట్టాదారులు కూడా రైతు బీమాకు దరఖాస్తు చేసుకోవచ్చని పేర్కొన్నారు. రైతులు దరఖాస్తు చేసుకోవడానికి ఆగస్టు 5వ తేది గడువుని,2023 జూన్ 18వ తేదీ లోగా పట్టా పాస్ పుస్తకాలు పొందిన వారు అర్హులని తెలిపారు. రైతు బీమా దరఖాస్తు ఫామ్ తో పాటుగా, పట్టాపాస్ బుక్ జిరాక్స్, రైతు ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు జత చేసి సంబంధిత ఏఈఓలను సంప్రదించాలని సూచించారు. రైతు బీమా ఒక్కసారి చేయించుకుంటే సరిపోతుందని, గతంలో రైతు బీమా చేయించుకున్న రైతులు మరోసారి చేయించు కోవాల్సిన అవసరంలేదని పేర్కొన్నారు.ఈఅవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



సబ్సీడీ పథకాలకు మంగళం

రైతుబంధు రాకతో మాయమైన రాయితీ యూనిట్లు
విత్తనాలు, పనిముట్లపై సబ్సిడీ ఎత్తివేత
చిన్న, సన్న కారు రైతులపై అదనపు భారం
ఊపందుకుంటున్న వానాకాలం సాగు పనులు



నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు డివిజన్ పరిధిలో అన్నదాతలు కోటి ఆశలతో వానాకాలం పంటల సాగు మొదలుపెట్టారు. మృగశిర కార్తె ప్రవేశంతో పొలం బాట పట్టారు. అయితే రైతులకు సర్కారు నుంచి ప్రోత్సాహం లభించడం లేదు. ప్రత్యామ్నాయ లాభసాటి పంటలు వేయాలని ప్రభుత్వం సూచనలు చేస్తూనే రాయితీపై విత్తనాలు,రుణమాఫీ, వ్యవసాయ పనిముట్లు అందించే పథకాలు క్రమంగా కనుమరుగు చేస్తుంది. రైతుబంధు పథకం వచ్చిన తర్వాత సబ్సిడీ పథకాలన్నీ ఎత్తివేయడంతో రైతులు విత్తనాల నచి మొదలు వ్యవసాయ పనిముట్లు వరకు పూర్తిగా సొమ్ము చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తుంది. దీంతో రైతన్నకు సాగు భారంగా మారుతుంది.

డివిజన్లో పత్తి పంట తర్వాత అత్యధికంగా సాగయ్యే పంటలు పెసర, మిర్చి, సోయా, గతంలో ప్రభుత్వం 50శాతం సబ్సిడీపై రైతులకు విత్తనాలు అందజేసింది. కానీ గత మూడు ఏళ్లుగా సబ్సిడీ పూర్తిగా నిలిపివేసింది. దీంతో పూర్తి ధర చెల్లించి రైతులు బహిరంగ మార్కెట్లో విత్తనాలు కొనుగోలు చేయాల్సి వస్తుంది. సబ్సిడీ ఎత్తివేతతో రైతులపై అదనపు ఆర్థిక భారం పడుతుంది.

జాడ లేని పంటల బీమా..!

వాతావరణ ఆధారిత పంటల బీమా పథకానికి రాష్ట్ర ప్రభుత్వం మంగళం పాడింది. కొన్ని నెలల నుంచి పత్తి, మిర్చి పండిస్తున్న రైతులు అతి వృష్టి, అనావృష్టి కారణంగా దిగుబడులు రాక తీవ్రంగా నష్టపోతున్నారు. వారికి లబ్ది చేకూర్చేలా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఆరేళ్ల క్రితం వాతావరణ ఆధారిత పంటల బీమా పథకాన్ని ప్రవేశపెట్టాయి. పథకంలో 80 శాతం మంది రైతులు చేరారు. రెండేళ్ల క్రితం అతివృష్టితో నష్టపోయిన రైతుకు నష్టపరిహారం చెల్లించారు. ఆ తర్వాత రాష్ట్ర ప్రభుత్వం ఈ పథకాన్ని నిలిపివేసింది. ఫలితంగా ప్రకృతి వైపరీత్యాలతో పంటలు నష్టపోయిన రైతులు పరిహారానికి నోచుకోవడం లేదు.

'యంత్రలక్ష్మి' కి మంగళం..!

రైతులు ఆధునిక వ్యవసాయం చేసేందుకు సాగులో యాంత్రీకరణ పెంచేందుకు ప్రభుత్వం యంత్ర లక్ష్మీ పథకాన్ని ప్రవేశపెట్టింది. దీని ద్వారా చిన్న సన్న కారు రైతులకు సబ్సిడీపై ట్రాక్టర్లు, రోటవేటర్లు, నాగళ్ళు, పవర్ స్ప్రేలు, యంత్రాలు రాయితీపై అందించేది. యంత్రలక్ష్మీ పథకాన్ని పూర్తిగా ఎత్తివేసింది. దీంతో రైతులు పనిముట్లు సైతం బయట మార్కెట్లో పూర్తి సొమ్ము చెల్లించి కొనుగోలు చేయాల్సి వస్తుంది.

రద్దయిన పావలా వడ్డీ..!

పంటపై తీసుకున్న రుణాలు మార్చి 30లోపు చెల్లించిన వారికి గతంలో పావలా వడ్డీ మాత్రమే వసూలు చేసేవారు. మిగతా వడ్డీ రాష్ట్ర ప్రభుత్వం చెల్లించేది. మూడేళ్ల క్రితం పావలా వడ్డీనీ ప్రభుత్వం రద్దు చేసింది. దీంతో రైతులకు పంట రుణాలపై వడ్డీ భారం తప్పడం లేదు.

అటకెక్కిన రుణమాఫీ..!

2018 డిసెంబర్ 11లోపు రైతులు తీసుకున్న లక్ష రూపాయల లోపు పంట రుణాలు మాఫీ చేస్తామని ప్రభుత్వం అసెంబ్లీలో ఎన్నికల ముందు ప్రకటించింది. అయినా ఇప్పటివరకు అమలుకు నోచుకోలేదు.

విత్తనాలు సబ్సిడీపై అందించాలి : మహమ్మద్ యాకూబ్, సీపీఎం మండల పార్టీ కార్యదర్శి తొర్రూరు



ప్రభుత్వం సబ్సిడీపై విత్తనాలు అందించకపోవడంతో చిన్న సన్న కారు రైతులపై అదనపు భారం పడుతుంది. రైతులకు సంబంధించిన పథకాలపై ప్రభుత్వం పునరాలోచించాలి. విత్తనాలు, వ్యవసాయ పనిముట్లు సబ్సిడీపై అందించాలి.

పెసర సాగుకు అనువైన సమయం ఇదే

నవతెలంగాణ-తొర్రూరు

వాన కాలంలో సాగు చేసే అపరాలలో పెసర ముఖ్యమైన పంట. ఈ సీజన్లో పెసర సాగు చేసుకుంటే అధిక ఆదాయం పొందవచ్చని తొర్రూరు మండల వ్యవసాయ అధికారి కేఎస్ కుమార్ యాదవ్ తెలిపారు. పెసర పంట సాగులో తీసుకోవాల్సిన జాగ్రత్తలు ఆయన రైతులకు వివరించారు.

నేలలు... విత్తన మోతాదు...

తేమను బట్టి ఉంచే అన్ని రకాల భూములలో పెసర పంట సాగు చేసుకోవచ్చు. చౌడు నేలలు, మురుగునీరు నిలిచే నేలలు ఈ పంట సాగుకు పనికిరావు. ఒక ఎకరానికి 8 నుంచి పది కిలోలు సరిపోతుంది. మూడు కాలాలలో విత్తుకోవచ్చు.

విత్తన శుద్ధి... విత్తే దూరం... విత్తే పద్ధతి...

కిలో విత్తనానికి ఐదు మిల్లీలీటర్ల మోనోక్రోటోఫాస్ ను కలిపి విత్తన శుద్ధి చేసినట్లయితే సుమారు 15 నుంచి 20 రోజుల వరకు రసం పీల్చే పురుగులను నివారించవచ్చు. మొదటిసారి పంటను సాగు చేసేటప్పుడు రైజోబియం కల్చర్ ను విత్తనానికి పట్టించాలి. 200 గ్రాముల రైజోబియం కల్చర్ ఎకరానికి సరిపడా విత్తనానికి బాగా కలిపి నీడలో ఆరబెట్టి విత్తుకోవాలి. మొదట శిలీంద్రనాశిని మందుతో శుద్ధిచేసి ఆరబెట్టిన తర్వాత రైజోబియంను పట్టించాలి.

వానాకాలం, వ్యాసంగిలో సాళ్ల పద్ధతిలో ఆరుతడి పంటగా విత్తినప్పుడు సాలుకు సాలుకు మధ్య 30 సెంటీమీటర్ల మొక్కకు మొక్కకు మధ్య పది సెంటీమీటర్లలో దూరం ఉండేలావేసుకోవాలి. వేసవిలో ఆరుతడి పంటగా విత్తుకునేటప్పుడు సాలుకు సాలుకు మధ్య 22 సెంటీమీటర్ల దూరం ఉండేటట్లు విత్తుకోవాలి.

నాగలితో లేదా కల్టివేటర్తో ఒకసారి, ఆ తర్వాత గొర్రెతో రెండుసార్లు భూమిని మెత్తగా దున్ని చదును చేసి విత్తుటకు సిద్ధం చేసుకోవాలి. సాళ్ల పద్ధతిలో నాగలి లేదా గొర్రుతో వెత్తుకోవాలి. యాంత్రికంగా ట్రాక్టర్, కల్టివేటర్ లేదా సీడ్ డ్రిల్ డ్రం ఫర్టిలైజర్తో బోదే కాలువల పద్ధతిలో కూడా విత్తుకోవచ్చు.

అంతర పంటలు...రసాయన ఎరువులు...పంట దిగుబడి...

కంది, పత్తి, మొక్కజొన్న, వేరుశనగ తదితర పంటలతో పెసర పంటను అంతర్ పంటగా సాగు చేసుకోవచ్చు. ఎకరానికి 8 కిలోల నత్రజని, 20 కిలోల భాస్వరం ఇచ్చే ఎరువులు ఆఖరి దుక్కిలో వేసుకోవాలి. అనగా 10 కిలోల యూరియా, 125 కిలోల సింగిల్ సూపర్ ఫాస్ఫేట్, లేదా 50 కిలోల డిఏపిని వాడాలి. వరి తరువాత మాగాణీల్లో విత్తుకున్నప్పుడు ఎరువు వేయడం వీలుపడదు. అవసరం మేరకే పోషకాలను పై పాటుగా పిచికారి ద్వారా అందించాలి. భూసార పరీక్షల ఆధారంగా సిఫార్సు మేరకు రసాయన ఎరువులు వాడాలి. ప్రస్తుత వానాకాలం సీజన్లో ఐదు నుండి 6 క్వింటాళ్ల పంట దిగుబడి వస్తుంది.



కేఎస్ కుమార్ యాదవ్, మండల వ్యవసాయ అధికారి తొర్రూరు

ఎరువులు యాజమాన్యం...

సేంద్రియ ఎరువులు అయితే చివరి దుక్కిలో ఎకరానికి రెండు టన్నుల పశువుల ఎరువు వేసుకోవాలి. ముందు పంట మోళ్లను రోటవేటర్తో భూమిలో కలియదున్నాలి. జీవన ఎరువులు అయితే రైజోబియం కల్చర్ను విత్తనానికి పట్టించి ఉపయోగించాలి. 100లీటర్ల నీటిలో 10గ్రాముల పంచదార లేదా బెల్లం లేదా గంజి పొడరను కలిపి పది నిమిషాలు మరగబెట్టి చల్లార్చాలి. చల్లారిన ద్రావణం 8 కిలోల విత్తనాలపై చల్లి దానికి 200 గ్రాముల రైజోబియం కల్చర్ పొడిని బాగా కలియబెట్టి విత్తనం చుట్టూ పొరలా ఏర్పడేటట్లు జాగ్రత్త వహించాలి. ఈ ప్రక్రియకు పాలిథిన్ సంచులను ఉపయోగించు కోవచ్చు. రైజోబియం పట్టించిన విత్తనాన్ని నీడలో ఆరబెట్టి విత్తుకోవాలి. ఎకరానికి రెండు కిలోల పాస్ఫో బ్యాక్టర్ను కలిపి దుక్కిలో గాని, విత్తనం విచ్చేటప్పుడుగాని సాళ్లలో పడేటట్లు వేసుకోవాలి. ఈ ఎరువు మొక్కలు లభ్యం కానీ రూపంలో ఉన్న భాస్వరం లభ్యమవుతుంది.

విత్తన రకాలు...

ఎం జి జి 295, డబ్ల్యు జి జి-37, టి యం-96-2, ఎం జి జి 347 (మధిర పెసర), ఎం జి జి 348(భద్రాద్రి పెసర), ఎం జి జి 351(శ్రీరామ), డబ్ల్యు జి జి-42(యాదాద్రి) తదితర రకాలు సాగు చేసుకునేందుకు అనుకూలం. పంటకాలం 80 నుంచి 85 రోజులలో పూర్తవుతుంది.



రైతుబంధుయ సమితులకు బాధ్యతలేవీ ?

నాలుగేళ్లుగా అధికారాలు అప్పగించని ప్రభుత్వం

నవతెలంగాణ-మల్హర్‌రావు

రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతుబంధు సమితిలు ఎందుకు పనికిరాకుండా పోయాయి. వ్యవసాయం దాని అనుబంధ రంగాల అభివద్ధిలో కీలకపాత్ర పోషించేలా ప్రభుత్వం వీటిని ఏర్పాటు చేసిన విషయం విదితమే. 2018లో ఏర్పాటైనప్పటి నుంచి రైతుబందు సమితి సభ్యులకు ఎలాంటి బాధ్యతలు, విధులు అప్పగించలేదు. మండలంలోని 15 గ్రామ పంచాయతీల్లో ఒక మండల కోఆర్డినేటర్, గ్రామానికి ఒక కోఆర్డినేటర్ మొత్తం 16మందిని కోఆర్డినెటర్లను నియమించారు. పట్టా భూములున్న రైతులను సమితి సభ్యులుగా నియమించారు.ఈ సమితులకు అన్ని రకాల అధికారాలు కట్టబెడుతుందన్న ప్రచారం జోరుగానే జరిగింది.రైతుబందు పథకం,రైతు బీమా, గ్రామాల్లో భూ సమస్యల పరిస్కారనికి అధికారులతో కలిసి పని చేస్తారని అధికారులు చెప్పారు.పంటలకు గిట్టుబాటు ధరలు,క్రాప్ కాలనీల ఏర్పాటు, గిట్టుబాటు ధరలు పెంచి మార్కెట్ ధరలు కల్పిస్తారన్న ప్రచారం చేశారు.అలాగే రూ.500 కోట్లతో రైతునిధి ఏర్పాటు చేస్తామని ప్రభుత్వం అప్పట్లో ప్రకటించింది.నేటికి అవేమి అమలుకు నోచుకోకపోగా రైతుబందు సమితిలు ఉత్సవ విగ్రహాల్లా మిగిలి పోయారు.

కార్యక్రమాలకు ఆహ్వానిస్తున్నాం : ఏవో మహేష్

రైతుబందు సమితి మండల కోఆర్డినేటర్ తోపాటు గ్రామ కోఆర్డినెటర్లను రైతు వేదికల్లో నిర్వహించే అన్ని ప్రభుత్వ కార్యక్రమాలకు ప్రోటోకాల్ ప్రకారం ఆహ్వానాలు పంపుతున్నాం.

























సమగ్ర వ్యవసాయం రైతు జీవనాధారం

జిల్లా వ్యవసాయ అధికారి ఉషాదయాల్



నవతెలంగాణ-వరంగల్

వాతావరణ మార్పులతో వర్షాకాలంలో కొంతమేరకు వర్షాలుపడక ఆల స్యంగా వర్షాలుపడితే స్వల్పకాలిక పంటలు వేయాలనితద్వారా రై తుల కు లాభంచేకూరుతుందని వ్యవసాయశాఖ వరంగల్‌జిల్లా అధికారి ఉషా దయాల్ పేర్కొన్నారు. వ్యవసాయ ప్రత్యేక సంచిక కోసం 'నవతెలంగాణ 'తో ముఖాముఖిగా మాట్లాడారు.

నవతెలంగాణ : వరంగల్ జిల్లాలో పత్తి మిర్చి ఎన్ని ఎకరాలలో సాగు చేస్తున్నారు

జిల్లా వ్యవసాయ అధికారి : వరంగల్ జిల్లాలో వార్షిక లక్ష్యం 30 వేల ఎకరాలు పత్తి, లక్ష్యం 30వేల ఎకరాలు మిర్చి 16 వేల ఎకరాలు పంట సాగు చేయనున్నారు.

నవతెలంగాణ : భూసార పరీక్షలు నిర్వహించారా ?

జిల్లా వ్యవసాయ అధికారి : 2017 నుండి భూసార పరీక్షలు నిర్వహిం చడం లేదు. ప్రత్యేకంగా గతంలో కెమికల్ కొనుక్కోవడానికి బడ్జెట్‌ని ప్ర భుత్వం కేటాయించేవారు. ప్రైవేటుగా రైతులు భూసార పరీక్షలు చేయిం చుకోవాలంటే ములుగురోడ్డులోని ఫార్మారైతు శిక్షణ కేంద్రంలో భూసార పరీక్షలు చేసుకోవచ్చు.

నవతెలంగాణ : అకాలవర్షానికి నష్టపోయిన రైతులు ఎంతమంది ?

జిల్లా వ్యవసాయ అధికారి : అకాల వర్షానికి 56,840 మంది రైతులు మొత్తం నష్టపోయారు. అందులో రూ.8.74 కోట్లు పంటలు నష్టపోయి న రైతులకు వచ్చాయి. మిగతా రూ.60.92 కోట్లు రావాల్సి ఉంది.

నవ తెలంగాణ : వరంగల్ జిల్లాలో మొత్తం రైతులు ఎంతమంది ?

జిల్లావ్యవసాయఅధికారి : వరంగల్ జిల్లాలో మొత్తం రైతులు 1,75, 000 మంది ఉన్నారు.

నవతెలంగాణ : నకిలీవిత్తనాలపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారు?

జిల్లావ్యవసాయ అధికారి : వరంగల్ జిల్లాలో నకిలీవిత్తనాలు అరిక ట్టేందుకు టాస్క్‌ఫోర్స్ పోలీసులతోకలిసి అధికారులు ఇప్పటివరకు చెన్నా రావుపేట, గీసుకొండలో ఐదుగురిపై కేసులు నమోదు చేశాం.

నవతెలంగాణ : ఒక ఏఈఓ ఎన్ని ఎకరాలు చూడాలి ?

జిల్లా వ్యవసాయ అధికారి : ఒక ఏఈవో 5వేల ఎకరాలు చూడాలి. రై తుల సందేహాలను వారికి అర్థమయ్యేటట్లు పంటల సాగుకు సలహాలు సూచనలు ఇవ్వాలి.

నవ తెలంగాణ : ప్రభుత్వం ఏయే పంటల పైన సబ్సిడీ ఇస్తుంది ?

జిల్లా వ్యవసాయ అధికారి : ప్రస్తుతం ప్రభుత్వం జీలుగు విత్తనాలపై 60 శాతం సబ్సిడీ ఇస్తుంది.

నవ తెలంగాణ : ఎంతమంది పోడు రైతులకు పట్టాలు ఇచ్చారు ?

జిల్లా వ్యవసాయ అధికారి : పోడు భూములు 3262 మంది రైతులకు 7232 ఎకరాలకు పట్టాలు అందజేశాం. ఈ సంవత్సరం ఖరీఫ్ సీజన్ నుండి పోడు రైతులకు రైతుబంధు అందజేస్తున్నాం.

నవతెలంగాణ : ఈ ఏడాది ఆయిల్‌ఫామ్ సాగులక్ష్యం ఎన్ని ఎకరాలు ?

జిల్లా వ్యవసాయ అధికారి : గతంలో 26 ఎకరాల ఆయిల్ ఫామ్ వేశా రు. ఈసారి 10వేలఎకరాల ఆయిల్‌ఫామ్ సాగులక్ష్యం కాగా ప్రస్తుతం 7ఎకరాలకు మొక్కలు ఆయిల్‌ఫామ్ మొక్కలు నర్సరీలో అందుబాటులో ఉన్నాయి.

నవ తెలంగాణ : పంట పెట్టుబడికి రైతులకు ఎంత అందజేస్తున్నారు.

జిల్లా వ్యవసాయఅధికారి : రైతులకు వానకాలంలో ఐదువేలు, వా షింగ్ రూ.5 వేలు మొత్తం ఏడాదికి రూ.10 వేలు రైతులకు రైతుబంధు ప్రభుత్వం ఇస్తుంది.

నవ తెలంగాణ : రైతులకు మీరిచ్చే సలహాలు సూచనలు ?

జిల్లా వ్యవసాయ అధికారి : స్వల్పకాలిక పంటలు వేసుకోవాలి ఏదైనా తెగులు వచ్చినప్పుడు మీకు అందుబాటులో ఉన్న ఏఈఓ లను అడిగి ఎరువులను, పంట పురుగు నివారణకు మందులను పిచికారి చేయాలి. అవగాహన లేకుండా తెగుళ్లపై పురుగులు లేకుండా పురుగుల మందు పిచికారి చేస్తే పెట్టుబడి అధిక పెట్టుబడి ఐ రైతులు నష్టపోయే ప్రమా దం ఉంటుంది పంటలపై పంటకు వచ్చిన తెగుళ్లపై ఏఈఓ లను అడిగి వారి సలహాలను పాటించాలి.

ధరణి తిప్పలు తీరేది ఎన్నడు....?

నవతెలంగాణ-తొర్రూరు

ధరణి వెబ్సైట్ ద్వారా ప్రయోజనాలు ఎన్ని ఉన్నాయో కానీ... అందు లోని చాలాఆప్షన్లు పనిచేయక రైతులు పడుతున్న అవస్థలుఅన్నీ.. ఇన్నీ కా వు. కొన్నిమాడ్యూల్స్ ఇప్పటికీ రాకపోవడంతో వేల సంఖ్యలో రైతుల భూ ములకు చెందిన రికార్డులు డమ్మీ ఖాతాలోనే పడిఉన్నాయి. వాటిని సరి చే సుకోవడం కోసం ధరణి వచ్చిన నాటి నుండి రైతులు చెప్పులు అరిగేలా కా ర్యాలయం చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. అనేకమంది రైతుల పట్టా భూ ములు డమ్మీలుగానేమిగిలాయి. అధికారులు కూడా ఆప్షన్లు లేవనే సాకుతో చేతులెత్తేస్తున్నారు. ఇప్పటికీధరణిలో మూసిఉంచినఆప్షన్లు తెరుచుకోలేదు.

ఎదురుచూపులే..........!

నిత్యం వందల సంఖ్యలో రైతులు భూరికార్డులను సరి చేయమని త హశీల్దార్, ఆర్డీవో, కలెక్టర్ కార్యాలయాల చుట్టూ తిరుగుతూనే ఉన్నారు. ధ రణిలో ఆప్షన్లులేక పరిష్కారాలు దొరకడం లేదు. ధరణి వెబ్సైట్లో పనిచేయ కుండా ఉన్న ఆప్షన్ల విషయంతో విమర్శలు పెరిగిన ప్రభుత్వం దష్టి సారిం చడం లేదు. ఏడాదిక్రితం జిల్లాల వారీగా పెండింగ్లో ఉన్న డమ్మీ ఖాతాల వివరాలను పంపాలని రాష్ట్ర భూ పరిపాలన విభాగం వారు ఆదేశించారు. వివరాలను జిల్లాల నుంచి రాష్ట్రస్థాయి అధికారులకు పంపించినట్లు సమా చారం. రాష్ట్రస్థాయిలోని యంత్రాంగం అంతటితో సరిపెట్టి తర్వాత చర్య లను వదిలేసింది.

తీరని గోస..........!

తొర్రూరు మున్సిపాలిటీతో పాటు, మండలంలోని 29 గ్రామాలలో ఒ క్కొక్క గ్రామంలో కనీసం 300మంది రైతులు భూసమస్యలను ఎదుర్కొం టున్నట్లు సమాచారం. దాదాపు నాలుగేళ్లుగా ఆప్షన్లు లేక డమ్మీ ఖాతాలోని భూములు అలాగే పడి ఉన్నాయి. ప్రజావాణి కి వచ్చే ఫిర్యాదుల్లో దాదాపు 80శాతం ఫిర్యాదులు భూసంబంధిత సమస్యలకు సంబంధించినవే ఉం టున్నాయి. అంటే పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చు. జిల్లా స్థా యి అధికారులుసైతం తాము చేసేదేమీ లేదు అంటున్నారు. ధరణి పోర్టల్ లో పనిచేయకుండా ఉన్నమాడ్యూల్సును తీర్చిదిద్దిఆప్షన్లను విడుదల చే యాలి. అప్పుడే డమ్మీఖాతాల్లో ఉన్నభూములసమస్యలను పరిష్కరించడా నికి అధికారులకు అవకాశం లభిస్తుంది.

అనేక సమస్యలు.........!

రాష్ట్ర ప్రభుత్వం నాలుగేళ్ల క్రితం రికార్డుల ప్రక్షాళన చేసినప్పుడు దొర్లి న తప్పిదాలను ఇప్పటికీ సరి చేయలేదు. రికార్డుల ప్రక్షాళన జరిగినప్పుడు అనేకమంది రైతులు స్థానికంగా లేక.. అవగాహన లోపంతో వారసత్వం కింద భూములు మార్పుకోక ఇతర అనేక కారణాలతో కొత్తగా ఇచ్చిన డిజి టల్ పాస్ పుస్తకాలను పొందలేకపోతున్నారు. మరి కొంతమంది రైతులకు వచ్చిన కొత్త పాసు పుస్తకాల్లో సర్వే నెంబర్లు, విస్తీర్ణం, పేర్లు, భూమి రకం తదితర అనేకరకాలుగా తప్పులువచ్చాయి. మూడేళ్ళ కావచ్చునా అనేక భూ సమస్యలు, రికార్డుల కోనరుద్ధరణ పెండింగ్ లోనే ఉన్నాయి. అవే కాకుం డా గ్రామానికి డమ్మీ ఖాతాను తయారుచేసి అన్ని సర్వే నెంబర్లలో మిగిలిన భూమిని వాటిల్లో వేశారు.

భూ సమస్యలను పరిష్కరించండి : జనపరెడ్డి సోమిరెడ్డి,

రైతు సంఘం జిల్లా కార్యవర్గ సభ్యులు



ధరణిలో ఆప్షన్లను చేర్చి రైతులు ఎదుర్కొంటున్న సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలి. మండల వ్యాప్తంగా 1500 మంది రైతులు భూ సమస్యలను ఎదుర్కొంటు న్నారు. వారికి పరిష్కార మార్గం చూపాలి.

ఆప్షన్లు రాగానే పరిష్కరిస్తాం : నాగేంద్రప్రసాద్,

తహశీల్దార్ తొర్రూరు



మాడ్యూల్స్ కొన్ని అందుబాటులో లేవు. మాడ్యూల్స్ వచ్చాక ప్రభుత్వ ఆదేశాలు, మార్గదర్శకాల ప్రకారం సమస్యలను అన్నిటిని పరిష్కరిస్తాం. సాదా బైనమా చేసి తాసిల్దార్లకు లాగిన్ ఇస్తే సమస్యలు పరిష్కారానికి వస్తాయి.

అంతా యాంత్రిక వ్యవసాయమే...!

అధునిక పరిజ్ఞానంలో అంత రసాయనాలే...

రసాయనాలతో విషపూరితమవుతున్న పంట దినుసులు

యంత్రాలతో అంతరిస్తున్న పశు సంపద

నవతెలంగాణ-బచ్చన్నపేట

కాడెద్దులు వ్యవసాయంలో రైతుకు తోడు... మెడలో గంట... మూతికి రంగురంగుల తాళ్లతో అ లంకరించిన ముకుతాడు.. ముక్కుచిలుము... తొణికిసలాడుతున్న ఊపురం, మోకాళ్లను తాకుతూ అం దాన్నిస్తున్న గంగడోలు.. ఇంటికే అది ఎంతో అందం. ఎవరైనా బాగా పని చేస్తే 'ఎద్దులా చేస్తాడు' అ న్న నానుడికీ నిలువెత్తు నిదర్శనం ఎద్దు. వ్యవసాయంలో రైతుకు అంతతోడుగా ఉండేది ఎద్దు. కానీ ఆధునిక పరిజ్ఞానం అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎద్దుల పాత్ర శూన్యమైపోతోంది.తక్కువ కాలం లో తక్కువ వ్యయంతో ఎక్కువ పని చేసే యంత్రాలు ఇందుకు కారణమవుతున్నాయి.కానీ పూర్వం ఎద్దులు,పాడి పశువులు,పాడి గేదెలు రైతు జీవనంలో భాగంగా ఉండేవి. రైతులు తమ పిల్లలతో పాటే వాటిని ఆదరించే వారు.మనుషులతో పాటేఉన్న ఎద్దుల పట్ల ప్రేమానుబంధాలను పంచుకునే వారు. పండుగల సందర్భంగా వాటిని అలంకరించి ప్రత్యేక వంటలు వడ్డించే వారు. కానీ ఇప్పుడు ఎద్దులను పోషించలేక రైతులు కబేళాలకు తరలిస్తున్నారు. యాసంగి,వానాకాలం పంటల సాగు ప్రారంభం కా గానే వరుసలు తీరి నాగళ్లు దున్నుతుంటే చిన్నపాటి రైతన్న నుంచి మోతుబారి రైతు వరకు మీసాలు మెలేసే రోజులు పోయాయి.ఏటికేడు ఎద్దులసంఖ్య తగ్గిపోతోంది.అక్కడక్కడా రైతులు ఎద్దులను వ్యవసాయంలో వాడుతున్నారు.అవి కూడా ఇక ముందు కనిపించకపోవచ్చు.

వ్యవసాయ సాగులో ఎద్దుపాత్ర ఎంతో కీలకమైంది

వ్యవసాయంలో ఎద్దుపాత్ర ఎంతో కీలకమైంది.మానవుడు వ్యవసాయసాగు ఆరంభించినప్పటి నుంచి ఎద్దులదే ప్రధాన పాత్ర.వ్యవసాయంలోనే కాదు అన్నదాతల నిత్య జీవితంలోనూ చేదోడు వాదోడుగా ఉంటూ ఒంటరితనం లేకుండా చేసేవి.ప్రేమతో తమ పిల్లల పేర్లు పెట్టుకున్నట్లుగానే పెంచుకునే ఎద్దులకు కూడా అర్జున,రామ,భీమ,సహదేవ,నకుల,లక్ష్మణ,ఇంద్ర,చంద్ర, మంగ తది తర పేర్లతో పిలుచుకునే వారు.పుట్టిన నాలుగైదు సంవత్సరాలకే నాగళ్లు దున్నడం,గుంటుకలు, మో టలు కొట్టడం రైతన్నలు నేర్పించేవారు.వర్షాకాలానికి ముందు భూములను చదును చేసేందుకు ఎద్దు లు గుంటకల నుంచి విత్తనాలు వేసేవరకు దున్నడం, మొలకెత్తిన విత్తనాలకు దంతెలు కొట్టడం, గుంటుకలు కొట్టడం,పంటలు పండిన తరువాత ధాన్యాన్ని కంకుల నుంచి తీసేందుకు బంతులు కట్టడం,వచ్చిన ధాన్యాన్ని కళాల నుంచి ఇళ్లకు చేర్చేందుకు బండ్లను తీసుకెళ్లడంలోనూ,కుటుంబానికి కావాల్సిన ధాన్యాన్ని దాచుకుని మిగిలిన ధాన్యాన్ని మార్కెట్లకు తీసుకెళ్లడంలోనూ రైతన్నలకు ఎద్దులే ఆధారంగా ఉండేవి.

ప్రేమానురాగాల్లోనూ నమ్మిన బంట్లు...

మనుషులకు మనుషులు పంచే ప్రేమానురాగాల కన్నా ఎద్దులు పంచే ప్రేమ వెలకట్టలేనిది.తన యజమాని అడుగుల చప్పుడు, నోటి శబ్దం, వినగానే ఎక్కడున్నా దగ్గరకు చేరుకుని తన నాలుకతో యజమానిని నాకడం, వగలు వగలు పోవడం చేస్తుంది. కొన్ని సందర్భాల్లో పేరుపెట్టి కోపగించుకో గానే తాను కోప్పడకుండా యజమాని చెప్పినట్లుగానే నడుచుకుంటుంది.కొన్ని ఎద్దులు ముల్లుకర్ర, చెర్నకోల ఉపయోగిస్తే తప్ప పని చేయవు. రైతన్న కుటుంబానికి చెందిన పిల్లలు,పెద్దలతోనూ ఆప్యా యంగా మెలుగుతూ కుటుంబాల్లో తాము సభ్యులమే అన్న భావాన్ని కలిగించేవి.పండగలు,పబ్బాల్లో రైతన్నలు సైతం తమఎద్దులకు అత్యంత ప్రాధాన్యతనిచ్చే వారు.పండుగల సందర్భంగా వాటి కొ మ్ములకు రంగులు వేసి నడుట సిరిమరకలు వేసి,మెడలో గంటలు కట్టి,కాళ్లకు గల్‌గల్‌మనే గజ్జలు కట్టి బండ్లను సైతం రంగురంగుల కాగితాలు,మామిడాకుల తోరణాలతో అలంకరించి బండ్లకు కట్టేవారు.

యంత్రాల ప్రవేశం.. అంతరిస్తున్న పశుసంపద...

పదేళ్ల వరకు వ్యవసాయంలో ఎద్దులదే ప్రధానపాత్ర. కరువులు, పెరుగుతున్న పశుగ్రాసం ధర లు ప్రభావం చూపిన యంత్రాల ప్రవేశించాయి.ప్రత్యత్నత్రిలోనూ కత్రిమ పద్ధతులను పశుసంవర్ధక శాఖాధికారులు అవలంభిస్తుండడంతో ప్రతి సంవత్సరం ఎద్దుల సంఖ్య తరిగిపోతోంది.అప్పట్లో ప్రతి ఇంటికి కనీసం రెండుఎద్దులు ఉండేవి.ప్రతి గ్రామంలో ఎద్దులు,మిగతా పశువులతో గ్రామాలన్నీ సం దడి సందడిగా ఉండేవి.కానీ మారుతున్న పరిస్థితుల కారణంగా మిగతా పశువుల సంఖ్య అటుంచితే ఎద్దులసంఖ్య పూర్తిగా తగ్గిపోతోంది.ఎద్దులను పోషించలేక,ఖర్చులను భరించలేక రైతులు కబేళా లకు తరలిస్తున్నారు. ఇక వ్యవసాయం కన్నా పాడిపైనే ప్రత్యేక శ్రద్ధ చూపుతుండడంతో పాడి ఆవుల సంఖ్య రోజురోజుకు పెరుగుతోంది.



అన్నదాతలు జాగ్రత్తలు తీసుకోవాలి

8372 మంది రైతులకు
రూ.8,84,96,052 రైతుబంధు
100 రైతులకు రైతు భీమా
పోడు పట్టాలు పొందిన వారు
రైతుబంధు కోసం ఈ నెల 31 వరకు
ధరఖాస్తు చేసుకోవాలి
వ్యవసాయ శాఖ అధికారి గుంటక నర్సింహారావు



నవతెలంగాణ- వెంకటాపురం

వర్షాకాలం సాగు ప్రారంభ కానున్న నైపథ్యంలో రైతులు విత్తనాలు, ఎరువులు కొనుగోలు చేస్తున్న సమయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలి. కంపెనీల ప్రకటనలు, రంగురంగుల కరపత్రాలు చూసి మోస పోవద్దు. గుర్తింపు పొందిన కంపేనీలకు చేందిన విత్తనాలు మాత్రమే కొనుగోలు చేయాలి. ఎంఆర్పీ ధరలకంటే అధిక ధరలకు విత్తనాలు పురుగు మందులు విక్రయిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు. ఏరువులు, పురుగు మందులు , విత్తనాల ధుకాణాల ముందు ధరల పట్టిక , మందులు, విత్తనాల నిల్వల వివరాలతోకూడిన బోర్డులు ఏర్పాటు చేయాలి. వ్యవసాయ ప్రత్యేక సంచిక సందర్భంగా వ్యవసాయ శాఖ అధికారి గుంటక నర్సింహరివు నవతెలంగానాతో మాట్లాడుతూ రైతులకు పలు సూచనలు చేశారు.

మండలంలోసాగు అయ్యే పంటలు ? విస్తీర్ణం ?

మండలంలో 7943 ఎకరాల్లో వరి, 1465 ఎకరాల్లో మొక్కజోన్న, 61 ఎకరాల వేరుశనగ, 23ఎకరాల ఆయిల్ ఫామ్, 15 ఎకరాల్లో మినుములు ,30 ఎకరాల్లో పేసలు, 4678 ఎకరాల్లో మిరప పంటలు రైతులు సాగు చేశారు.

రైతు భీమా , రైతు బందు వివరాలు ?

2023 లో రైతుభీమా కోరకు 2344 మంది రైతులు ధరఖాస్తు చేసుకున్నారు. 100 మంది రైతులకు రైతుభీమా చెల్లించడం జరిగింది. 8372 మంది రైతులు రైతు బందు కోసం రూ.8,84,96,052 ధరఖాస్తు చేసుకున్నారు. ఇప్పటి వరకు 6,695 మంది రైతులకు రూ .5,3864,286 చెల్లించాము.

పోడు పట్టాలు పొందిన రైతులు రైతుబీమా, రైతు బంధు పథకాలకు ఎలా దరఖాస్తు చేసుకోవాలి ?

జూన్ 18 వరకు పట్టాలు పొందిన వారు ఈ నేల 31 వరకు రైతు భీమా. రైతు బందు పథకాల కొరకు ధరఖాస్తు చేసుకోవచ్చు . 18 నుంచి 59 లోపు సంవత్సరాల వయస్సు ఉండి నూతన పట్టాలు పొందిన వారు. పట్టా పాస్‌బుక్, ఆదార్ కార్డు లతో వ్యవసాయ శాఖ కార్యాలయంలో ధరఖాస్తు యేసుకోవాలి.

విత్తనాలు కోనుగోలు చేసే సమయంలో రైతులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు ?

రైతులు విత్తనాలు కోనుగోలు చేసే సయంలో విత్తనాలకొనుగోలుకు సంబంధించి తప్పని సరిగా బిల్లులు తీసుకోవాలన్నారు.

ఎరువులు, పురుగు మందులు ఏమ్మార్పీ ధరకంటే అధిక ధరలకు విక్రయిస్తే కఠిన చర్యలు ?

ఏరువులు పురుగు మందుల ధుకాణాల ఎదుట తప్పనిసరిగా ఎరువులు, పురుగు మందులు , విత్తనాల నిల్వలు వివరాలు , ఎమ్మార్పీ ధరలకు సంబందిచిన బోర్డులు ఏర్పాటు చేయాలి. ఎమ్మార్పీ ధరకంటే అధిక ధరలకు విక్రయిస్తే చర్యలు తప్పవు.దుకాణాల ముందు ఏమ్మార్పీ స్టాక్ వివరాల పట్టిక తప్పని సరి.

మిర్చీ విత్తనాల అధిక ధరల విక్రయాలపై చర్యలు ?

కొన్ని రకాల మిర్చి విత్తనాలు కృత్రిమ కొరత సృష్టించి అధిక ధరలకు విక్రయిస్తున్నరనే ఆరోపణలు వచ్చాయి. దుకాణ దారులతో చర్చించి అధిక ధరలకు విక్రయించకుండా చర్యలు తీసుకున్నాము.

వరి రైతులకు మీరు అందించే సలహాలు ?

వరినారు వేసే సమయంలో పిలకలు కత్తి రించినట్లైతే కాండం తొలుచు పురుగు నివారించ వచ్చు. నారుపీకే వారం రోజుల ముందు నారుమడిలో 1 కేజీ కార్బోహైడ్రో క్లోరైడ్, 1 కేజీ గుళికలు చల్లు కోవాలి. వరి నటిన 3,5 రోజుల్లో ప్రేటిలాక్లోర్, పైరోజ్ సల్ఫారాన్ అనే గడ్డి మందు పిచికారీ చేసుకోవాలి.



బీమా...కరువైన ధీమా..

పంటల ఇన్సురెన్స్ ను పట్టించుకోని ప్రభుత్వాలు
ప్రయివేటు కంపెనీల్లో అధికంగా ప్రీమియం
నష్టాలు సంభవిస్తే భరోసా శూన్యం

నవతెలంగాణ-మల్హర్‌రావు

పంటల బీమాపై ప్రభుత్వం చేతులెత్తేసింది. దీంతో రైతులకు ప్రయివేటు కంపెనీలే దిక్కయ్యాయి.ప్రయివేటు కంపెనీల్లో ప్రీమియం ఎక్కువగా ఉండటంతో భారంగా మారింది. గతంలో ప్రతిష్టాత్మకంగా అమలు చేసిన పసల్ భీమాకు నాలుగేళ్లుగా ప్రభుత్వం మంగళం పాడటంతో ప్రకృతి వైపరీత్యాలతో పంట నష్టం సంభవిస్తే దేవుడే దిక్కు అన్నట్లుగా పరిస్థితి తయారైంది. వానాకాలం సీజన్ కు సంబంధించి 20,300 ఎకరాల్లో వరి, పత్తి,మిర్చితోపాటు వివిధ పంటలు సాగులోకి వస్తాయని వ్యవసాయ అధికారులు అంచనా వేశారు. రైతులకు సకాలంలో విత్తనాలు,ఎరువులు లభ్యత ఎంత ముఖ్యమో పంటల బీమా కూడా అంతే.గతంలో కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా అమలు చేసిన పంటల బీమా పథకంలో వానాకాలంలో సాగుచేసే ఆహార,నూనె గింజలు, ఉద్యాన, వాణిజ్య పంటలకు పంటల వారిగా, ప్రాంతాల వారిగా ప్రీమియంను నిర్ణేశించారు.అగ్నిప్రమాదం, పిడుగుపాటు, గాలివాన, వడగళ్ల, తుపాను,టోర్నడో, అతివృష్టి, అనావృష్టి, తెగుళ్ల, ప్రతికూల వాతావరణంతో దిగుబడికి నష్టం వాటిల్లితే నష్టపరిహారం చెల్లించేవారు.

పథకం నిలిచిపోయింది ఇలా..

కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్త ఆధ్వర్యంలో పసల్ భీమా పథకం అమలవుతోంది.నాలుగేళ్ళుగా ఇన్స్యూరెన్స్ కంపెనీలకు చెల్లించాల్సిన బకాయిలు పెరుకపోయాయి.దీంతో పథకాన్ని అటకెక్కించాయి.సమస్య ఏదైనా ప్రస్తుతం రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు.అటు పథకం అమలుకు నోచుకోక, ఇటు సొంతగా ప్రయివేటు కంపెనీలకు ప్రీమియం చెల్లించలేక ఆందోళనకు గురివుతున్నారు.గతంలో వ్యవసాయ అధికారులు పంట కోత ప్రయోగాలు చేపట్టి ఫలితాలు ఆధారంగా ఇన్స్యూరెన్స్ చెల్లింపునకు సిపార్సు చేసేవారు.ప్రస్తుతం ప్రయివేటు కంపెనీల పథకాల్లో వ్యవసాయ శాఖ ప్రమేయంతో పనిలేకుండా పూర్తిగా వాతావరణ ఆధారిత విధానంలో భాగంగా రాడార్ పద్దతిలో బీమా అమలు చేయడంతో క్షేత్రస్థాయిలో ఫలితాలు ఇవ్వడం లేదు.

భారంగా ప్రయివేటు ప్రీమియం..

ప్రస్తుతం మండలంలో పత్తి పంటకు మాత్రమే ఓ ప్రయివేటు కంపెనీ ఇన్సూరెన్స్ అమలు చేస్తోందని రైతులు చెపుతున్నారు. రైతులు ప్రయివేటు కంపెనీల ద్వారా ఇన్సూరెన్స్ చేయించుకోవాలంటే ఎకరాకు రూ. 12వేలు ప్రీమియం చెల్లించాల్సి ఉంటుంది.పసల్ బీమా పథకంలో ఎకరాకు రూ.1,750 మాత్రమే చెల్లించేవారు.మూడేళ్ళుగా ఈ పథకాన్ని పట్టించుకోకపోవడంతో రైతులకు ఏటా భారీ నష్టాలు తప్పడం లేదు.పథకాన్ని పునరుద్దరించాలని మండల రైతులు కోరుతున్నారు.

మార్గదర్శకాలు లేవు : ఏఓ మహేష్

ప్రస్తుత సీజన్ లో పసల్ బీమా అమలుకు సంబంధించి ఇప్పటివరకు మార్గదర్శకాలు విడుదల కాలేదు.రైతుల నుంచి విజ్ఞప్తులు వస్తున్నాయి.విషయాన్ని ఉన్నతాధికారులు,ప్రభుత్వం దష్టికి తీసుకెళ్తాం.

రైతుల చూపు వెదజల్లే వైపు

తిరనున్న కూలీల కొరత
అధిక దిగుబడి,విత్తనాల ఆదా
తగ్గనున్న పంటకాల వ్యవధి

నవతెలంగాణ-మల్హర్‌రావు

వ్యవసాయంలో మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా రైతులు నూతన పద్దతులు అవలంభిస్తున్నారు. వరి సాగులో కూలీల, యంత్రాల కొరత అధిగమించడానికి పెట్టుబడి తగ్గించి లాభాలు అధిక దిగుబడి సాధించేందుకు వెదజల్లే పద్దతిని అనుసరించాలని మండల వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.. వానాకాలం మండలంలోని ఆయా గ్రామాల్లో వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులతో అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ ఖరీఫ్‌లో మొత్తం 2,300 ఎకరాల్లో వివిధ పంటలు వేస్తున్నారు.ఇందులో వరి 6,890 ఎకరాల్లో వేయగా, 1050 ఎకరాల్లో వెదజల్లే పద్దతిలోనే వరిసాగు వేశారు.ఈ సీజన్ పూర్తి అయ్యేవరకు మరో 500 ఎకరాల్లో సాగయ్యే అవకాశం ఉందని వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.యసంగిలో వర్షాల ప్రభావం ఉండదు ఎక్కువ సంఖ్యలో వెదజల్లే పద్దతిపై రైతులు మొగ్గు చూపుతారని పేర్కొంటున్నారు. నారుమడితో పాటు ఎకరాకు 15 కిలోల విత్తనాల ఖర్చు తగ్గుతుంది. కూలీల కొరత తీరుతుంది.పంట కాలవ్యవది తక్కువ, పది రోజులు ముందుగానే పైరు కోతకు వస్తుంది. వెదజల్లే



పద్దతిలో పెట్టుబడి రూ.10 వేల వరకు తగ్గుతుంది. వ్యవసాయ అధికారుల సూచనలతో 3 నుంచి 4 సార్లు మందులు పిచికారీ చేసుకుంటే అధిక దిగుబడి వస్తుంది

విత్తనాలు వెదజల్లే పద్దతి ఇలా...

వరి సాగులో చౌడు ముంపునకు గురియ్యే నెలలు కాకుండా అన్ని రకాల నెలలు అనుకూలం.వరిమడిని సమానంగా దున్నుకోవాలి.ఎకరాకు 8 నుంచి 15 కిలోల విత్తనాలను ఒక గ్రాము కార్బండిజంతో శుద్ధి చేసుకోవాలి. గొనె సంచిలో విత్తనాలను 24 గంటలు నీటిలో నానబెట్టాలి. విత్తనం ముక్కు పగిలి మొన వచ్చిన తరువాత దమ్ము చేసిన పొలంలో సమానంగా చల్లుకోవాలి.పొలాన్ని సమాంతరంగా చదును చేసి ప్రతి రెండు మిటర్లకు బాటను తయారు చేసుకోవాలి.బాటతో విత్తనాలు చల్లడం, నీరు బయటకు తీసివేయడం చేసుకోవాలి. రైతులు దమ్ములో నత్రజని ఎరువులు వాడక పోవడం మంచిది. తద్వారా కలుపును చాలా వరకు అరికట్టవచ్చు.

సాగు ఖర్చు తగ్గింది : లక్ష్మన్, రైతు, ఇప్పలపల్లి

ఎకరాకు రూ.10వేల పెట్టుబడి తగ్గింది.వెదజల్లే పద్దతి,ఇతర రైతుల వరి సాగు చూశాను.కూలీల కొరతతోపాటు ఇతర ఖర్చులు తగ్గాయి.మొదటిసారి రెండు ఎకరాల్లో వరి సాగు చేశాను.సాగు చేసిన రైతులు వ్యవసాయ అధికారుల సలహాలు,సూచనలు తీసుకుంటున్నారు.

సకాలంలో పంట చేతికి
మండల వ్యవసాయ అధికారి ముంజ మహేష్

వరి సాగులో వెదజల్లే పద్దతి మెళకువలు పాటిస్తే లాభాలు, కాల్వ పారకం ద్వారా వరి సాగు చేసేవారికి పంట వ్యవధి తగ్గుతుంది.సకాలంలో పంట చేతికి అందడంతోపాటు దిగుబడి పొందవచ్చు. సలహాలు, సూచనలకు వ్యవసాయ అధికారులను సంప్రదించాలని సూచిస్తున్నాం.

పురుగుల మందు చల్లేటప్పుడు

జాగ్రత్తలు తీసుకోవాలి

శ్రీ రాజరాజేశ్వర పెస్టిసైడ్స్
దుకాణ యజమాని ముల్కల మహేష్ రెడ్డి

నవ తెలంగాణ- కాటారం




రైతులకు సేవ చేయడం తప్పనిసరని రాజరాజేశ్వర దుకాణ యజమాని ముల్కల మహేష్ రెడ్డి తెలిపారు. కాటారం మండలం గంగారం గ్రామంలో మహేష్ రెడ్డి దుకాణానికి వచ్చే పలు గ్రామాల రైతులకు ఆయన మందుల వాడకంపై సలహాలు సూచనలు చేస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారు. పంట పొలాలకు పురుగుల మందు వాడే రైతులు తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని ఆయన సూచనలు చేస్తుంటారు. పంట పొలాల్లో చల్లే మందులు, పిచికారి చేసే మందులు రైతులు పురుగుల మందు వాసన రాకుండా మాస్కులు , టవల్స్ ను ముఖ భాగాన కట్టుకోవాలని సలహాలు చేస్తున్నారు. నిరుపేద రైతులు తన దుకాణానికి పిచికారి మందు కోసం వెళితే వారి పట్ల సానుభూతి తో అతి తక్కువ ధరలకే మందులను విక్రయిస్తూ మన్ననలు పొందుతున్నారు.



అందుబాటులో జామాయిల్ నీలగిరి మొక్కలు

నవతెలంగాణ -మహాముత్తారం





మహా ముత్తారం ఏవో సతీష్




అందుబాటులో జామాయిల్ నీలగిరి మొక్కలు ఉన్నాయని, రైతులు సద్వినియోగం చేసుకోవాలని మహాముత్తారం ఏవో సతీష్ తెలిపారు. పొలం గట్లపై జామాయిల్ నిలగిరి మొక్కలు పెట్టడానికి ఆసక్తి ఉన్న రైతులు ఐటిసి కంపెనీ వారు ఉచితంగా 200 మొక్కలు ఇస్తున్నట్టు తెలిపారు. ఎకరం పొలంలో జామాయిల్ తోట పెట్టడానికి మాత్రం మొక్కలు రూ.2.75 పైసలు చెల్లించాల్స ఉంటుందని తెలిపారు. ఆసక్తిగల రైతులు రైతు వేదికలో ఏఈఓల వద్ద రైతు ఆధార్ కార్డు, పట్టా పాసు బుక్, బ్యాంక్ అకౌంట్, మొబైల్ నెంబర్‌తో దరఖాస్తు చేసుకోవాలని మహ ముత్తారం ఏవో సతీష్ ఒక ప్రకటనలో తెలిపారు.
































మిశ్రమ వ్యవసాయం కనుమరుగు

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

తల్లి భూదేవి చల్లగా చూస్తే అన్నంముద్దకు కరువే లేదని రైతు ఆత్మవిశ్వాసంతో ప్రకటించేవాడు ఇదీ గతం. ఇప్పుడేమో నాలుగైదు ఎకరాలు ఉన్న సన్నకారు రైతుల నుంచి,పదుల ఎకరాల మోతుబరులు కూడా సాగులో తగిలిన దెబ్బలకు నవనాడులు కుంగిపోయే జవసత్వాలు కూడా కట్టుకోవడానికి నానా పాట్లు పడుతున్నారు. వ్యవసాయం వ్యాపార పరమార్థమయ్యాక పరిస్థితి పూర్తిగా మారిపోయింది. ఓ వైపు వ్యాపారుల మాయాజాలం, మరోవైపు పగబట్టి ప్రకృతికి కొట్టిన దెబ్బలకు కుంగిపోతున్నారు.లాభాల సంగతి దేవుడెరుగు బతుకు గడిస్తే చాలు అనుకునేటట్లు మిగిలారు కర్షకులు. మరోవైపు మన్ను నుంచి అన్నం తీసిన చేతులు మట్టి పనులు చేయడానికి వలస బాట పడుతున్నాయి. మార్కెట్ లక్ష్యంగా రైతు సాగు మొదలు పెట్టిన నాటి నుంచే రైతులకు కష్టాలు మొదలయ్యాయి.ఎండా వానలకు లెక్కచేయకుండా ఆరుగాలం శ్రమించే రైతన్న కష్టానికి, తగిన ఆదాయం పొందాలంటే సాగులో వినూత్న పద్ధతులు అవలంభించాలి. ఒకేపంటకు పరిమితం కాకుండా, ఉన్నభూమిలో సమీకృత వ్యవసాయ విధానంలో వీలైనంత ఎక్కువ పంటలు పండించాలి. ఈ పద్ధతికి సహజ సేద్యం విధానాలను జోడిస్తే పెట్టుబడి తగ్గి లాభాలు దక్కుతాయి. ఒకప్పుడు రైతులందరూ పంటలతో పాటు పాడి పశువులు గొర్రెలు, మేకలు, కోళ్ల పెంపకం చేపట్టి, ఖచ్చితమైన ఆదాయాన్ని పొందేవారు. అయితే వివిధ కారణాల దృష్ట్యా పశుసంపద లేని వ్యవసాయాన్ని రైతులు చేపడుతున్నారు. అంతేకాకుండా ఒకే పంటను సాగు చేస్తూ దిగుబడి రాక నష్టపోతున్నారు. ప్రస్తుతం వాతావరణ పరిస్థితులు మారాయి. వర్షం అనుకున్న సమయానికి కావాల్సినంత కురవడం లేదు. కమతాలు కూడా చిన్న, చిన్నవిగా అయిపోయి ఆశించిన స్థాయిలో ఆహార భద్రత ఆదాయం లభించడం లేదు. మారుతున్న కాలానుగుణంగా వ్యవసాయం, అనుబంధ రంగాలను ఎన్నుకొని కలగలుపుగా వ్యవసాయం చేపట్టాలి.ఇందులో ఒకవ్యవస్థ నుంచి లభించే ఉత్పత్తులు వ్యర్థాలు మరో వ్యవస్థకు వనరులుగా మారి పెట్టుబడులుగా ఉపయోగపడతాయి.

తగ్గిన చిరుధాన్యాల సాగు...


ప్రధానంగా ఖరీఫ్‌లో వర్షాధారంగా గతకొన్ని సంవత్సరాల క్రితం నుండి ప్రతి పంటను నమ్ముకుని అన్నదాతలు ముందుకు వెళ్తున్నారు. మొక్కజొన్నతో పాటు కంది లాంటి పంటలు సాగు చేసున్న అధిక మొత్తంలో పత్తి పంట మాత్రమే సాగు చేస్తుంటారు. మండలంలో ప్రస్తుత ఖరీఫ్‌కు 27 వేల నుంచి 30 వేల ఎకరాలలో పత్తి పంట సాగు కానున్నట్లు వ్యవసాయ శాఖ అంచనా వేస్తోంది. సకాలంలో వర్షాలు కురిస్తే పత్తి, కందిసాగు మరింత పెరిగే అవకాశం కూడా లేకపోలేదు. గత సంవత్సరం రైతుల నుండి చిరు పంటలకు మంచి డిమాండ్ ఉన్న సబ్సిడీపై కొన్ని చోట్ల ఇవ్వలేకపోయారు. దీంతో కొంతమంది రైతులు సబ్సిడీ విత్తనాలు కాకుండా బయట మార్కెట్లో కూడా కొనుగోలు చేశారు. వాణిజ్యపరంగా పత్తిపంటకు మంచి డిమాండ్ పెరగడంతో మండలంలో అత్యధికంగా పత్తి పంటను సాగు చేసేందుకు రైతులు మొగ్గు చూపుతున్నారు. అదీగాక ప్రతి సంవత్సరం పత్తి పంట సాగును రైతులు పెంచుతూ వస్తున్నారు. ఎక్కడా తగ్గించే ప్రయత్నాలు కనిపించడం లేదు. దీంతో చిరుధాన్యాలు, ఇతర దినుసుల సాగు అనేది నానాటికి తగ్గుతూ వస్తుంది.

రైతు బీమాతో అన్నదాతకు ధీమా

భూమి ఉన్న ప్రతీ రైతు సద్వినియోగం చేసుకోవాలి

ఆగస్టు ఐదు లోపు సంబధిత పత్రాలు సమర్పించాలి

మండల వ్యవసాయ అధికారి చంద్రన్ కుమార్



నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్

పొలం పనుల్లో నిత్యం బిజీగా ఉండే రైతుకు బీమా సౌకర్యం గగనం. పంట ఉత్పత్తిపైనే ఆధారపడి జీవించే కర్షకులకు బీమా సౌకర్యం అన్నది కొద్ది మందికే ఎరుక. అలాంటి జీవిత బీమాను రాష్ట్ర ప్రభుత్వం అన్నదాతల దరికి చేర్చింది. రైతుకు అకాల మరణం సంభవిస్తే అతడిపై ఆధారపడిన కుటుంబం రోడ్డున పడకుండా ఉండేందుకు ప్రభుత్వం ఈ పథకాన్ని అమలు చేస్తున్నది. రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన రైతు బీమా పథకం రైతన్న కుటుంబాలకు అండగా నిలుస్తూ అన్నదాతల ధీమా పెంచుతుంది. వ్యవసాయ భూపట్టాలు ఉండి ఏ ఇతర కారణాలతో నైనా మరణిస్తే రూ. ఐదు లక్షలు అందించి వారికి ఆర్థిక భరోసాను కల్పిస్తోంది. 2018 నుంచి అమలు చేస్తున్న ఈ పథకానికి అవసరమైన ప్రీమియం మొత్తం ప్రభుత్వమే చెల్లిస్తుంది. రైతుమృతి చెందినట్లు వ్యవసాయ అధికారులకు సమాచారం అందిస్తే క్షేత్రస్థాయిలో విచారించి పరిహారం అందిస్తారు.

రైతు భీమాతో అన్నదాతకు ధీమా...

రైతు భీమా పథకం అన్నదాతలకు భీమా కలిగిస్తోంది. వ్యవసాయ పనుల్లో ప్రమాదవశాత్తూ మతి చెందినా, సహజంగా మరణము పొందినా కూడా ఈ పథకం వర్తిస్తుంది. ఈ పథకం ద్వారా ఆ కుటుంబానికి 5 లక్షల రూపాయలు రాష్ట్ర ప్రభుత్వం అందచేస్తుంది. ప్రతి యేటా భూములు అమ్మకాలు, కొనుగోలు జరుగుతున్న క్రమంలో భూమి ఉన్న ప్రతీ ఒక్కరికి రైతు భీమాతో ధీమా కలిగించాలని సదుద్దేశంతో ఈ పథకాన్ని ప్రభుత్వం అమల్లోకి తెచ్చి, ప్రతీసారి నమోదు చేసుకునే విధంగా వెసూలుబాటు కల్పిస్తుంది. నూతనంగా పట్టాలు పొందిన వారితో పాటు ప్రస్తుత లబ్ధిదారుల వివరాల్లో మార్పు చేసుకునేందుకు అవకాశం లభించింది. అర్హులైన రైతులు ఆగస్టు ఐదులోగా స్థానిక మండల వ్యవసాయ అధికారులకు దరఖాస్తులు అందజేయాల్సి ఉంటుంది. భూమి ఎన్ని చోట్ల ఉన్నా ఒక్కచోటనే బీమాకు అర్హులు.సంబంధిత రైతులువారే స్వయంగా మండల వ్యవసాయ కార్యాలయానికి వెళ్లి మండల విస్తరణ అధికారి సమక్షంలో దరఖాస్తు అందజేయాలి.

పట్టాపాస్ పుస్తకం, ఆధార్ కార్డు, నామిని ఆధార్ కార్డు, బ్యాంకు ఖాతా జిరాక్స్ కాపీలను ఆగస్టు 5లోగా అందజేయాలి. పట్టా పాస్ పుస్తకం కలిగి ఉండాలి. ఆధార్ కార్డులో వయసు 18 నుంచి 60 ఏండ్ల మధ్య వయస్సు కలిగిఉండాలి. ఈ ఏడాది జూన్ 19 వరకు పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు మాత్రమే అర్హులు.

ప్రతీ ఒక్కరైతు రైతు భీమా సద్వినియోగం చేసుకోవాలి : చంద్రన్ కుమార్ మండల వ్యవసాయ అధికారి

మండలంలో రైతుల సంఖ్య 14309, వానాకాలం 2023 - 24 సంవత్సర కాలానికి కొత్తగా 937మంది రైతులకు ప్రభుత్వం అవకాశం కల్పించింది. నూతనంగా పట్టా పాస్ పుస్తకం పొందిన రైతులు రైతు భీమా కోసం ఆగస్టు ఐదు లోగా దరఖాస్తు చేసుకొని, సద్వినియోగం చేసుకోవాలి. పట్టా పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, బ్యాంకు ఖాతా జిరాక్స్ పత్రాలతో పాటుగా, నామిని వివరాలతో స్థానిక వ్యవసాయ విస్తరణ అధికారికి దరఖాస్తులు అందజేయాలి. 2022 పాలసీ సంవత్సరానికి గానూ, రైతు భీమా పథకం కింద 36మంది రైతులు వివిధ కారణాలరీత్యా చనిపోగా 32మందికి రూ. 5లక్షలు భీమా డబ్బులు అందాయి.

పచ్చిరొట్ట విత్తనాలతో భూమికి ఎన్నో ప్రయోజనాలు

భూమిని ఖాళీగా ఉంచకుండా విత్తనాలు చల్లాలి - సేంద్రీయ ఎరువుగా మారి అధిక దిగుబడి




నవతెలంగాణ-బచ్చన్నపేట

తొలకరి వర్షాలు కురిసే సమయంలో భూమిని ఖాళీగా ఉంచకుండా పచ్చిరొట్ట విత్తనాలు జల్లుకుంటే భూమికి ఎన్నో ప్రయోజనాలున్నాయి .జీలుగా, జనుము వంటి పచ్చిరొట్ట విత్తనాలను ఈ సీజన్లో పొలాల్లో చల్లాలని సూచించారు. పెరిగిన తర్వాత ఆ మొక్కలను దున్నితే సేంద్రియ ఎరువుగా మారుతుందన్నారు. దీంతో రసాయనిక ఎరువులను వాడటం తగ్గించవచ్చని తెలిపారు.

పచ్చిరొట్ట విత్తనాలతో ప్రయోజనాలు...

జీలుగా, జనుము వంటి పచ్చిరొట్ట విత్తనాలను జల్లుకుంటే భూమి కోతకు గురికాదు. పచ్చిరొట్ట పైరు పొలంలో కలుపు మొక్కల పెరుగుదలను నివారిస్తుంది. పచ్చిరొట్ట పైరు పూతదశలో ఉండగా లేదా విత్తనాలు జల్లిన 50 రోజుల తర్వాత పొలాన్ని కలియదున్నాలి. ఈవిధంగా చేయడం వలన నేలకు సేంద్రీయ పదార్థం అంది నేల గుల్లబారుతుంది. దీని వల్ల మొక్కల వేళ్ళు బాగా పెరిగి పోషకాలు బాగా గ్రహిస్తాయి. నేలల్లో చౌడు తగ్గుతుంది. నేలకు మేలు చేసే సూక్ష్మజీవులు సైతం వృద్ధి చెందుతాయి. జనుము, జీలుగు పైర్ల వేళ్ళపై ఉండే బుడుపెలు గాలిలోని నత్రజనిని స్వీకరిస్తుంది. కుళ్ళిన రొట్ట ద్వారా భూమికి నత్రజని, భాస్వరం, పోటాష్ వంటి ఎరువులు తర్వాత వేసే పంటలకు లభిస్తుంది. సూక్ష్మపోషకాలైన ఇనుము, జింక్ మెగ్నిషియం, కాల్షియం వంటివి భూమి నుంచి లభిస్తాయి. పచ్చిరొట్ట పైర్ల వల్ల ఎకరాకు 7కిలోల నత్రజని, కిలో భాస్వరం, 5కిలోల పొటాష్ వంటి ఎరువులు పంటకు లభిస్తాయి. తద్వారా రసాయనిక ఎరువుల వాడకం తగ్గి దిగుబడి పెరుగుతుంది.

పచ్చిరొట్టతో పంటకు బలం : రైతు



మూడేకరాల భూమిలో రెండు బస్తాలు పచ్చిరొట్ట విత్తనాలను(జీలుగా)చల్లాను. పచ్చిరొట్టతో భూమికి బలం చేకూరి పంట దిగుబడి పెరుగేందుకు దోహదపడుతుంది.పచ్చిరొట్ట విత్తనాలు సేంద్రియ ఎరువుగా మారి సాగు చేసే పంటలకు రసాయన ఎరువులు (అడుగు ఎరువులు) వాడకం తగ్గుతుంది.పంటలకు తగినంత పోషకాలు లభిస్తాయి.

పచ్చిరొట్టతో భూమికి పోషకాలు సమృద్ధిగా లభిస్తాయి : విద్యాకర్ రెడ్డి, వ్యవసాయాధికారి, బచ్చన్నపేట



పచ్చిరొట్ట విత్తాలను జల్లడం వలన భూమిలో పోషకాలు వృద్ధిచెంది ఎన్నో ప్రయోజనాలుంటాయి. చౌడు భూముల్లో పంట దిగుబడి ఆశించినంత రాదు అందువలన పచ్చిరొట్ట విత్తనాలను చౌడుభూముల్లో జల్లడం వలన సేంద్రియ ఎరువుగా మారి ఎంతో లాభం చేకూర్చుతుంది. పచ్చిరొట్టపై రైతులకు అవగాహన కలిగియుండాలని మండల వ్యవసాయ అధికారి విద్యాకర్ రెడ్డి సూచించారు.

అధునిక వ్యవసాయానికి నాంది'నానో యూరియా'

ఆర లీటర్ నానో సీసాలో బస్తా యూరియా - ఎరువుల వినియోగం తగ్గుదల - మెరుగ్గా పంటల దిగుబడి

నవతెలంగాణ-బచ్చన్నపేట

పెట్టుబడులు పెరుగుతున్న దృష్ట్యా రైతులకు వెన్నదన్నుగా నిలువాలనే గోప్ప సంకల్పంతో భారత రైతుల ఎరువుల సహకార సంస్థ (ఇఫ్కో) అధునిక సాంకేతిక పరిజ్ఞానంతో అన్ని రకాల పంటలకు ఒకే రకమైన ఎరువును వినియోగించేల ద్రవాధారితమైన నానో యూరియా, సాగరిక ఏరువులను విప్లవాత్మకంగా రూపోందించి రైతులకు అందుబాటులోకి తీసుకు వచ్చింది. వాతావరణ మార్పులతో పంటలపై ఆశించే కీటకాలపై పోరాడుతూ స్థిరమైన వ్యవసాయ ప్రోత్సాహనికి ఇఫ్కో రుపోందించిన 'నానో యూరియా' పేరు ప్రఖ్యాతలు గడిస్తోంది.



గతంలో యూరియా బస్తాల రూపంలో రైతులకు అందుబాటులో ఉండేది. నేడు ఆరలీటర్ సీసా రూపంలో 50 కిలోల బస్తా యూరియా అందుబాటులోకి వచ్చింది.పర్యావరణ పరిరక్షణతో పాటు వాతావరణంలో సంభవించే మార్పులను ఎదుర్కొంటూ భూమిలోని పోషకాలకు నష్టం వాటిల్లకుండా పత్ర రంధ్రాల ద్వారా చెట్టుకు ఎరువుగా పనిచేస్తూ పంటలకు బలంగా.. రైతులకు వరంగా నానో యూరియా రుపోందిదని ఇఫ్కో నిపుణులు వెల్లడిస్తున్నారు.యూరియాలో రంగంలో నానో యూరియా సరికొత్త అవిష్కరణకు నాంధిగా విజయ పరంపర సాధిస్తోందని పలువురు రైతులు చెబుతున్నారు.

నానో యూరియా ప్రత్యేకత...

సూక్ష్మ అధారిత పత్రరంధ్రాల ద్వార పంట మొక్కలకు నత్రజనిని అందిస్తుంది. వ్యవసాయానికి సహాయపడే ఉత్పత్తి నానో యూరియా. వాతావరణ మార్పులను చక్కగా ఎదుర్కోవడంలో రైతులకు సహాయపడే నమ్మకమైన ఉత్పత్తిగా నిలిచింది.నానో యూరియా ఎరువుగా మొక్కల పోషక అవసరాలను తీరుస్తుంది.నానో యూరియా 20-50 ఎన్ఎం అంతకంటే ఎక్కువ ఉపరితల వైశాల్యం కలిగి మొక్కకు కావాల్సిన కణ పరిమాణం కలిగి ఉన్నకారణంగామొక్కలకు అందుబాటులో ఉంటుంది. (1 మిమీ యూరియా ప్రిల్ కంటే 10,000 రెట్లు),కణాల సంఖ్య (1 మిమీ యూరియా ప్రిల్ కంటే 55,000 నైట్రోజన్ కణాలు).దీనివలన నానో యూరియా చేతికి వచ్చే పంటను లభ్యతను 80 శాతం కంటే ఎక్కువ పెంచుతుంది. ఫలితంగా అధిక పోషక వినియోగ సామర్థ్యం సాధ్యంచేస్తుంది. వాతావరణంలో జరిగే మార్పులకు కారణమయ్యే వాటిని ఎదుర్కొంటూ పోషకాల నష్టాన్ని తగ్గిస్తుంది. పర్యావరణ పరిరక్షణలో తన పాత్రను పోషించటంలో నానో యూరియా ముందుంటుంది.

ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వరం

రైతులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం చేయూత...

మూడున్నర సంవత్సరాల తరువాత రైతుల ఇంట సిరుల పంట...

వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఉపసంచాలకులు పరశురామ్ నాయక్



నవతెలంగాణ-పాలకుర్తి

ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వరం లాంటిదని వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ అన్నారు. మంగళవారం **'నవతెలంగాణ'**కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఆయిల్ ఉండే విధంగా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు పై రైతులను చేయూత నిస్తుందని తెలిపారు. ఎర్ర నేల, నల్లరేగడి భూముల్లో సాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండే భూములలో ఆయిల్ ఫామ్ సాగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం హెక్టారుకు 4500 రూపాయలను ప్రోత్సాహంగా అందిస్తుందని. ఒక్కఎకరాకు 57 ఆయిల్ ఫామ్ మొక్కలను నాటాలని తెలిపారు. సాగుకు ఉపయోగ పడే డ్రిప్పును ప్రభుత్వమే రాయితీపై అందిస్తుందని అన్నారు. డ్రిప్పును ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీ, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీపై అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడంతో గతంలో పాలకుర్తి మండలంలో 462 ఎకరాలు, దేవరుప్పుల మండలంలో 410 ఎకరాలు, కొడకండ్ల మండలంలో 202 ఎకరాల్లో రైతులు సాగు చేసుకున్నారని. జులై చివరి నాటికి పాలకుర్తి మండలంలో 250 ఎకరాలు, దేవరపుల మండలంలో 250 ఎకరాలు, కొడకండ్ల మండలంలో 100 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆయిల్ సాగు చేసుకున్న రైతులు మూడున్నర సంవత్సరాలు పంటను కాపాడుకుంటే ఆ తర్వాత రైతు ఇంట సిరుల పంటను అందిస్తుందని తెలి పారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకున్న రైతులు ఎకరాకు లక్ష నుండి లక్ష యాభై వేలు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తారని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు పై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఆయన కోరారు.

వర్షాభావ పరిస్థితులకు అనుగుణంగా

పంటలు వేసుకోవాలి

మండల వ్యవసాయ అధికారి కె జితేందర్ రెడ్డి



నవతెలంగాణ-గోవిందరావుపేట

ప్రస్తుతం నెలకొన్న వర్షా బావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు వేసుకోవాలని మండల వ్యవసాయ అధికారి కేజీందర్రెడ్డి అన్నారు. గురువారం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాల యంలో అగ్రికల్చర్ స్పెషల్ సందర్భంగా నవతెలంగాణ తో మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఇంచుమించు ఒక నెల రోజులు ఆలస్యంగా వర్షాలు ప్రారంభమైనందున ఈ పరిస్థి తులకు తగినవిధంగా రైతులు వరి పంటలను సాగు చేసు కోవాలని సూచించారు. ప్రధానంగా దీర్ఘకాలిక వరి వంగ డాలను కాకుండా స్వల్పకాలిక వరి వంగడాలను ఎంచుకుని సాగు చేసుకోవడం మంచిది అన్నారు. ఈ స్వల్పకాలిక వరి వంగడాలలో కూనారం 1638, వరంగల్ 962, ఆర్ ఎన్ ఆర్ 21278, జేజీఎల్ 1798, తెలంగాణ సోనా ఎంటీయు 1010 హెచ్ఎంటి సోనా వంటి స్వల్పకాలిక వరి వంగడా లను సాగు చేసుకున్నట్లయితే మంచిదని అన్నారు. దీర్ఘకాలిక రకాలను నాటడం వల్ల చివరలో చలి ప్రభావం అధికంగా ఉండటం వల్ల పొట్ట దశలో ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

వెదజల్లే పద్ధతిని ఎంచుకోవాలి

రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతిని అవలంభిం చాలని అన్నారు. మనుషుల ద్వారా నాటు వేయడం కన్నా వెదజల్లే పద్ధతిలో నేరుగా గింజలు చల్లడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని దీని ద్వారా నాటు కూళ్ల మరియు ఇతర కూలీల ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని అన్నారు. రెండుసార్లు దూకితో కూడా వెదజల్లే పద్ధతిని అవలంబించవచ్చులేదా దమ్ము చేయడం తర్వాత నీటుగా గొర్రు తోలుకొని డ్రం సీడర్ ద్వారా గాని చల్లి పద్ధతిలో గాని సాగు చేసుకోవచ్చని అన్నారు. యాంత్రిక వ్యవసాయానికి రైతులు అలవాటు పడాలని అందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు తనతో సహ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని అన్నారు. మారిన పరిస్థితుల దష్ట్యా వ్యవసాయ పద్ధతులను అప్డేట్ చేసుకుంటూ రైతులు ముందుకు సాగాలని సూచించారు. సెప్టెంబర్ అక్టోబర్ మాసాలలో వరి నాట్లు వేయని భూములలో మినుము పెసర కంది సాగు చేసుకోవచ్చని అన్నారు. సాగు వివరాలను సేకరిస్తున్నామని రైతులు కూడా తమకు సహకరించాలని రైతులు ఎన్ని ఎకరాల్లో ఏ పంట వేసింది కచ్చితంగా వ్యవసాయ అధికారులకు సమాచారం ఇచ్చి నమోదు చేయించుకోవాలని సూచించారు. దీని ద్వారా మండలానికి ఫర్టిలైజర్ ఏమొతాదు లో అవసరం ఉంటుంది. అంచనా వేయడానికి అనుకూలంగా ఉంటుందని అన్నారు.పెసర మినుము విత్తనాలను కూడా తెప్పించుటకు ఇండెంట్ రూపొందించి తెప్పించినట్లు తెలిపారు.

పచ్చిరొట్ట సాగు చేసిన రైతులు ఈసారి వర్షాభావ పరిస్థి తుల వల్ల మొక్కలు పూర్తిస్థాయిలో ఎదగలేక పోయాయని పూతకు వచ్చిన తర్వాత దమ్ము చేసినట్లయితే ఫలితం ఉంటుందని అవసరమైతే చినుకులు పడుతున్న సమయంలో కొద్దిగా యూరియా వాడినట్లయితే పచ్చిరొట్ట సాగును రేపుగా పెరుగుతుంది తర్వాత భూమిలో కలియ దుండడం వల్ల కంపోస్టుగా మారుతుందని అన్నారు. రైతులు వ్యవసాయపరంగా ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

ఉత్పత్తిని మెరుగుపరచుకొని

సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలి

మండల వ్యవసాయ అధికారి పోరిక జైసింగ్

నవతెలంగాణ- తాడ్వాయి



ప్రస్తుతం నెలకొన్న వర్షా బావ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటలు వేసుకోవాలని, ఉత్పత్తిని మెరుగుపరచుకొని, సాగు వ్యయాన్ని తగ్గించుకోవాలని, మండల వ్యవసాయ శాఖ అధికారి పోరిక జైసింగ్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో మండల వ్యవసాయ అధికారి కార్యాలయంలో అగ్రికల్చర్ స్పెషల్ సందర్భంగా నవతెలంగాణతో మాట్లాడారు. ఈ ఖరీఫ్ సీజన్‌లో ఆలస్యంగా వర్షాలు ప్రారంభమైనందున ఈ పరిస్థితులకు తగిన విధంగా రైతులు వరి పంటలను సాగు చేసుకోవాలని సూచించారు. ప్రధానంగా దీర్ఘకాలిక వరి వంగడాలను కా కుండా స్వల్పకాలిక వరి వంగడాలను ఎంచుకుని సాగు చేసుకోవడం మంచిదన్నారు. స్వల్పకాలిక వరి వంగడాలలో కూనారం 1638, వరంగల్ 962, ఆర్ ఎన్ ఆర్ 21278, జేజీఎల్ 1798, తెలంగాణ సోనా ఎంటీయు 1010 హెచ్ఎంటి సోనా వంటివి సాగు చేసుకుంటే మంచిదని అన్నారు. దీర్ఘకాలిక రకాలను నాటడం వల్ల చివరలో చలి ప్రభావం అధికంగా ఉండటం వల్ల పొట్ట దశలో ప్రభావం పడే అవకాశం ఉందన్నారు.

వెదజల్లే పద్ధతిని ఎంచుకోవాలి

రైతులు వరి సాగులో వెదజల్లే పద్ధతిని అవలంభించా లని అన్నారు. మనుషుల ద్వారా నాటు వేయడం కన్నా వెదజల్లే పద్ధతిలో నేరుగా గింజలు చల్లడం వల్ల అధిక దిగుబడులు సాధించవచ్చని దీని ద్వారా నాటు కూళ్ళ, ఇతర కూలీల ఖర్చు కూడా తగ్గించుకోవచ్చని అన్నారు. రెండు సార్లు దుక్కి తో కూడా వెదజల్లే పద్ధతిని అవలంబించవచ్చు. లేదా దమ్ము చేయడం తర్వాత నీటుగా గొర్రు తోలుకొని డ్రం సీడర్ ద్వారా గాని చల్లి పద్ధతిలో గాని సాగు చేసుకోవచ్చని అన్నారు. యాంత్రిక వ్యవసాయానికి రైతులు అలవాటు పడాలని అందుకు అవసరమైన సలహాలు సూచనలు ఇచ్చేందుకు తనతో సహ వ్యవసాయ విస్తరణ అధికారులు రైతులకు అందుబాటులో ఉంటారని అన్నారు. మారిన పరి స్థితుల దష్ట్యా వ్యవసాయ పద్ధతులను అప్డేట్ చేసుకుంటూ రైతులు ముందుకు సాగాలని సూచించారు.

మినుము, పెసర, కంది, సాగు చేసుకోవాలి

వరి నాట్లు వేయని భూములలో సెప్టెంబర్ అక్టోబర్ మాసాలలో మినుము, పెసర, కంది సాగు చేసుకోవచ్చని మండల వ్యవసాయ శాఖ అధికారి జై సింగ్ అన్నారు. ఈ పంటలకు నీరు, ఎరువులు, పెట్టుబడి తక్కువగా అవుతుం దని, రైతులకు ఎక్కువ లాభాలు వస్తాయని అన్నారు.

రైతులు పంట నమోదు చేసుకోవాలి

రైతులు పంటల నమోదును విధిగా చేయించుకో వాలని మండల వ్యవసాయ శాఖ అధికారి జైసింగ్ తెలి పారు. పంట నమోదు చేసుకోకుంటే ప్రభుత్వం ఏర్పాటు చేసే ధాన్యం కొనుగోలు కేంద్రాల్లో విక్రయించడానికి నిరాకరిస్తారని తెలిపారు. మండలానికి ఎన్ని ఎరువులు అవసరమవుతాయో కూడా తెలుస్తుంది అన్నారు. మండలంలోని వారి ప్రాంతాల క్లస్టర్ లలో ఏఈవోలు రైతులకు అందుబాటులో ఉన్నారని, వారి వద్ద నమోదు చేసుకోవాలన్నారు.

పోడుదారులు రైతు బీమా నమోదు చేసుకోవాలి ?

కొత్తగా రెవెన్యూ పోడు పట్టాలు పొందిన రైతులు తప్పకుండా తమ పట్టా పాస్ బుక్ ఆధార్ కార్డు అని ఆధార్ కార్డు వచ్చి సంబంధించిన క్లస్టర్ ఏఈఓ ల వద్ద రైతు బీమా పథకం నమోదు చేసుకోవాలి అని తెలిపారు. ఈ కారణంతో నైనా రైతు చనిపోతే నామినీకి ఎల్ఐసి నుంచి పది రోజుల్లో గా 5 లక్షల బీమా పరిహారం అందించడానికి ఈ పథకం తోడ్పడుతుందని అన్నారు.

పచ్చిరొట్ట సాగు చసిన రైతులు ఈసారి వర్షాభావ పరిస్థితుల వల్ల మొక్కలు పూర్తిస్థాయిలో ఎదగలేక పోయాయని పూతకు వచ్చిన తర్వాత దమ్ము చేసినట్లయితే ఫలితం ఉంటుందని అవసరమైతే చినుకులు పడుతున్న సమయంలో కొద్దిగా యూరియా వాడినట్లయితే పచ్చిరొట్ట సాగు ఏపుగా పెరుగుతుంది, తర్వాత భూమిలో కలియ దున్నడం వల్ల కంపోస్టుగా మారుతుందని అన్నారు. రైతులు వ్యవసాయపరంగా ఎలాంటి సందేహాలు ఉన్న వెంటనే మండల కేంద్రంలోని వ్యవసాయ అధికారి కార్యాలయాన్ని సంప్రదించాలని సూచించారు.

వర్షాభావంతో సాగు ఆలస్యం !

విత్తనాల కొరతలేదు

అపరాలు సైతం అందుబాటులో

'నవతెలంగాణ'తో ఏవో ఎన్.చేరాలు

నవతెలంగాణ-మంగపేట

ప్రత్యేక తెలంగాణలో ప్రభుత్వ ప్రోత్సాహంతో ప్రతి ఏటా సాగు మెరుగవుతోందని మండల వ్యవసాయ అధికారి ఎన్.చేరాలు అన్నారు. నవతెలంగాణ ప్రత్యేక ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఈ సంవత్సరం వర్షాభావ పరిస్థితులు ఉండి పంటల సాగు కొద్దిగా ఆలస్యమై నటికీ రైతులను వ్యవసాయశాఖ సిబ్బంది నిరంతరం అందుబాటులో ఉండి సాగులో మెలకువలు అందజేస్తూ వారిని అంటిపెట్టుకుని సూచనలు చేస్తున్నట్లు తెలిపారు. మండల రైతాంగానికి సరిపడా విత్తనాలు, ఎరువులు, క్రిమిసంహారక మందులను అందుబాటులో ఉంచినట్లు తెలిపారు. వర్షాభావ పరిస్థితుల నేపద్యంలో రైతులు ఆగం కావాల్సిన అవసరంలేదని ప్రభుత్వం, వ్యవసాయశాఖ సూచనల మేరకు సాగును బాగు చేసుకోవచ్చన్నారు. నవతెలంగాణకు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూ ఆయన మాటల్లోనే..

వ్యవసాయశాఖ సిబ్బంది నిరంతర పర్యవేక్షణ..

మండలంలో సుమారు 22 వేల ఎకరాల్లో వరి, 3 వేల ఎకరాల్లో మిర్చీ, 50 ఎకరాల్లో పత్తి మరో 50 ఎకరాల్లో అపరాల సాగు భూమి ఉంది. దీనిలో సుమారు 10,125 మంది రైతులు సేద్యం చేస్తున్నారు. మొత్తం సాగు భూమిని 4 క్లస్టర్లుగా విభజించి క్లస్టర్కో రైతువేదిక నిర్మించి వ్యవసాయ విస్తీర్ణాధికారులను నియమించాం. క్లస్టర్కో ఏఈఓ పర్యవేక్షణలో రైతులకు కావాల్సిన విత్తనాలు, ఎరువులు, పురుగుమందుల సరఫరా వివరాలను తెలుసుకుని నిరంతరం రైతులను అంటిపెట్టుకుని పంటల పర్యవేక్షణ చేస్తున్నారు. వీరే కాక 27 మంది లైసెన్స్ ఫర్టిలైజర్, ఫెస్టిసైడ్ డీలర్లు, 25 మంది విత్తన విక్రేతల డీలర్లు రైతులకు సేవలందిస్తు న్నారు. అంతేకాక రైతు సేవా సహకార సంఘం ఆధ్వర్యంలో సైతం రైతులకు అవసరైన విత్తనాలు, ఎరువు లు, పురుగుమందులు, పంట రుణాలు అందుస్తున్నారు.

పంటల సాగుపై వర్షాభావ ప్రభావం..

ఈ ఖరీఫ్ సీజన్లో మండలంలో అన్ని పంటలకు గాను 30వేల ఎకరాల్లో వివిధ పంటలు సాగవుతున్న ట్లు వ్యవసాయశాఖ అంచనావేసింది. కాని వర్షాబావ పరిస్థితుల కారణంగా సాగు విస్తీర్ణం తగ్గే అవకాశాలు న్నట్లు అంచనా వేస్తున్నాము. ఇప్పటి వరకు 15 నుండి 20వేల ఎకరాల్లో పలు పంటల సాగుకు రైతులు సమా యత్తమవుతుండగా అందుకు తగ్గ విత్తనాలు ఎరువులు అందబాటులో ఉన్నాయి. సహకార సంఘం ద్వార జీలుగ విత్తనాలు 25 క్వింటాలు అమ్మగా పచ్చిరొట్టగా రైతుల సాగుకు ఎరువుగా ఎంతో ఉపయోగపడింది. మండలంలో ఖరీఫ్ వానలు సాదారణ వర్షపాతం నమోదు కానందున పంటల సాగు విస్తీర్ణం తగ్గే అవకాశాలున్నట్లు అంచనావేస్తున్నాము.

రైతుబంధు.. రైతుబీమా...

మండలంలో రైతుల కోసం పంట పెట్టుబడి సహాయం కింద ఎకరానికి రూ.5 వేల చొప్పున ఇస్తుంది.



దీనిలో బాగంగా మండలంలో 9544 మంది రైతులు 13కోట్ల 01 లక్షల 37 వేల 2594 రూపాయల రైతుబంధు సాయం పొందుతున్నారు. ఈ ఏడాది కొత్త పట్టాదారులు ధరణి 96, పోడు పట్టాదారులు 1136 మంది నూతనంగా రైతు బంధుకు అర్హత సాదించారు. ఈ ఏడాది ఇప్పటి వరకు 7597 మంది రైతులకు 8కోట్ల 15లక్షల41 వేల166 రైతుబంధు నగదు జమయింది. రైతు బీమా కింద 2022-23 అర్హులైన 25మందికి ఇప్ప టివరకు 1 కోటి 25 లక్షల వరకు అందజేశాం.

కొనసాగుతున్న 'సాగుబాగు'..

మండలంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన 'సాగుబాగు' కార్యక్రమం కొనసాగుతుంది. ప్రభుత్వం ప్రైవేటు సంస్థ ద్వారా చేయిస్తున్న ఈ కార్యక్రమాన్ని వ్యవసాయశాఖ పర్యవేక్షిస్తున్నది. దీని ద్వార రైతులకు విత్తనాలు, భూసార పరీక్షలు, తెగల్ల వివరాలు, విత్తనాల క్రయ విక్రయాలకు సంబందిం చిన అంశాలను వివరిస్తు న్నాం. మండల రైతులకు ఇది ఎంతగానో ఉపయోగక రంగా ఉండనుంది. మొత్తం మీద ఏటేటా మండలంలో సాగు మెరుగవు తుండడం హర్షించదగిన పరిణామం.

రైతు బీమాకు ఇంకా


అవకాశం ఉంది

నవతెలంగాణ-మహదేవపూర్



కొత్తగా భూమి రిజిస్టర్ చేసుకున్న రైతులు, ఇంతకుముందు రైతు భీమా చేసుకోని రైతులు ఈ సంవత్సరం రైతు భీమా (రైతు మరణిస్తే వచ్చే 5 లక్షల భీమా) చేసుకోవడానికి అవకాశం ఉన్నదని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని మహదేవపూర్ ఏఈఓ ధర్మేంద్ర నవతెలంగాణకు తెలిపారు. రైతు భూమి 16.06.2023 లోపు రిజిస్టర్ చేసుకొని ఉండాలని, 18 నుండి 59 సంవత్సరాల వయస్సు కలిగి ఉండాలన్నారు. అంటే 01.07.1964నుండి 14.08.2004 మధ్య జన్మించి ఉండాలన్నారు. వయస్సు పక్కాగా ఆధార్ కార్డ్ ప్రకారమే తీసుకుంటారని అన్నారు. ఇందులో ఎలా ఉంటే అదే ప్రామాణికం అని తెలిపారు. ఎన్ని చోట్ల భూమి ఉన్నా ఒక ఊరిలో మాత్రమే బీమాకు అవకాశం ఉంటుందని చెప్పారు. రైతే స్వయంగా వచ్చి నామినేషన్ ఫారం మీద సంతకం చేసి భూమి పాస్ పుస్తకం, ఆధార్ కార్డ్, నామినీ ఆధార్ కార్డ్ జిరాక్స్ అందజేయాల్సి ఉంటుదని అన్నారు. ఇప్పుడు బీమా చేసుకోకపోతే ఇంకో సంవత్సరం వరకు బీమా చేసుకోవడానికి అవకాశం ఉండదని తెలిపారు. రైతు మరణించిన తరువాత వచ్చి ఎంతమంది అధికారులను, ప్రజా ప్రతి నిధులను అడిగినా కూడా బీమా సొమ్ము ఇప్పించలేమన్నారు. ఇప్పుడే మూడు అడుగులు వేసి 3 కాగితాలు అందించి, మీ కుటుంబాన్ని ఆర్థిక సంక్షోభం నుండి రక్షించుకోవాలని కోరారు.





ఆకు తొలుచు పురుగుల పట్ల

జాగ్రత్తలు తీసుకోవాలి


నవతెలంగాణ–డెస్క్

తొలకరి వర్షాలు మెదలుకాగానే ఆకుతొలచే గొంగళి పురుగు , ఆకుతేలు పురుగు ఆశించి ఆకులను జల్లెడ జల్లెడ గా చేస్తాయి. ముందుగానే వేపనూనె 1500వీ వీ ఎం, 1.5మి.లీ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారి చేయాలి. తదుపరి 7 రోజుల వ్యవధిలో క్లోరోపైరిఫాస్ 50ఈసీ, 1.5మి.లీటర్ చొప్పున లీటరు నీటికి కలిపి పిచికారీ చేయాలి. క్లోరోపైరిఫాస్ 50ఈసీ 1.5మి.లీ బావిస్టిన్ 1 –1.5 గ్రా /లీటరు నీటికి కలిపి ఆకులపై బాగా తడిచేటట్లు పిచికారి చేయాలి. ఈ పురుగు 1.5 సంవత్సంరంలోపు ఉన్న మొక్కలకు ఎక్కువగా ఆశిస్తుంది. గడ్డి ఎక్కువ లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలి. గడ్డి ద్వారా ఈ పురుగు ఎక్కువ ఆశిస్తుంది. రైతులు గమనించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని వ్యవసాయ అధికారులు సూచిస్తున్నారు.





























మత్స్యకారుల నుంచి దరఖాస్తు స్వీకరణ

జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి

నవతెలంగాణ- ములుగు

ప్రధాన మంత్రి మత్స్య సంపద యోజన 2020-21, 2021-22, నీలి విప్లవం, 2018-19 పథకముల క్రింద సంచార చేపల వాహనములు ఐస్ బాక్సు, మూడు చక్రాల వాహనములు, ఐస్ బాక్సుల సబ్సిడీపై మంజూరు చేయుటకు అర్హత గల అభ్యర్థుల నుండి ధరఖాస్తులు స్వీకరించడం జరుగుతున్నదనీ జిల్లా మత్స్యశాఖ అధికారి శ్రీపతి మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దరఖాస్తులో వాహనం మోడల్, కంపెనీ, ముందస్తుగా దరఖాస్తు చేసుకున్న వారికి మొదటి ప్రాధాన్యత కల్పించబడుననీ, కేటగిరీల ప్రకారం అనుమతి పొందిన యూనిట్లు మాత్రమే సప్లయి చేయబడుతాయనీ, ములుగు జిల్లాలోని మత్స్య పారిశ్రామిక సహకార సంఘాల సభ్యులు ఆసక్తి, అర్హత గల వారందరూ జిల్లా మత్స్యశాఖ అధికారి, ములుగు కార్యాలయములో సంబంధిత పత్రాలతో పాటు దరఖాస్తు చేసుకొవాలన్నారు. ఈ పథకములో చేపల రవాణా , విక్రయిస్తూ జీవనోపాది పొందుటకు, ఇందులో ఎస్టి, ఎస్సి, మహిళలకు 60 శాతం సబ్సిడీ ఇతరులకు 40 శాతం సబ్సిడీ కలదనీ ఇట్టి అవకాశాన్ని ఉపయోగించుకోవాలన్నారు. సభ్యులకు చేపల వ్యాపారం, మార్కెటింగ్, ప్రాసెసింగ్, విలువ పెంచే ఉత్పత్తుల తయారి, చేపల ఆహార వ్యాపారంలో ముందస్తు అనుభవం కలిగి ఉండాలనీ, వారు దేనిలోనైనా శిక్షణ పొందటానికి సిద్ధంగా ఉండాలన్నారు. ఇచ్చిన ప్రయోజనం కోసం వాహనం ఉపయోగించబడకపోతే, వాహనం పంపిణీ



చేసిన తేదీ నుండి 12 శాతం వడ్డీతో పాటు సబ్సిడీ రికవరీకి సంబందిత లబ్ధిదారులు బాధ్యత వహిస్తారనీ, చట్టం ప్రకారం తగిన శిక్ష చర్యలను ఎదుర్కొంటుందనీ,

లబ్ధిదారుల వాటా కోసం, గ్రూపు స్వయంగా చెల్లించవచ్చునీ, వారు ఏ బ్యాంకు నుండైన రుణం పొందవచ్చునని, అయితే వాహనాన్ని బ్యాంకుకు హైపోథెకేట్ చేయడానికి ఉండదన్నారు. సంచార మత్స్య విక్రయ వాహనమును 5 సంవత్సరాల కాలానికి మత్స్య శాఖకు హైపోథెకేట్ చేయాలనీ, దరఖాస్తుతో పాటు జత పరచవలసిన పత్రములు సభ్యుల గుర్తింపు కార్డు (ఓటరు ఐడి కార్డు, ఆధార్ కార్డు, రేషన్ కార్డు),వివిధ కుటుంబాలకు చెందినట్లు రుజువు (రేషన్ కార్డు, ఆహార భద్రతా కార్డు),దరఖాస్తుదారుల యొక్క బ్యాంక్ పాస్ పుస్తకం కాపీ,బ్యాంకు రుణం తీసుకుంటున్నట్లయితే, బ్యాంకు నుండి సమ్మతి లేఖ,ఒకరికి చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ ఉండవచ్చుననీ, ఎవరికీ చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ లేకపోతే, వారు చెల్లుబాటు అయ్యే డ్రైవింగ్ లైసెన్స్ (ఎల్ఎమ్వి) ఉన్న డ్రైవర్‌ను నియమించుకోవచ్చునని తెలిపారు.

సభ్యుల వయస్సు 18 నుండి 50 సంవత్సరాల మధ్య ఉండాలనీ,

లబ్ధిదారులు వివరణాత్మిక పథక నివేదికలో సబ్సిడీ కాక లబ్ధిదారులు వెచ్చించవలసిన వాటా ధనము లభ్యత లాంటి వివరములు తప్పనిసరిగా పొందుపరచవలెననీ, ఇవ్వాలనీ, వేర్వేరు కుటుంబాలకు చెందినట్లు,నిరుద్యోగం, స్వయం ఉపాధి యొక్క స్థితి అర్హత, ఆసక్తి ఉన్నవారు ఔత్సహికులైన వారి నుంచి ధరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు ఈ నెల 22 న సాయంత్రం 5.00 గంటలలోగా జిల్లా మత్స్యశాఖ కార్యాలయంలో ధరఖాస్తు చేసుకోవాలని, మిగితా వివరములకు,సందేహములకు కార్యాలయ పని వేళల యందు సంప్రదించాలని ఆయన తెలిపారు.

ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వరం



రైతులను ప్రోత్సహించేందుకే ప్రభుత్వం చేయూత

మూడున్నర సంవత్సరాల తరువాత

రైతుల ఇంట సిరుల పంట

వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ ఉపసంచాలకులు పరశురామ్ నాయక్

నవతెలంగాణ-పాలకుర్తి

ఆయిల్ ఫామ్ సాగు రైతులకు వరం లాంటిదని వ్యవసాయ శాఖ పాలకుర్తి సబ్ డివిజన్ సంచాలకులు అజ్మీర పరశురాం నాయక్ అన్నారు. మంగళవారం నవతెలంగాణ కు ఇచ్చిన ప్రత్యేక ఇంటర్వ్యూలో ఆయన మాట్లాడుతూ ప్రజలకు అందుబాటులో ఆయిల్ ఉండే విధంగా ప్రభుత్వం ఆయిల్ ఫామ్ సాగు పై రైతులను చేయూత నిస్తుందని తెలిపారు. ఎర్రనేల, నల్లరేగడి భూముల్లో సాగునీటి సౌకర్యం అందుబాటులో ఉండే భూములలో ఆయిల్ ఫామ్ సాగు ఎంతో ఉపయోగపడుతుందని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకునే రైతులకు ప్రభుత్వం హెక్టారుకు 4500 రూపాయలను ప్రోత్సాహంగా అందిస్తుందని. ఒక్క ఎకరాకు 57 ఆయిల్ ఫామ్ మొక్కలను నాటాలని తెలిపారు. సాగుకు ఉపయోగ పడే డ్రిప్పును ప్రభుత్వమే రాయితీపై అందిస్తుందని అన్నారు. డ్రిప్పును ఎస్సీ, ఎస్టీలకు 100% రాయితీ, బీసీలకు 90 శాతం, ఇతరులకు 80 శాతం రాయితీపై అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు పట్ల ప్రభుత్వం రైతులను ప్రోత్సహించడంతో గతంలో పాలకుర్తి మండలంలో 462 ఎకరాలు, దేవరుప్పుల మండలంలో 410 ఎకరాలు, కొడకండ్ల మండలంలో 202 ఎకరాల్లో రైతులు సాగు చేసుకున్నారని. జులై చివరి నాటికి పాలకుర్తి మండలంలో 250 ఎకరాలు, దేవరపుల మండలంలో 250 ఎకరాలు, కొడకండ్ల మండలంలో 100 ఎకరాల్లో ఆయిల్ ఫామ్ సాగు చేసుకునేందుకు రైతులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. ఆయిల్ సాగు చేసుకున్న రైతులు మూడున్నర సంవత్సరాలు పంటను కాపాడుకుంటే ఆ తర్వాత రైతు ఇంట సిరుల పంటను అందిస్తుందని తెలిపారు. ఆయిల్ ఫామ్ సాగు చేసుకున్న రైతులు ఎకరాకు లక్ష నుండి లక్ష యాభై వేలు ఆర్థిక అభివృద్ధిని సాధిస్తారని అన్నారు. ఆయిల్ ఫామ్ సాగుపై రైతులు ప్రత్యేక దృష్టి పెట్టి ఆర్థిక అభివృద్ధిని సాధించాలని ఆయన కోరారు.

వర్షాకాలంలో పొంచి ఉన్న ముప్పు

రైతన్నలు... విష సర్పాలతో జర జాగ్రత్త...!

ఇది విషపురుగులు కాటేసే సమయం..

జాగ్రత్తలు పాటిస్తే ప్రాణాలకు రక్షణ..

నవతెలంగాణ - కాటారం

వర్షాకాలం ప్రారంభం కాగానే ఖాళీ స్థలాలు, నీటి మడుగుల వద్ద గడ్డి మొక్కలు ఉన్న ప్రాంతంలు అపరిశుభ్రంగా ఉంటాయి. కుంటలు, పశువుల పాకలు, గుబురు ప్రదేశాలు, గడ్డివాములు, పేర్చిన కట్టెలు, ఇతర ఖాలి ప్రదేశాల్లో విషపు పురుగులు సంచరిస్తుంటాయి. రాత్రనక పగలనక పంట పొలాల్లో తిరిగే రైతన్నలు తరచుగా పాము కాటు గురవుతుంటారు. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న అవి కాటేసే ప్రమాదం ఉంది. ముఖ్యంగా రైతు కూలీలు పంట పొలాల్లో తిరిగేవారు, పొలాల వద్ద నివాసం ఉంటున్న వారు, కాలి ప్రదేశాలకు సమీపంలో ఉంటున్నవారు జాగ్రత్త పడాల్సిన సమయం ఎంతైనా ఉందని వైద్యాధికారులు, వ్యవసాయ అధికారులు చెబుతున్నారు.



పాము కాటేసి సమయాలివే

వర్షాకాలం ప్రధానంగా గ్రామీణ ప్రాంతాల్లో విష పురుగులు, పాముల అధికంగా సంచరిస్తుంటాయి. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్న అది కాటు వేస్తాయి. వర్షాకాలంలో రైతులు, కూలీల వ్యవసాయ పనుల్లో నిమగ్నమై పాముకాటులకు గురైన ప్రమాదాలు అనేక ఉంటాయి. పాములు కూడా గుడ్లను పొదిగి పిల్లలు చేసే సమయం, కప్పలు కూడా బయటకు వచ్చే సమయం వర్షాకాలమే కావడంతో వాటిని వేటాడేందుకు పాములు సంచరిస్తుంటాయి. పొలం గట్టు, గుబురుగా పెరిగిన ప్రాంతాల్లో పొదల్లో ఎక్కువ తిరుగుతుంటాయి.

ఈ పాములు ప్రమాదకరం

కట్లపాము, రక్తపింజర, తాచుపాములు, తేళ్ళు, జెర్రీలు ప్రమాదకరం. వాటి కాటుకు గురైన బాధితులు సరైన సమయంలో వైద్యం అందకపోతే ఒక్కసారి ప్రాణాలు కోల్పోయే ప్రమాదం ఉంది. తాచుపాము, నాగుపాము, కట్లపాము కాటేస్తే విషం నేరుగా కేంద్ర నాడీ వ్యవస్థ ద్వారా ఊపిరితిత్తుల పై పనిచేస్తుంది. హదయపూర్వక వందనాలు అప్పటికప్పుడే మరణం సంభవిస్తుంది. రక్తపింజర ఎక్కువగా రక్తనాళంపై ప్రభావం చూపుతుంది. రక్తనాళాలు చిట్లి నోరు నుండి రక్తం వస్తుంది. రక్తనాళాల్లో రక్తప్రసరణ ఆగిపోతుంది. రక్తం గడ్డ కట్టడం వల్ల కాటుకు గురైన వ్యక్తి మరణిస్తారు.

ఎలా గుర్తించాలి

పాముకాటు శరీరంపై పడిందా లేక బట్టల పై పడింది అన్న విషయాన్ని ముందుగా పరిశీలించాలి. శరీరంపై కాటు వేస్తే ఎన్ని కాట్లు పడ్డాయో చూడాలి. తాచుపాము, రక్తపింజర, కట్లపాము కాటు వేస్తే రెండు ఘాట్లు పడతాయి. అంతకంటే ఎక్కువ గాట్లు కనిపిస్తే అది సాధారణ పాముగా గుర్తించాలి..

ఏం చేయాలి..

కాటు వేసిన శరీర భాగం నుంచి ఇతర భాగాలకు రక్త ప్రసరణ జరగకుండా పై భాగాన తాడు లేదా గుడ్డతో గట్టిగా కట్టాలి.. దీనివల్ల విషం త్వరగా గుండెకు చేరకుండా నివారించవచ్చు. దీంతో పాముకాటు గురైన వ్యక్తి నడవడం పరిగెత్తడం వంటి పనులు చేయకుండా విశ్రాంతి తీసుకునేలా చూడాలి. పాము కరిచిన చోట పెద్దగా గాయం చేసి విషన్ని నోటితో పీల్చి ఉండడం కూడా మంచిది కాదు. దీనివల్ల గాయం మరింత పెద్దదై విషం చర్మంలోకి చుట్టుపక్కల ఉన్న కన్నాల్లోకి వ్యాపించి త్వరితగిన గుండెకు చేరుతుంది...

జాగ్రత్తలు పడాల్సిన విషయాలు...

గ్రామీణ ప్రాంతాల్లో రాత్రి వేళ తిరిగేవారు. అక్కడ నిద్రించేవారు. టార్చ్ లైట్ బ్యాటరీ లైట్ వెంట ఉంచుకోవాలి. పాములు కిరోసిన్, పెట్రోల్ వాసన భరించలేవు. ఎక్కువగా ఉన్నచోట వీటిని ఉపయోగిస్తే మంచిది. రైతులు, కూలీలు రాత్రి వేళల్లో తిరిగేటప్పుడు ముఖాలకు రబ్బరు బూట్లు వేసుకోవడం. గడ్డి పనిచేసేవారు చేతికి రబ్బరు తొడుగులు తోడుకోవడం మంచిది. నివాసాల చుట్టూ ముళ్ళ పొదలు లేకుండా చూసుకోవాలి...

ప్రథమ చికిత్స ఇలా చేసుకోవాలి...

పాము కాటేసిన పై భాగంలో వెంటనే రక్త ప్రసరణ ఆడకుండా బిగించి తాడుతో కట్టి వేయాలి. కాటు వేసిన శరీర భాగాన్ని బ్లేడుతో గాయం చేసి రక్తం కారకుండా జాగ్రత్త పడాలి. పాము కాటుకు గురైన వ్యక్తి ముందుగా ఆందోళన చెందవలసిన అవసరం లేదు. పక్కన మరో వ్యక్తి ఉంటే బాధితుడికి ధైర్యం చెబుతూ ఉండాలి. పాము కాటు వేసిన వ్యక్తికి ఆహారం ఇవ్వకూడదు, నడిపించకూడదు, పరుగు పెట్టించరాదు, నాటు మందు మాత్రలు అని కాలయాపన చేయకుండా వెంటనే దగ్గర్లో ఉన్న వైద్యశాలకు తరలించాలి. పాము కాటుకు గురైన వ్యక్తినీ నిద్రపోకుండా చూసుకుని కదిలించకుండా ఆస్పత్రికి తీసుకువెళ్లాలి.

విత్తన ప్యాకెట్లపై బార్ కోడ్

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఏటా నకిలీ విత్తనాల వలలో రైతులు చిక్కి శల్యమైన ఘటనలు ఎన్నెన్నో గత యాసంగి ముగింపులో కల్తీ విత్తన దందాలు వెలుగు చూడటం అరకొర కేసులతో మమ అనిపించడం జరిగాయి. ఇందుకు సాక్షాత్తు నిదర్శనమే మండలంలోని కొయ్యుర్ ఆంజనేయ విత్తన, ఎరువుల దుకాణ వ్యాపారి ఇచ్చిన నకిలీ వరి విత్తనాలతో కొయ్యుర్,ఎడ్లపల్లి గ్రామాల్లో వంద ఎకరాల్లో పొలాలు కొత్త దశకు వచ్చిన ఇనకుండా రైతులు నష్టపోయారు. తాజాగా కేంద్ర ప్రభుత్వం ఈ సమస్యకు ఓ పరిస్కారంతో ముందుకు వచ్చింది. ఈ వానాకాలం నుంచి ప్రతి విత్తన ప్యాకెట్‌పై బార్ కోడింగ్ తప్పనిసరి చేసింది. దీనివల్ల విత్తన మోసాలకు అడ్డుకట్ట పడి రైతులకు నాణ్యమైన విత్తనాలు అందించే అవకాశం ఉంటుంది. ఎంతటివారైనా నిబంధనలకు లోబడి వ్యవహరించాల్సిందేని స్పష్టం చేస్తుండగా అధికార యంత్రాంగం తదనుగుణంగా చర్యలు చేపడితే రైతులకు కొండంత భరోసా ఇచ్చినట్లవుతోంది. కానీ ఆంజనేయ ఫర్టిలైజర్ అండ్ పెస్టి సీడ్స్ లాంటి నకిలి విత్తనాలు అమ్ముతున్న వ్యాపారులు నిబంధనలు పాటించేనా అనే సందేహాలు పలువురు నుంచి వెలువడుతున్నాయి.

విచ్చలవిడిగా నకిలీ బ్రాండ్లు....

రాష్ట్రంలో అనేక కంపెనీల పేరుతో విత్తనాలు ఉత్పత్తి అవుతు నకిలీ బ్రాండ్ల మార్కెట్‌లో విచ్చలవిడిగా దొరుకుతున్నాయి.ఇక వరి, పత్తి నకిలీ వ్యవహారాలకు అంతులేకుండా పోతుంది. ఇటీవల కొయ్యుర్,ఎడ్లపల్లి గ్రామాల్లో వెలుగు చూశాయి. వాటిపై అధికారులు తూతు మంత్రంగా విచారణ చేపట్టడం గమనార్హం. విత్తనోత్పత్తి చేసిన కంపెనీలు విత్తన ప్యాకెట్లను మార్కెట్‌లో రిటైల్ దుకాణాలకు విక్రయించే సమ యంలోనే వాటిపై బార్ కోడ్/ క్యూఆర్ కోడ్ తప్పనిసరిగా ముద్రించాలని కేంద్ర ప్రభుత్వం ఆదేశించింది. క్యూఆర్ కోడ్‌ను ఆండ్రాయిడ్ ఫోన్ ద్వారా స్కాన్ చేస్తే అందులో విత్తనోత్పత్తి సంబంధించిన వివరాలు కనిపిస్తాయి.

మండలంలో అన్ని రకాల పంటలు కలిపి 20,300 ఎకరాల్లో సాగు చేస్తు న్నారు. ఏటా పత్తి,వరి, మిర్చి,ఇతర పంటలు వేసేందుకు 2 మెట్రిక్ టన్నుల విత్తనాలు అవసరమని అంచనా. వీటిలో పత్తి, వరి విత్తనాలే సింహభాగం. రైతులకు 30శాతం విత్తనాలు మాత్రమే సరాఫరా చేస్తోంది. చాలా ప్రయివేటు కంపెనీలు రిటైల్ వ్యాపారుల ద్వారా నకిలీ విత్తనాలు అంటగట్టి సొమ్ము చేసుకుంటున్నాయి.అడపాదడపా అధికారులు తనిఖీలు చేస్తున్న నకిలీ విత్తనాలు విక్రయాలు ఆగడంలేదనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

కేయూ సీఐగా అబ్బయ్య



నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

కాకతీయ యూనివర్సిటీ పోలీసు స్టేషన్ నూతన ఇన్స్‌పెక్టర్‌గా ఎం. అబ్బయ్యను నియమిస్తూ వరంగల్ పోలీసు కమిషనర్ ఏవి రంగనాథ్ మంగళవారం ఉత్తర్వులు జారీ చేశారు.

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజం : సీఐ వేణుచందర్



నవతెలంగాణ-గణపురం

ప్రభుత్వ ఉద్యోగులకు బదిలీలు సహజమని చిట్యాల సిఐ వేణు చందర్ ఎస్సై అభినవ్ అన్నారు. మంగళవారం స్థానిక పోలీస్ స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పనిచేసి బదిలీపై వెళ్తున్న వెంకటేష్‌ను సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎన్నికల నేపథ్యంలో బదిలీలు జరుగుతున్నా యన్నారు. వెంకటేష్ పోలీస్‌స్టేషన్ లో మంచి ప్రవర్తనతో పనిచేశాడని ప్రజల మన్నలు పొందాడన్నారు. వెంకటేష్ బదిలీ బాధాకరం అయినప్పటికీ ఉద్యో గులకు బదిలీ సహజమన్నారు. వెంకటేష్ చేసిన సేవలు మరువలేనివన్నారు. ఆయన ఎక్కడ ఉన్నా మంచి పేరు తెచ్చుకోవాలని కొనియాడారు.

ఉమ్మడి వరంగల్ బీఆర్ఎస్‌లో....

'ఉద్యమకారుల పిడికిలి'

పరకాల, వర్ధన్నపేటలో లొల్లి
తెర వెనుక బడా నేతలు ?

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

ఉమ్మడి వరంగల్ జిల్లాలో ప్రతి నియోజకవర్గంలో ఉద్యమకారులు గళం విప్పుతుండడం పలు నియోజక వర్గాల్లో ఉద్యమకారులకే పార్టీ టికెట్ ఇవ్వాలని డిమాండ్ చేస్తుండడంతో పార్టీలో అయోమయం నెలకొంది. పరకాల, మహబూబాబాద్ నియోజకవర్గాల్లో ఇప్పటికే ఉద్యమకారుల సమావేశాలు జరగగా, తాజాగా వర్ధన్నపేట నియోజక వర్గంలో ఎమ్మెల్యే అరూరి రమేశ్‌కు పార్టీ టికెట్ ఇవ్వొద్దని పలువురు నేతలు మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు, రాష్ట్ర ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్ కుమార్‌కు వినతిపత్రం ఇవ్వడం చర్చనీయాంశంగా మారింది. జిల్లాలో ఇప్పటికే బిఆర్ఎస్ పార్టీ టికెట్‌లు పరకాల, వర్ధన్నపేట, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, అరూరి రమేశ్, దాస్యం వినయ్‌భాస్కర్‌లకు మంత్రి కేటీఆర్ తన పర్యటనలో ఖరారు చేశారు. అయినా ఈ నియోజకవర్గాల్లో 'చల్లా'ను ఉద్యమకారులు వ్యతిరే కిస్తుండగా, 'అరూరి'ని ఆయన వెంట వున్న నేతలే షాక్ ఇవ్వడం కొసమెరుపు. 'అరూరి'ని వ్యతిరేకిస్తున్న డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు మంత్రి దయాకర్‌రావుకు అత్యంత సన్నిహితుడు. పరకాలలో 'చల్లా'కు వ్యతిరేకంగా పావులు కదుపుతున్న నాగుర్ల వెంకటేశ్వర్‌రావు ఛీఫ్ విప్ దాస్యం వినయ్‌భాస్కర్‌కు సన్నిహితుడు కావడం గమ నార్హం. దీంతో ఆయా నియోజకవర్గాల్లో వచ్చే ఎన్నికల్లో గెలిస్తే మంత్రి పదవుల విషయంలో మాకు పోటీ అవుతారనే



నెపంతో బిఆర్ఎస్‌లో కీలక నేతలు అత్యంత రహస్యంగా పావులు కదుపుతున్నారనే చర్చ సాగుతుంది.

ఒకనాడు ఉద్యమపార్టీగా పుట్టి రాజకీయ పార్టీగా రూపాంతరం చెందిన బీఆర్ఎస్ రెండుసార్లు వరుసగా అధికారంలోకి వచ్చింది. మూడోసారి అధికారంలోకి వచ్చి హ్యాట్రిక్ సృష్టించాలన్న తపనతో వున్న పార్టీ నాయకత్వానికి తాజాగా అసమ్మతి గొడవలు తలనొప్పిగా మారాయి. కాంగ్రెస్ తరహా వర్గ రాజకీయాలు బిఆర్ఎస్‌లోనూ కనిపించడం గమనార్హం. మంత్రి పదవుల విషయంలో తమకు ఎవరూ అడ్డు రాకుండా ఇప్పటి నుండే పలువురు నేతలు జాగ్రత్త పడుతుండడం, ఎవరు అడ్డొచ్చే అవకాశ ముందో వారిని అడ్డు తొలగించుకోవడానికి తెర వెనుక కుట్రలు చేస్తున్న పరిస్థితులు తాజాగా ఉమ్మడి వరంగల్ జిల్లాలో కనిపిస్తున్నాయి. జనగామ, పరకాల, వరంగల్ తూర్పు, మహబూబాబాద్, తాజాగా వర్ధన్నపేటలో జరుగు తున్న వర్గపోరు సీఎం కేసీఆర్ నాయకత్వాన్ని ప్రశ్నించే విధంగా వున్నాయి. బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మంత్రి కేటీఆర్ పరకాల, వర్ధన్నపేట, భూపాలపల్లి, వరంగల్ పశ్చిమ నియోజకవర్గాల్లో ఇప్పటికే సిట్టింగ్ ఎమ్మెల్యేల అభ్యర్థిత్వాలను ప్రకటించారు. అయినా పరకాల, వర్ధన్నపేటలలో అసమ్మతి రాజుకోవడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది.

మంత్రి పదవే టార్గెట్..

వచ్చే శాసనసభ ఎన్నికల్లో విజయం సాధించి మంత్రి పదవులను ఆశిస్తున్న నేతల్లో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు, దాస్యం వినయ్‌భాస్కర్, అరూరి రమేష్‌లున్నారు. మంత్రివర్గ విస్తరణలో మంత్రి పదవులను ఆశించి పలుమార్లు 'దాస్యం', 'అరూరి' భంగపడ్డారు. వీరితోపాటు పరకాల, నర్సంపేట ఎమ్మెల్యేలు చల్లా ధర్మారెడ్డి, పెద్ది సుదర్శన్‌రెడ్డిలు సైతం అవకాశం కోసం ఎదురుచూస్తు న్నారు. ఈ క్రమంలో వచ్చే ఎన్నికల్లో ఎమ్మెల్యేగా గెలిస్తే మంత్రి పదవుల రేసులో అందరి కంటే ముందు జిల్లా నుండి 'ఎర్రబెల్లి' వుంటారు, అనంతరం 'అరూరి' ముందు వరసలో వుండే అవకాశముంది. ఈ నేపథ్యంలో 'అరూరి' అడ్డు తొలగించడానికి రంగం సిద్ధమవుతున్నట్లు జరుగుతున్న పరిణామాలను బట్టి స్పష్టమవుతుందని రాజకీయ పరిశీలకులు వ్యాఖ్యానిస్తున్నారు.

'అరూరి'కి అడ్డంకులు.. తెర వెనుక బడా నేతలు..

వర్ధన్నపేట నియోజకవర్గంలో ఎవరూ ఊహించని విధంగా పలువురు నేతలు ఎమ్మెల్యే అరూరి రమేష్‌కు పార్టీ టికెట్ ఇవ్వొద్దని మంత్రి దయాకర్‌రావు, ప్రణాళిక సంఘం ఉపాధ్యక్షులు బోయినపల్లి వినోద్‌కుమార్‌లకు వినతిపత్రం ఇవ్వడం సర్వత్రా చర్చనీయాంశంగా మారింది. వర్ధన్నపేట నియోజకవర్గానికి చెందిన మంత్రి దయాకర్‌రావు, బి. వినోద్‌కుమార్‌లు ఇద్దరూ వెలమ సామాజిక వర్గానికి చెందిన నేతలే కాగా, 'అరూరి'పై అసంతృప్తి వ్యక్తం చేస్తున్న నేతలకు డిసిసిబి ఛైర్మన్ మార్నేని రవీందర్‌రావు వెలమ నేతే కావడం గమనార్హం. ఈ క్రమంలో నియోజకవర్గంలో వెలమ నేతలంతా ఐక్యమై 'అరూరి'కి ఎసరు పెడుతున్నారన్న ప్రచారం జరుగుతుంది.

తెర వెనుక కుట్ర

వర్ధన్నపేట నియోజకవర్గం బిఆర్ఎస్ అభ్యర్థిగా ఎంపి పసునూరి దయాకర్‌ను రంగంలోకి దించి, ఎమ్మెల్యే అరూరి రమేశ్‌ను వరంగల్ ఎంపిగా పంపాలని తెర వెనుక కుట్ర జరుగుతున్నట్లు బిఆర్ఎస్ వర్గాల్లో ప్రచారం జరుగుతుంది. తద్వారా మంత్రి పదవి విషయంలో తమకు అడ్డు వుండదని బడా నేతలు భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఈ క్రమంలోనే ఎంపి దయాకర్ తన సన్నిహితుల వద్ద వచ్చే ఎన్నికల్లో వర్ధన్నపేట నియోజకవర్గం నుండి ఎమ్మెల్యేగా పోటీ చేయనున్నట్లు పేర్కొన్నట్లు సమాచారం. మంత్రి కేటీఆర్ 'అరూరి' అభ్యర్థిత్వాన్ని ప్రకటించినా అసమ్మతి వర్గం ఏర్పడి నేరుగా ఫిర్యాదు చేయడం ఆసక్తికరంగా మారింది. అత్యధిక మెజార్టీతో విజయం సాధించిన 'అరూరి'కి బడా నేతల ప్రోత్సాహంతోనే అసమ్మతి నేతలు షాక్ ఇచ్చినట్లు పార్టీ వర్గాల్లో చర్చ సాగుతుంది.



కాళేశ్వరం దేవస్థానం హుండీ లెక్కింపు

రూ.21లక్షల38వేల ఆదాయం

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలం పవిత్ర పుణ్యక్షేత్రం కాళేశ్వరం ముక్తేశ్వర స్వామి దేవస్థానం ఆలయంలో హుండీ లేకింపు కార్యక్రమాన్ని మంగళవారం ఆలయ చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు ధర్మకర్తలతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా దేవస్థానంకు భక్తుల కానుకల ద్వారా రూ.21,38,620 ఆదాయం సమకూరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఈఓ మహేష్, సర్పంచ్ వెన్నపురెడ్డి వసంత మోహన్ రెడ్డి, ధర్మకర్తలు కలికోట దేవేందర్, అరెళ్ళి సత్యనారయణ గౌడ్, అడుప సమ్మయ్య, కామిడీ రాంరెడ్డి, దేవుడా శ్యాంసుందర్, రాజయ్య, ప్రశాంత్ రెడ్డి , ఆలయ అర్చకులు,భక్తులు పాల్గొన్నారు.



మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మె
తాత్కాలికంగా వాయిదా...

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

తెలంగాణ మధ్యాహ్న భోజన పథక వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో గత తొమ్మిది రోజులుగా నిరవధిక సమ్మెలో పాల్గొంటున్న మధ్యాహ్న భోజన కార్మికులు తమ సమ్మెను తాత్కాలికంగా విరమించుకున్నట్టు తెలిపారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలో డిఈఓ కార్యాలయం ముందు మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో మధ్యాహ్న భోజన పథకం రాష్ట్ర ఉపాధ్యక్షులు కొరిమి సుగుణ, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి ఖ్యాతరాజు సతీష్ , మధ్యాహ్న భోజనం పథక వర్కర్స్ యూనియన్ జిల్లా ప్రధాన కార్యదర్శి వేముల శ్రీకాంత్ పాల్గొని మాట్లాడారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో రాష్ట్రవ్యాప్తంగా చేసిన పోరాటాల ఫలితంగానే రాష్ట్ర ప్రభుత్వం ఈ నెల నుండి 3000 రూపాయలు మధ్యాహ్న భోజన కార్మికులకు చెల్లిస్తానని ప్రకటించడం జరిగింది అన్నారు. పెండింగ్ బిల్లులు కూడా త్వరలో చెల్లిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. దీనికిగాను ఏఐటీయూసీ తరపున రాష్ట్ర ప్రభుత్వానికి కతజ్ఞతలు తెలియజేశారు. అలాగే కోడిగుడ్లను, వంట గ్యాస్‌ను ప్రభుత్వమే ఉచితంగా ఇచ్చి మధ్యాహ్న భోజన కార్మికులను ప్రభుత్వ ఉద్యోగుల గుర్తించాలని డిమాండ్ చేశారు. సమస్యలను పరిష్కరించకుంటే మళ్లీ మధ్యాహ్న భోజన కార్మికులు సమ్మెలో పాల్గొంటారని హెచ్చరించారు. ఈ సందర్భంగా డీఈఓ ఎం రాంకుమార్ మధ్యాహ్న భోజన కార్మికులు చేస్తున్న దీక్ష శిబిరానికి చేరుకుని ప్రభుత్వం నుండి రావాల్సిన జీతాలు, పెండింగ్ బిల్లులు త్వరలో ఇస్తామని హామీ ఇచ్చి, మధ్యాహ్న భోజన కార్మికుల నిరవధిక సమ్మెను విరమింప చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ పట్టణ కార్యదర్శి సోతుకు ప్రవీణ్, నేరెళ్ల జోసెఫ్, మధ్యాహ్న భోజన కార్మికులు భవాని పద్మ భాగ్య లలిత సుగుణమ్మ వరలక్ష్మి సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ ఓటరు జాబితా లక్ష్యంగా పని చేయాలి

ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-ములుగు



స్వచ్ఛ ఓటరు జాబితా తయారు చేయడమే లక్ష్యంగా అధికారులు పని చేయాలని, భారత ఎన్నికల కమిషన్ నిబంధనలు పకడ్బందీగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి అన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఐటిడిఏ పిఓ అంకిత్, అదనపు కలెక్టర్ రెవిన్యూ వైవీ గణేష్‌తో కలసి సంబంధిత అధికారులతో స్వచ్ఛ ఓటరు జాబితా రూప కల్పనపై సమీక్షించారు. ఈసందర్భంగా జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి మాట్లా డుతూ ఓటర్ల జనాభా నిష్పత్తి, పురుష, స్త్రీ ఓటర్ల నిష్పత్తి పోలింగ్ కేంద్రాల వారిగా పరిశీ లించాలని తహసిల్దార్లకు సూచించారు. ప్రతి దరఖాస్తును క్షుణ్ణంగా పరిశీలించి పరిష్కరించాలని, తిరస్కరించే దరఖాస్తులకు, ఆమోదించిన దరఖాస్తులకు గల కారణాలను స్పష్టంగా తెలియజేయాలని సూచించారు. ఓటరు జాబితాలో ఉండి మరణించిన వారి పేర్లను ఫామ్-7తో తొలగించాలని, గ్రామపంచాయతీలు జారీచేసిన మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా జాబితా నుంచి పేర్లు తొలగించాలని కలెక్టర్ పేర్కొన్నారు. జిల్లాలో ఇంటింటి సర్వే పూర్తిచేసి, సదరు వివరాలను బిఎల్ఓ యాప్‌లో నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. 6 ఓట్ల కంటే అధికంగా ఒక ఇంటిలో ఓటర్లు ఉంటే ఆఇంటి నెంబర్‌కు ఎన్నికల నిమిత్తం సబ్ నెంబర్లు ఇచ్చి ఓటర్లుగా నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఒక ఇంట్లో 6 ఓట్ల కంటే అధికంగా ఉన్న క్యాటగిరిలో ఉన్నా రని, వీరి దగ్గర నుంచి ఫారం-8 తీసుకొని ఆఇంటి నెంబర్, సబ్ నెంబర్లను సృష్టి ంచి నమోదు చేయాలని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇంటింటి సర్వే పనులు, ఓట రు జాబితా సవరణ, ఓటర్ల తొలగింపు, నూతన ఓటర్ల నమోదు జూలై 19 నాటికి పూర్తి చేయాలన్నారు. 20న అవగాహన కార్యక్రమాలను నిర్వహిం చాలని సూచించారు. జిల్లాలో ప్రతి దరఖాస్తు ఫైల్ అందుబాటులో ఉండాలని అన్నారు. కలెక్టరేట్ కార్యాలయ ఏఓ విజయభాస్కర్, తహసి ల్దార్లు, డిప్యూటేషన్ తహశీల్దార్లు, సూపర్‌వైజర్లు, ఆర్ఐలు పాల్గొన్నారు.

పారదర్శకమైన ఎన్నికల జాబితా తయారు చేయాలి

నవతెలంగాణ -తాడ్వాయి

18 సంవత్సరాలు దాటిన ప్రతి పౌరునికి లింగ కులమత భేదం లేకుండా పారదర్శకంగా ఓటరు జాబితా నమోదు చేయాలని ములుగు జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాటి అన్నారు. మంగళవారం తాడ్వాయి తహసిల్దార్ కార్యాలయాన్ని ఆమె అకస్మికంగా తనిఖీ చేశారు. తాడ్వాయి మండల పరిధిలో నమోదైన ఓటరు జాబితాను పరిశీలించారు. ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్తవహించాలని సూచించారు. ఇంటింటి సర్వే ద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, గరుడ (బిఎల్ఓ) యాప్ లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని అన్నారు. పోలింగ్ స్టేష న్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలని, ఎవైన అవసరమైతే సమకూర్చాలని తెలిపారు. 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని ఆదేశించారు. తాహాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాసు, ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ పాల్గొన్నారు.

వర్షాల పట్ల అప్రమత్తంగా ఉండాలి

జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



జిల్లాలో కురుస్తున్న వర్షాలపై అప్రమత్తంగా ఉండాలని, జిల్లా, డివిజన్, మున్సిపల్ మండల, గ్రామస్థాయిలో అధికారులు సమిష్టిగా సమన్వయంతో పని చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కురుస్తున్న వర్షాల నీటి ప్రవాహంపై అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో నీటి ప్రవాహంతో మునిగి పోయే రహదారులను గుర్తించి అటువైపుగా ప్రజలు ప్రయాణం చేయకుం డా చూడాలని తెలిపారు. పొలాల్లో వర్షాల వల్ల పంట నష్టం కలుగకుండా నీటిని పొలాల నుండి తొలగించేలా రైతులకు వ్యవసాయశాఖ అధికారులు అవగాహన కల్పించాలని అన్నారు. ప్రాణ, ఆస్తి, జంతు నష్టాలు కలుగ కుండా అప్రమత్తంగా ఉండాలని, కాలువల ద్వారా నీటిని దిగువ ప్రాంతా లకు తరలించేలా గేట్లు తెరిచే ముందు సమాచారం అందించి ముందుస్తు చర్యలను తీసుకోవాలని సూచించారు. జిల్లా, మండల, గ్రామ స్థాయిలో అధికారులు అప్రమత్తంగా ఉంటూ అవసరమగు చర్యలు తీసుకోవాల న్నారు. జిల్లాలో నివాస యోగ్యం కాని పాత ఇళ్లు, గోడలను తొలగించేలా చూడాలని పేర్కొన్నారు. ఎక్కడా కూడా నీరు నిలిచిపోకుండా నీటిని తొలగించాలని, వర్షాల వల్ల మురుగుకాలువలలో చెత్తనిండిపోయే అవకాశం ఉన్నదని అన్నారు. ప్రతిరోజు కాలువలను శుభ్రం చేసి వ్యాధులు ప్రబల కుండా చర్యలు చేపట్టాలని అన్నారు. మున్సిపల్, గ్రామ పంచాయితీలలో అవ సరమయ్యే లైఫ్ జాకెట్స్, ఎయిర్ బోట్లు తదితర వాటిని ముందుగానే సమకూర్చుకోవాలన్నారు. గజ ఈతగాళ్ల వివరాలను అందుబాటులో ఉంచు కోవాలని, విద్యుత్‌శాఖ అధి కారులు వర్షాకాలంలో వైర్లు తెగిపడి ప్రాణ, జంతు నష్టం కలుగకుండా, లూస్ వైర్లను గుర్తించి వాటని వెంటనే పున రుద్ధరించాలన్నారు. గ్రామస్థాయిలో యువతను, ప్రజాప్రతినిధుల ద్వారా లోతట్టు ప్రాంతాలను గుర్తించి, నీటి ప్రవాహన్ని బట్టి అక్కడి ప్రజలు అనవసరంగా బయటకు రాకుండా చూడాలని అన్నారు. మారుమూల గ్రామాల్లో డెలివరీకి సిద్ధంగా ఉన్న గర్భిణీలను ముందస్తుగా మండల హెడ్ క్వార్టర్స్‌కి దగ్గరలో నివాసం ఏర్పాటు చేసుకోవాలని, అవసరమైతే పునరా వాస కేంద్రాలకు ప్రజలను తరలించేలా చర్యలు తీసుకోవాలని పేర్కొ న్నారు. మండల ప్రత్యేక అధికారులు జిల్లా అధికారులు తహసీల్దార్లు, ఎంపీడీఓలు పోలీస్ అధికారులు, డీపీఓ, డీఏవో, పంచాయతీ రాజ్, మున్సిపల్, విద్యుత్ శాఖ, ఫిషరీస్ శాఖ ఇరిగేషన్ శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

అభ్యంతరాలు, సూచనల స్వీకరణ

విలీన గ్రామాల ప్రజల నుండి అభ్యంతరాలు సూచనలను స్వీకరిసు న్నట్లు జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా తెలిపారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడారు. తెలంగాణ జిల్లాల (రూపకల్పన) చట్టం 1974 (1974 ఆఫ్ 7వ చట్టం)లోని సెక్షన్ 3 సబ్ సెక్షన్ 5 ప్రకారం ఉత్తమ పరిపాలన, అభివృద్ధి నిమిత్తం చిట్యాల మండలంలోని గిద్దముత్తారం, కల్వపల్లి గ్రామాలు, పెద్దపల్లి జిల్లా ముత్తారం (మంథిని) మండలం లోని శాత్రాజు పల్లి గ్రామాన్ని జయశంకర్ భూపాలపల్లి జిల్లా టేకుమట్ల మండలం నకు బదిలీ చేయుటకు గాను ప్రభావిత డివిజన్/ మండలం/ గ్రామాల్లో నివసించే ప్రజల నుండి అభ్యంతరాలు, సూచనలను పరిగణలోనికి తీసుకోవడానికి వీలుగా జిల్లా కలెక్టర్ ప్రకటన జారీ చేశారు. ప్రకటన జారీ చేసిన తేదీ నుండి 15 రోజుల గడువులోగా అభ్యంతరాలు, సూచన లను లిఖితపూర్వకంగా పంపొచ్చని తెలిపారు.

రోడ్డు కట్ కాకుండా చర్యలు తీసుకోవాలి

జలగలంచ బ్రిడ్జిని పరిశీలించిన కలెక్టర్ ఇలా త్రిపాఠి

నవతెలంగాణ-తాడ్వాయి



మండలంలోని 163వ జాతీయ రహదారి జలగలంచ వద్ద మంగళవారం ములుగు జిల్లా నూతన కలెక్టర్ ఇలా త్రిపాఠి సందర్శించి, పరిశీలించారు. రెండు రోజుల నుండి కురుస్తున్న వర్షాలకు జనగలంచ రోడ్డు గతంలో వలె తెగిపోయే ప్రమాదం జరగకుండా చూసుకోవాలని స్థానిక తాసిల్దార్ ముల్కనూరు శ్రీనివాస్‌తో కలిసి నేషనల్ హైవే అదికారులతో మాట్లాడారు. గతంలో జలగలంచ బ్రిడ్జి తెగిపోయి రాకపోకలు ఇబ్బందులు తలెత్తాయని, అలా జరగకుండా ముందస్తుగానే చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు అధికంగా ఉన్నాయని, అందరూ జాగ్రత్తగా ఉండాలని తెలిపారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా అధికారులు అప్రమత్తంగా ఉండాలని సూచించారు. ఆమె వెంట స్థానిక తాసిల్దార్ ముల్కనూర్ శ్రీనివాస్, ఆర్ఐ సాంబయ్య, సిబ్బంది తదితరులు ఉన్నారు.

భారీ వర్షం.. మూడు జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్

నవతెలంగాణ-వరంగల్ ప్రాంతీయ ప్రతినిధి

బంగాళాఖాతంలో ఏర్పడిన ఉపరితల ఆవర్తనంతో ఉమ్మడి వరంగల్ జిల్లాలోని వరంగల్, మహబూబాబాద్, జనగామ జిల్లాలకు ఆరెంజ్ అలెర్ట్‌ను వాతావరణ శాఖ ప్రకటించింది. మరో నాలుగురోజుల పాటు భారీ వర్షాలున్నట్లు ప్రకటించడంతో అధికార యంత్రాంగం అప్రమత్తమైంది. హన్మకొండ జిల్లాలో 58.5 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. నడికూడ మండలంలో అత్యధికంగా 8.5 సెంటిమీటర్లు, కమలాపూర్‌లో 8.3, హసన్‌పర్తిలో 7.5, దామెర, ఎల్కతుర్తిలో 7.3, ఆత్మకూరులో 7, శాయంపేటలో 6.6, భీమదేవర పల్లిలో 5.5, ధర్మసాగర్‌లో 3.8, వేలేరులో 3.4, హన్మకొండ 3.2, కాజీపేటలో 3.1 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది. వరంగల్ జిల్లాలో 29.6 మిల్లీమీటర్ల సగటు వర్షపాతం నమోదైంది. జిల్లాలో నల్లబెల్లిలో అత్యధికంగా 6 సెంటి మీటర్లు, దుగ్గొండిలో 5, వరంగల్‌లో 4.6, నర్సంపేటలో 3.6, ఖిలా వరంగల్‌లో 3.4, గీసుగొండలో 3.2, ఖానాపూర్, చెన్నారావుపేటలో 2.3, సంగెంలో 2.2, నెక్కొండలో 1.6, వర్ధన్నపేటలో 1.2, రాయపర్తిలో 1.3, పర్వతగిరిలో 1.3 సెంటిమీటర్ల వర్షపాతం నమోదైంది.



పెరుగుతున్న గోదావరి... అప్రమత్తమైన అధికారులు

నవతెలంగాణ-ఏటూరు నాగారం ఐటిడిఏ

గత కొన్ని రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలకు ఎగువ ప్రాంతాల నుండి వరద పెరగడంతో వాగులు వంకలు పొంగి ప్రవహిస్తున్నాయి. ఆయా రాష్ట్రాల నుండి నదుల నుండి వచ్చే వరద గోదావరిలో కలవడంతో గోదావరి క్రమేనా పెరుగుతోంది. ముఖ్యంగా కాళేశ్వరం,తుపాకుల గూడెం వద్ద వరద భారీగా చేరడంతో అధికారులు గేట్లను ఎత్తివేశారు. దీంతో భారీగా వరద నీరు గోదావరిలో చేరుతుంది. ఏటూరునాగారం మండలంలోని రామన్నగూడెం పుష్కర ఘాట్ వద్ద గోదావరి ఉధృతి గంట గంటకు పెరుగుతోంది. మంగళవారం సాయంత్రం నాటికి



వరద నీరు 9.910 మీటర్లకు చేరుకొని ప్రవహి స్తోంది. ఐటీడీఏ పీఓ అంకిత్, ఏఎస్పీ సంకీర్తలతో పాటు ఆయా శాఖల అధికారులు గోదావరి ప్రమాదం పై అంచనా వేస్తూ లోతట్టు ప్రాంతాల వారిని అప్రమత్తం చేస్తున్నారు. కాగా ఇప్పటికే కొన్ని ప్రదేశాల్లో అధికార యంత్రాంగం గజ ఈతగాళ్లను ఏర్పాటు చేయించి లోతట్టు ప్రాంతాల వారికి ఎలాంటి ఆపద రాకుండా రక్షణ కల్పించారు. గోదావరి వరద ఇదే తీరుగా పెరిగితే మొదటి ప్రమాద హెచ్చరికను 14.830, రెండవప్రమాద హెచ్చరికను 15.830వ, మూడవప్రమాద హెచ్చరికను 17.360 అధికారులు జారీ చేయ నున్నారు. కాగా మరో మూడు రోజుల పాటు వర్షాలు బాగా కురిసే ప్రమాదం ఉందని అధికారులు హెచ్చరికలు చేశారు.

ఎమ్మెల్యే ఇళ్లు, మంత్రి క్యాంప్ కార్యాలయం ఎదుట

జీపీ కార్మికుల నిరసన

నవతెలంగాణ-జనగామ

తమ సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యంగా వ్యవహరిస్తుందని ఆగ్రహించిన గ్రామపంచాయతీ కార్మిక ఉద్యోగులు మంగళవారం జిల్లా కేంద్రంలోని స్థానిక ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి ఇంటిని ముట్టడించారు. అంతకు ముందు స్థానిక నెహ్రూ పార్కు నుండి అంబేద్కర్ చౌరస్తా మీదుగా ఎమ్మెల్యే ముత్తిరెడ్డి ఇంటి వరకు కార్మికులు పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. కురు స్తున్న భారీ వర్షాన్ని లెక్కచేయకుండా కార్మికులు పాటలు పాడుతూ నినాదాలు చేస్తూ పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు. ఎమ్మెల్యే ఇంటి ప్రధాన గేటు ను జీపీ కార్మికులు ముట్టడించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు చుంచు విజయేందర్ మాట్లాడుతూ గ్రామపం చాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. వెంటనే సమస్యలను పరిష్కరించాలని, లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన చేపడుతామని హెచ్చరించారు.





జీపీ సిబ్బంది డిమాండ్లు పరిష్కరించాలి

తొర్రూరు : గ్రామపంచాయతీ ఉద్యోగుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే ఉద్యోగ జేఏసీతో చర్చలు జరిపి వారి న్యాయమైన డిమాం డ్లను పరిష్కరించాలని భారత కార్మిక సంఘాల సమాఖ్య మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు కొత్తపెల్లి రవి అన్నారు. మంగళవారం గ్రామపంచాయతీ కార్మిక జేఏసీ పిలుపులో భాగంగా మున్సిపల్ పరిధిలోని మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు క్యాంపు కార్యాలయం ముందు ధర్నా చేసి నిరసన తెలిపారు. అనంతరం పలుడిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సంద ర్భంగా ఆయన మాట్లాడుతూ గత 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా తమ సమస్యల పరిష్కారం కోసం జీపీ సిబ్బంది సమ్మె చేస్తుంటే రాష్ట్ర ప్రభుత్వం పట్టిం చుకోవడంలేదని ఆవేదన వ్యక్తం చేశారు. మల్టీపర్పస్ పని విధానం ఎత్తివేయాలని, పిఎఫ్, ఈఎస్ఐ సౌకర్యం కల్పిస్తూ జీవో 60 ప్రకారం వేతనాలు పెంచాలని డిమాండ్ చేశారు. పారిశుధ్య కార్మికు లను దేవుళ్ళతో పోల్చే కేసిఆర్ పూజారులకు 5000 వేతనం పెంచి పంచాయతీ కార్మికులకు కేవలం 1000 రూపాయలు పెంచడం భావ్యమా అని ప్ర శ్నించారు. సిబ్బంది దశల వారి పోరాటాలను విజ యవంతం చేయాలని పిలుపునిచ్చారు. ప్రభు త్వం స్పందించకపోతే పోరాటాలు తీవ్రతరం చేస్తామని అన్నారు. అనంతరం యూనియన్ జిల్లా అధ్యక్షులు పాడియ బీకు, మండల అధ్యక్షులు గుండాల సోమ నరసయ్య మాట్లాడుతూ నేడు జిపి సిబ్బంది బిక్షాటన కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని తెలిపారు. తంగళ్ళపల్లి యాకయ్య, కాగు రాజు, గూడెల్లి మహేష్, నకిరేకంటి మధు, తండలింగమూర్తి, లేగల రామిరెడ్డి, శ్రీను, అజీమ్, వెంకన్న, నాగమ్మ, మంగమ్మ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ
ములుగు, భూపాలపల్లి
బుధవారం 19 జులై 2023

రాష్ట్రస్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక



నవతెలంగాణ-గణపురం

మండలంలోని అప్పయ్య పల్లి ప్రాథమిక పాఠశాలలో నాలుగవ తరగతి చదువుతున్న దుర్గం చందన రాష్ట్ర స్థాయి క్రీడా పాఠశాలకు ఎంపిక అయినట్లు మండల విద్యాశాఖ అధికారి సురేందర్ తెలిపారు. తెలంగాణ రాష్ట్రంలోని హకీంపేట అదిలాబాద్ కరీంనగర్ క్రీడా పాఠశాలకు ఎంపిక కాగా జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ స్టేడియంలో ఈ ఎంపిక జరిగినట్లు ఆయన తెలిపారు. అప్పయ్యపల్లి గ్రామానికి చెందిన ఈ ఆణిముత్యాన్ని సర్పంచ్ ఐలోని శశిరేఖ రామచంద్రారెడ్డి. ప్రధానోపాధ్యాయులు ముద్దమల్ల వెంకటస్వామి. సుధా. ఎస్ఎంఎస్ చైర్మన్ కుమారస్వామి.లు అభినందించారు.

నేతాజీ నగర్‌లో సీత్లా పండుగ వేడుకలు



నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పస్రా పంచాయతీ పరిధి నేతాజీ నగర్ గ్రామంలో మంగళవారం సీత్లా పండుగ వేడుకలను ఘనంగా నిర్వహించుకున్నారు. వర్షాలు సమద్ధిగా కురవాలని, పాడిపంటలు సుభిక్షంగా ఉండాలని, పశువులు జీవాలు మనుషులు అంటువ్యాధులు ప్రబలకుండా ఆరోగ్యంగా ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామ కుల పెద్ద నాయక్ మూడు సుగుణ నాయక్, వార్డు సభ్యురాలు అన్నపూర్ణ పున్నమి చందర్, కుర్ర శ్రీను, మూడు మగ్గితియా, కుర్ర రమేష్, పులి సింగ్ మహిళలు,తదితరులు పాల్గొన్నారు.



విద్యారంగ సమస్యలు పరిష్కరించాలి

ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్‌కుమార్

నవతెలంగాణ-భూపాలపల్లి టౌన్

విద్యా రంగంలో నెలకొన్న సమస్యలను పరిష్కరించాలని, ప్రధానంగా జిల్లా కేంద్రంలో కొనసాగుతున్న కాలేజి హాస్టల్స్ లకు సంబంధించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని, ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి కుమ్మరి రాజ్ కుమార్ కోరారు. మంగళవారం భూపాలపల్లి తహసిల్దార్ ఎండి ఇక్బాల్ కు వినతిపత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భూపాలపల్లి మండలంలో ఉన్నటువంటి ప్రభుత్వ స్కూళ్లలో కనీస మౌలిక సదుపాయాలు లేక విద్యార్థులు తీవ్రమైన ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. కస్తూర్బా హాస్టల్ లో అనేకమైన తీవ్ర ఇబ్బందులు ఉన్నప్పటికీ సంబంధించిన అధికారులు పట్టించుకోకపోవడం సరైనది కాదన్నారు. భూపాలపల్లి జిల్లా కేంద్రంలో ఉన్నటువంటి కాలేజ్ హాస్టల్స్ కు సంబంధించి సొంత భవనాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షుడు చెన్నూరు రాజు, హాస్టల్ కమిటీ సభ్యులు విజయ్, శేఖర్ పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవపూర్ మండలంలోని ప్రభుత్వ సంక్షేమ హాస్టల్లో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని తాసిల్దార్‌కు ఎస్ఎఫ్ఐ నేతలు వినతిపత్రం ఇచ్చారు. మండలంలోని కేజీబీవీ హాస్టల్లో గ్రౌండ్ సౌకర్యం అలాగే సీసీ కెమెరాలు తక్షణమే ఏర్పాటు చేయాలని డిమాండ్ చేయడం జరిగింది. ఈ సందర్భంగా మండ్ అధ్యక్షులు గోమాస నరేష్ మాట్లాడారు. సమస్యలు వెంటనే పరిష్కరించాలని కోరారు. ప్రభుత్వ స్కూల్లో మౌలిక సదుపాయాలు కల్పించాలని కోరారు. మండల నాయకులు గుర్రం సాగర్ తదితరులు పాల్గొన్నారు.

22న పెన్షన్ రథయాత్ర

నవతెలంగాణ-ములుగు

22న ములుగు జిల్లా కేంద్రంలో జరిగే పెన్షన్ సాధన సంకల్ప రథ యాత్రకు తమ మద్దతు ఉంటుందని ఎస్టీయు జిల్లా అధ్యక్షులు ఏళ్ల మధుసూదన్, ఎస్సిఎస్టియు జిల్లా అధ్యక్షులు జనగాం బాబురావు తెలిపారు. సిపిఎస్ రద్దు ధ్యేయంగా ఓపిఎస్ సాధన లక్ష్యంగా టీఎస్ సిపిఎస్ఈయు అధ్యక్షులు స్థిత ప్రజ్ఞ ఆధ్వర్యంలో 33 జిల్లాల మీదుగా సాగుతున్న పెన్షన్ సాధన సంకల్ప రథయాత్రకు ప్రతి ఒక్క సిపిఎస్ ఉద్యోగి సంఘాలకు అతీతంగా పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా మద్దతు తెలిపిన ప్రతి ఒక్క యూనియన్ కి సిపిఎస్ ఉద్యోగుల సంఘం ములుగు జిల్లా అధ్యక్షులు అన్నవరం రవి కాంత్ ప్రధాన కార్యదర్శి మంకిడి రవి కతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్టియు ప్రధాన కార్యదర్శి శిరుప సతీష్, టిఎస్సీపిఎస్ఈయు జిల్లా ఉపాధ్యక్షులు వినీత్, దిలీప్ శ్రీనివాస్, రమేష్, డీఈఓ కార్యాలయ ఉద్యోగులు శ్రీనివాస్, తిరుపతి, రమేష్, రవీందర్, సుమన్, పాడ్య కుమార్,పాల్గొన్నారు.



ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు నాయకుడు

దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ భూస్థాపితమే...

జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్

నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ రైతు నాయకుడని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు రేవంత్ రెడ్డికి రైతుల గురించి ఏం తెలుసు చెప్పాలని రానున్న రోజుల్లో దేశంలో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ ఇక భూ స్థాపితమేనని జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ బుర్ర రమేష్ అన్నారు. మంగళవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ తెలంగాణ రైతాంగానికి మూడు గంటల ఉచిత విద్యుత్ చాలని తెలంగాణ రైతాంగాన్ని అయోమయానికి గురి చేస్తురైతుల మనోధైర్యాన్ని దెబ్బతీస్తున్న టీపీసీసీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి హేయ్ వ్యాఖ్యలు సరికాదన్నారు. కాంగ్రెస్ పార్టీ ఇచ్చె 3గంటల కరెంట్ వద్దు కేసీఆర్ ఇచ్చే మూడు పంటలు కావాలని రైతులు కోరుతున్నారన్నారు. రేవంత్ రెడ్డి ఒక పెయింటర్ అతనికి రైతుల గురించి ఏం తెలుసని ఒక ఎకరానికి ఎన్ని గంటలు కరెంట్ కావాలో అవగాహన లేకుండా ఇష్టం వచ్చినట్టు మాట్లాడుతున్నాడని ఎద్దేవా చేశారు. మన రాష్ట్రంలో ఉన్న కాంగ్రెస్ చంద్రబాబు కాంగ్రెస్ అని.. రేవంత్ రెడ్డి చంద్ర బాబు రిమోట్ అన్నారు. చంద్రబాబు ముఖ్యమంత్రిగా ఉన్న సందర్భంలో కరెంటు చార్జీలు తగ్గించాలని నిరసన తెలుపుతున్న రైతులనూ పొట్టను పెట్టుకున్న రోజులు మళ్లీ తీసుకొని రావడానికి గతంలో కాంగ్రెస్ ప్రభుత్వంలో అరకొర కరెంటు ఇచ్చి రైతులను పాముకాటు కు తెలుకాటుకు విద్యుత్ షాక్ తో బలి అయిన రోజులు మళ్ళీ రావాలనీ రేవంత్ రెడ్డి చూస్తున్నారని తెలిపారు.. ప్రపంచంలోనే అతి పెద్ద ప్రాజెక్టు కాళేశ్వరం పూర్తి చేసి అనేక సాగునీటి ప్రాజెక్టులు పూర్తి చేసి ఈ తెలంగాణలో గ్రౌండ్ వాటర్ లెవెల్ పెంచి, సాగు విస్తీర్ణం పెంచారని వివరించారు. రైతులకు 24 గంటల కరెంటు, రైతుబంధు, రైతు బీమా అనేక రైతు సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి ఎమ్మెల్సీగా, ఎమ్మెల్యేగా, ప్రభుత్వ చీఫ్ విప్, మళ్ళీ ఎమ్మెల్యేగా ఈ ప్రాంతంలో దేవాదుల, మొరంచపల్లి,చలివాగులపై చెక్ డ్యాములు ప్రాజెక్టులు కట్టించారని అన్నారు. కరెంటు కోసం ఒక పెద్ద కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్టు తీసుకొని వచ్చిన ఘనత గండ్ర వెంకట రమణారెడ్డి కే దక్కుతుందన్నారు. కాంగ్రెస్ నాయకులు ఎన్ని డ్రామాలు, వాగ్దానాలను చేసిన ప్రజలు,రైతులు నమ్మరని అన్నారు. మూడో సారి కేసీఆర్ నాయకత్వంకు మద్దతు తెలుపుతున్నారని అన్నారు. భూపాలపల్లి నియోజకవర్గంలో గండ్ర వెంకటరమణారెడ్డికి మద్దతు గా నిలుస్తున్నారని తెలిపారు. రాష్ట్రంలో కేసీఆర్ భూపాలపల్లి లో గండ్ర వెంకటరమణారెడ్డిని గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అర్బన్ యూత్ అధ్యక్షులు బుర్ర రాజు గౌడ్, బిఆర్ఎస్ జిల్లా సీనియర్ నాయకులు కోల రాజమల్లు, గండ్ర యువసేన జిల్లా నాయకులు శ్రీకాంత్ పటేల్, దేవర ముత్తు, గమళ్ళ ప్రేమ్,జగన్, మరియు యూత్ నాయకులు కోల సాయిరాం గౌడ్, బైరి సతీష్, మహేష్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పండ్ల తోటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకం

జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి



పండ్ల తోటల సాగుకు ప్రభుత్వ ప్రోత్సాహకం అందిస్తుందని, జూలై 31 నాటికి జిల్లాలో 713 ఎకరాల్లో పండ్ల తోటల సాగుకు రైతులను గుర్తించాలని జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా అన్నారు. మంగళవారం ఇల్లెందు క్లబ్ హౌస్ లో పండ్ల తోటలో సాగుకు తీసుకోవాల్సిన చర్యల పై జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా వ్యవసాయ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించారు. పండ్ల తోటల సాగుకు సంబంధించి ఉపాధి హామీ పథకం కింద ఉద్యానవన శాఖతో కలిపి చేపట్టే చర్యలను వివరిస్తూ రూపొందించిన పవర్ పాయింట్ ప్రజెంటేషన్‌ను అధికారులు ప్రదర్శించారు. జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా మాట్లాడుతూ భూపాలపల్లి జిల్లాలో 713 ఎకరాలలో పండ్ల తోటల సాగు లక్ష్యాన్ని నిర్దేశించినట్టు తెలిపారు. 5 ఎకరాల లోపు భూమి, ఉపాధి హామీ పథకం జాబ్ కార్డు ఉన్న ఎస్సీ, ఎస్టీ, సన్న, చిన్న కారు రైతులను లబ్ధిదారులుగా ఎంపిక చేయడానికి అర్హులని అన్నారు. వీరికి సబ్సిడీ పై డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించడంతో పాటు పండ్ల తోటల పెంపకానికి అవసరమైన పెట్టుబడిని ప్రభుత్వం సమకూరుస్తుందని అన్నారు. ఉద్యానవన శాఖ పంటల కింద భూపాలపల్లి జిల్లాలో ఇప్పటివరకు 559 మంది రైతులు 959 ఎకరాలలో వివిధ రకాల పంటలు సాగు చేస్తున్నారని అన్నారు. భూపాలపల్లి జిల్లాలో పండ్ల తోటల సాగు కింద మామిడి, నిమ్మ, నారింజ ,జామ, సీతాఫలం సపోటా, మునగ,డ్రాగన్, దానిమ్మ, కొబ్బరి ప్లాంటేషన్ కింద 713 ఎకరాలు ఎంపిక చేయాల్సి ఉంటుందని పేర్కొన్నారు. సంప్రదాయ పంటలతో రైతుల నష్టపోతున్న నేపథ్యంలో వాటి పరిష్కారంగా ఉద్యాన పంటలను సాగు చేయాలని అన్నారు. దీనిపై జిల్లాలో రైతులకు విస్తృతంగా ప్రచారం చేసి లబ్ధిదారులను జూలై 31 వరకు ఎంపిక చేయాలని సూచించారు. పండ్ల తోటలో సాగు కింద ఎంపికైన రైతులకు సబ్సిడీపై డ్రిప్ ఇరిగేషన్ సౌకర్యం కల్పించాలన్నారు. ఎస్సీ ఎస్టీ రైతులకు 100శాతం, చిన్న సన్న కారు రైతులకు 90శాతం సబ్సిడీతో డ్రిప్ సౌకర్యాన్ని ప్రభుత్వం కల్పిస్తుందని, జులై చివరినాటికి ఎంపిక చేసిన లబ్ధిదారులకు ఆగస్టు నెలాఖరు వరకు డ్రిప్ ఇరిగేషన్ పనులు పూర్తిచేసి, ఉపాధి హామీ పథకం కింద గుంతలు తవ్వి పండ్ల మొక్కలు నాటడం జరుగుతుందని అన్నారు. పండ్ల తోటల సాగు కింద బతికిన ప్రతి మొక్కకు 3 సంవత్సరాల పాటు నెలకు 10 రూపాయల చొప్పున వాచ్ అండ్ వార్డ్ చెల్లిస్తారన్నారు. ఉపాధి హామీ పథకం కింద గుంతలు తీయడం మొక్కలు నాటడం జరుగుతుందని లబ్ధిదారుడికి మట్టి నమూనా చార్జీలు చెల్లిస్తామని, మొక్కల ఎరువులకు మూడు సంవత్సరాల పాటు ప్రతి చెట్టుకు సంవత్సరానికి 50 రూపాయలు చెల్లించడం జరుగుతుందని అన్నారు. ప్రతి ఒక్కరికి ఘరిష్టంగా ఐదు ఎకరాల వరకు మాత్రం పథకం అమలవుతుందని, వ్యవసాయ శాఖ అధికారులు, ఉద్యానవన శాఖ అధికారులు ఉపాధి హామీ సిబ్బంది సంయుక్తంగా లబ్ధిదారులను ఎంపిక చేయాలని, లబ్ధిదారుల జాబితా ఎంపిక చేసిన తరువాత ఆగస్టు 15 లోపు పండ్ల తోటల సాగుకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ తెలిపారు. రైతులు అవసరమైన పండ్ల మొక్కలను రిజిస్ట్రేషన్ పొందిన ప్రైవేట్ నర్సరీలు, డిపార్ట్మెంట్ నర్సరీల నుంచి కొనుగోలు చేయవచ్చని, పండ్ల మొక్కల కు సబ్సిడీ అమౌంట్ రైతులకు బిల్లు సమర్పించిన వెంటనే అందించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన శాఖ అధికారి సంజీవరావు, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయభాస్కర్ డి ఆర్ డి ఓ పురుషోత్తం జిల్లా పరిషత్ సీఈవో విజయలక్ష్మి డిపిఓ ఆశాలత వ్యవసాయ శాఖ అధికారులు ఎంపీడీవోలు సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఎన్నికల నియమావళిపై పూర్తిస్థాయి అవగాహన కలిగి ఉండాలి

నవతెలంగాణ-భూపాలపల్లి



ఎన్నికల నియమావళి పై పూర్తి స్థాయిలో అవగాహన కలిగి ఉండాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. మంగళవారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ సమావేశ మందిరంలో సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులకు, మాస్టర్ ట్రైనర్లు పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఆరోగ్యవంతమైన, తప్పులు లేని ఓటర్ల జాబితా తయారు చేయాలని, చట్టపరిధిలో ఎన్నికల కమీషన్ ఆధ్వర్యంలో ప్రభుత్వ యంత్రాంగం పనిచేస్తుందని, ఎన్నికల నియమావళి ననుసరించి విధులు నిర్వహించాల్సి ఉంటుందన్నారు. జిల్లాలో 18 ఏళ్లు నిండిన వారందరి పేర్లను ఎటు వంటి పొర పాట్లు జరుగకుండా ఓటరు జాబితాలో ఓటరుగా నమోదు చేయాలని, బూత్‌స్థాయి అధికారులు వారి పరిధిలోని ఇంటింటికి వెళ్లి కుటుంబ సభ్యుల వివరాలు సేకరించాలని అన్నారు. ఓటరుగా నమోదు, మార్పులు-చేర్పులు, తొలగింపులకు సంబంధించిన సమాచారంతో పాటు అందుకు అవసరమైన సమాచారం సేకరించి నిర్ణీత ఫారాల ద్వారా పనులు పూర్తి చేయాలని అన్నారు. ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు జిల్లాలోని బూతు స్థాయి అధికారులకు ఆయా సహాయ ఎన్నికల అధికారి ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఓటరు జాబితా నుండి పేరును తొలగించే సమయంలో తొలగింపుకు కారణాలను స్పష్టంగా నమోదు చేయాలని అన్నారు. జిల్లాలో 18, 19 ఏళ్ళ వయస్సు కలిగిన యువత పేర్లు ఓటరు జాబితాలో నమోదు చేయడంలో కొంత వ్యత్యాసం ఉన్నట్లు గమనించడం జరిగిందని, అలాగే 80 సంవత్సరాలకు పైబడి ఉన్న వారి పేర్ల తొలగింపునకు సమాచారాన్ని సేకరించాలని అన్నారు. ఒక ఫారంలో నమోదు చేయాల్సిన వివరాలు మరో ఫారంలో నమోదు చేయడం వలన తొలగింపునకు కారణం అవుతున్నాయని, నిర్దిష్ట ఫారాలలో పూర్తీ సమాచారాన్ని నమోదు చేయాలని అన్నారు. గత జనవరి 5న ఫైనల్ ఎలక్టోరల్ సిద్ధం చేయడం జరిగిందని, త్వరలో జరుగనున్న ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల కమీషన్ ఆదేశాల మేరకు రెండవ ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని చేపట్టడం జరుతున్నదని అన్నారు. అక్టోబర్ 1, 2023 నాటికి 18 ఏళ్లు నిండిన ప్రతీ ఒక్కరి పేరు ఓటరుగా నమోదు చేయాల్సి ఉందని అన్నారు. ట్రాన్స్ జెండర్ల సమాచారాన్ని సేకరించి వారికి ఓటు హక్కు కల్పించాల్సిన బాధ్యత ఆయా బూత్‌స్థాయి అధికారులకు ఉందన్నారు. దివ్యాంగుల ఓటర్ల పేరును నమోదు చేసి ఫ్లాగ్ చేయాలని అన్నారు. జెండర్, ఈపి. రేషియోలను పరిశీలించాలని సూచించారు. ఈ సమావేశంలో భూపాలపల్లి ఆర్‌డిఓ. శ్రీనివాస్, మాస్టర్ ట్రైనర్లు రామారావు, శంకర్ సహాయ ఎన్నికల రిటర్నింగ్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



వరదలపై అధికారుల సమీక్ష

నవతెలంగాణ-మంగపేట

రెండు రోజులుగా కురుస్తున్న భారీ వర్షాలతో అత్యధిక వర్షపాతం నమోదుపై మండల ప్రత్యేక అధికారి తుల రవి, ఇంచార్జ్ ఎంపీడీఓ పి.శ్రీనివాస్, ఎస్సై తహెర్ బాబాల ఆధ్వర్యంలో మంగళవారం మండల పరిషత్ కార్యాలయంలో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలంలో అత్యధిక వర్షపాతం నమోదుతో గోదావరికి వరద ముంపు ఉన్నందున మండలంలోని లోతట్టు ప్రాంతాలలో ప్రజలను అప్రమత్తం చేయాలని అన్నారు. వరదల కారణంగా ఎలాంటి ప్రాణ నష్టం వాటిల్లకుండా అధికారులు ముందు జాగ్రత్తలు చేపట్టాలని ఆదేశించారు. 25 గ్రామపంచాయతీలలో పంచాయతీ కార్యదర్శులు పారిశుధ్య నిర్వహణ దోమల నివారణ కార్యక్రమాలు చేపట్టాలని ఆదేశాలు జారీ చేశారు. కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు, గ్రామపంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎన్ఆర్ఈజీఎస్ సిబ్బంది పాల్గొన్నారు.



ముంపు ప్రాంత ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

ముందస్తు హెచ్చరికలు జారీ చేసిన పోలీసులు

నవతెలంగాణ-వాజేడు

తెలంగాణ లో రానున్న నాలుగు లేదా ఐదు రోజులో భారి నుండి అతి భారీ వర్షాలు కురిసే అవకాశం వుంది, గోదావరి పరివాహక ప్రాంతం పూర్తిగా గోదావరి ముంపు కు గురి అయ్యే అవకాశం ఉన్నందున ప్రజలు ముందస్తు జాగ్రత్త తీసుకోవాలని వాజేడు ఎస్సై ఆర్ అశోక్ కోరారు. వరదల సమయంలో అత్యవసరం అయితే తప్ప ఎట్టి పరిస్థితులలోనూ ఇంట్లో నుంచి బయటకు రాకూడదని, విద్యుత్ పరికరాల పట్ల జాగ్రత్తలు పాటించాలని, బ్యాటరీ లైట్లు అందుబాటులో ఉంచుకోవాలని, సీజనల్ వ్యాధులు ప్రభలించి అవకాశం ఉందని, సంబంధిత మందులు సిద్ధంగా పెట్టుకోవాలని విలువైన పత్రాలు జాగ్రత్తగా భద్రపరచుకోవాలని సూచించారు. వరద సమయంలో ప్రభుత్వం నుండి పోలీసులు, రెవిన్యూ శాఖల నుండి వెలువడే హెచ్చరికలు పాటించాలని, జలపాతాల వద్ద పోలీసుల సూచనలు పాటిస్తూ ఆధారాలు లేని పుకారులను నమ్మకూడదని ప్రజలను కోరారు.



అభ్యుదయ కాలనీ ఇళ్లల్లోకి వరద నీరు

నవతెలంగాణ-గోవిందరావుపేట

మండలంలోని పసర పంచాయతీ అభ్యుదయ కాలనీలోకి మంగళవారం ఇళ్లలోకి వరద నీరు వచ్చి చేరింది. గత మూడు రోజులుగా ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తుండడంతో వరదలు ఉధృతి పెరిగింది. కాలనీలో సైడ్ డ్రైన్ వ్యవస్థ సరిగా లేకపోవడం వల్ల వరద నీరు ఇళ్లకి ప్రవేశిస్తుందని కాలనీవాసులు తెలుపుతున్నారు. అసలే వర్షాకాలం వరద నీరు ఇంట్లోకి రావడం వల్ల పాములు కప్పలు విషపురుగులు వస్తున్నాయని ఆందోళన చెందుతున్నారు. అధికారులు స్పందించి వరద నీరు బయటకు వెళ్లే విధంగా చర్యలు చేపట్టాలని కాలనీవాసులు కోరుతున్నారు. 12వ వార్డులో మక్కపల్లి లింగయ్య ఇంటి వద్ద వరద పరిస్థితి విపరీతంగా ఉందని ఇళ్లల్లోకి నీరు రావడం వల్ల ఇల్లు కుంగిపోయి ఆందోళన చెందాల్సి వస్తుం దని తెలుపుతున్నారు. మరో రెండు మూడు రోజులు వర్షాలు ఉంటాయని వాతావరణ శాఖ తెలుపుతున్నందున అధికారులు వెంటనే స్పందించి తమను రక్షించాలని వారు కోరుతున్నారు.



మరో ఐదు రోజులు భారీ వర్షాలు

ఆరెంజ్ అలర్ట్ జారీ

నవతెలంగాణ-మంగపేట

మంగళవారం ఉదయం నుంచి మండలంలోని పలు ప్రాంతాల్లో ఓ మోస్తరు నుండి భారీ వర్షం కురుస్తుండగా రానున్న ఐదు రోజులు కూడా భారీ వర్షాలు కురుస్తాయని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలిపింది. ఈ మేరకు కొన్ని జిల్లాలకు ఎల్లో అలర్ట్, మరికొన్ని జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించింది. ఈ నెల 20 నుంచి 21వ తేదీ వరకు హైదరాబాద్ వాతావరణ శాఖ అధికారులు పలు జిల్లాలకు ఆరెంజ్ అలర్ట్ ప్రకటించారు. 20వ తేదీన ములుగు, జయశంకర్ భూపాలపల్లి జిల్లాల్లో భారీ నుంచి అతి భారీ వర్షాలు కురుస్తాయని పేర్కొంది. కాగా రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు మండలంలోని కమలాపురం, మంగపేట, పొద్మూరు, సినిమాహాల్ వీధి, రమణక్కపేట, రాజుపేట, అకినేపల్లి మల్లారంలలోని లోతట్టు ప్రాంతాల్లో వరదనీరు నిలిచాయి. గోదావరికి వరద పోటు పెరగడంతో రెవిన్యూ, పోలీస్ అధికారులు అప్రమత్తమయ్యారు.



పిఎంఈజిపి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలి

జిల్లా అదనపు కలెక్టర్ వైవి గణేష్

సరెండర్ మావోయిస్టులకు అండగా ఉంటాం

జిల్లా ఓఎస్డి అశోక్ కుమార్

నవతెలంగాణ-ములుగు

ప్రధానమంత్రి ఉపాధి కల్పన (పీఎంఈజీపీ) పథకమును సద్వినియోగం చేసుకోవాలని జిల్లా ఆదోని డాక్టర్ వైవి గణేష్ తెలిపారు.ప్రధానమంత్రి ఉపాధి కల్పన అవగాహన సదస్సును కెవిఐసి, ములుగు జిల్లా పోలీస్ శాఖ వారి సౌజన్యంతో జిల్లా పోలీస్ హెడ్ క్వార్టర్స్ నందు మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఓఎస్డి అశోక్ కుమార్ మాట్లాడుతూ సరెండర్ అయిన మావోయిస్టులు, గుత్తి కోయ మొదలగు వారి కోసం నిర్వహించడం జరుగుతుందని ఈ పథకం యొక్క ముఖ్య ఉద్దేశం స్వయం ఉపాధి కల్పించడం, వ్యాపార వ్యవస్థాపకులకు లక్ష రూపాయల నుండి 50 లక్షల వరకు లోన్లు మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. దానికోసం 5 నుండి 10 రోజుల వరకు శిక్షణా కార్యక్రమంకు హాజరు కావలసి ఉంటుందని. తయారీ రంగానికి రూపాయలు 50 లక్షల వరకు,సేవా రంగానికి 20 లక్షలు బ్యాంకు లోన్ మంజూరు చేయడం జరుగుతుందని అన్నారు. అంతేకాకుండా ఆ యొక్క ప్రాజెక్టు వ్యయం మీద ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు 35 శాతం రాయితీ, ఇతరులకు 25 శాతం రాయితీ ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో సుమారుగా 200 మంది ఔత్సాహికులు పాల్గొన్నారు. ఇతర సందేహాలకై కేవిఐసి జిల్లా నోడల్ ఆఫీసర్ సిహెచ్ రాజేష్ ని 9493262703 ఈ నంబర్ పై సంప్రదించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో ములుగు భూపాలపల్లి ఓఎస్డి అశోక్ కుమార్, అదనపు కలెక్టర్ గణేష్,డీఎస్పీ రవీందర్, కేవిఐసి నోడల్ ఆఫీసర్సి హెచ్ రాజేష్, ఎల్డిఎంటీ రాజ్ కుమార్, జనరల్ మేనేజర్ శ్రీనివాస్, ఆర్ఐ అడ్మిన్ వెంకట నారాయణ , రిజర్వ్ ఇన్స్పెక్టర్ ఆపరేషన్ కిరణ్, రీజినల్ ఆఫీసర్ అశోక్, డిపిఎం సతీష్, మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ కుమారస్వామి పాల్గొన్నారు.



నూతన కలెక్టర్‌ని కలిసిన ఆదివాసీ నాయకపోడ్‌లు

నవతెలంగాణ-ములుగు

నూతనంగా జిల్లా కలెక్టర్గా బాధ్యత స్వీకరించిన ఇలా త్రిపాఠి ని ఆదివాసీ నాయకపోడ్ జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్, గట్టమ్మ పూజరుల కమిటీ అధ్యక్షుడు కొత్త సదయ్య మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు.అనంతరం వారు మాట్లాడుతూ ములుగు జిల్లా కి కలెక్టర్ గా రావడం శుభసంతోషం అని అలాగే ములుగు జిల్లా ని తెలంగాణలో అత్యున్నత స్థానంలో ఉంచాలని కోరుతూ కతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గట్టమ్మ పూజాలు ,ఆకుల మొగిలి ,అరిగెల సమ్మయ్య ,చిర్ర మహేందర్ ,అచ్చ రాజు ఆదివాసీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రభుత్వ డాక్టర్ల అసోసియేషన్ సభ్యులు

నూతనంగా జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన ఇలా త్రిపాఠి ని,ములుగు జిల్లాలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో పనిచేస్తున్న తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ మెడికల్ ఆఫీసర్లు మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ పబ్లిక్ హెల్త్ డాక్టర్స్ అసోసియేషన్ ములుగు జిల్లా ప్రెసిడెంట్ డాక్టర్ కారం నిఖిల్ కుమార్, వైద్యాధికారులు చంద్రకాంత్, పవన్, మధు, రణదీర్, శ్రీకాంత్, ప్రసాద్, రంజిత్, యమున పాల్గొన్నారు.

కలెక్టర్ ఇలా త్రిపాఠిని కలిసిన బీజేపీ నాయకులు

జిల్లా కలెక్టర్ గా నూతన బాధ్యతలు చేపట్టిన ఇలా త్రిపాఠి నీ బిజెపి నాయకులు మంగళవారం మర్యాదపూర్వకంగా కలిసి బోకేనందించారు. బిజెపి మండల అధ్యక్షుడు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో నూతనంగా ములుగు జిల్లా కలెక్టర్ గా బాధ్యత స్వీకరించిన ఇలా త్రిపాఠి ని భారతీయ జనతా పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు చింతలపూడి భాస్కర్ రెడ్డి, ములుగు బిజెపి జిల్లా కమిటీ మర్యాద పూర్వకంగా కలసి శాలువతో సన్మానించారు. అనంతరం మాట్లాడుతూ ములుగు జిల్లా కి కలెక్టర్ గా రావడం శుభ సంతోషం అన్నారు. ములుగు జిల్లా ని తెలంగాణలో అత్యున్నత స్థానంలో ఉంచాలని కోరారు. బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు అజ్మీరా కష్ణవేణి నాయక్ , అసెంబ్లీ కన్వీనర్ సిరికొండ బలరాం బీజేపీ జిల్లా అధికార ప్రదినిధి దొంతిరెడ్డి వాసుదేవ రెడ్డి తెలంగాణా పాలసీ రీసెర్చ్ ఇంచార్జి భూక్య రాజునాయక్ , జిల్లా నాయకుడు భూక్య జోహార్ లాల్ కిషన్ మోర్చా జిల్లా అధ్యక్షుడు జినుకల కష్ణకర్ రావు , యువమోర్చా జిల్లా అధ్యక్షుడు కొత్త సురేందర్ , తదితరులు పాల్గొన్నారు.



డ్రైవింగ్ శిక్షణ వినియోగించుకోవాలి

నవతెలంగాణ-గణపురం

జీఎంఆర్ఎం ట్రస్ట్ అధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్. సొసైటీ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రారెడ్డి, బీఆర్ఎస్ మండల శాఖ అధ్యక్షుడు పోలుసాని లక్ష్మి నరసింహారావు, ఎంపీటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్. ఉప సర్పంచ్ పోతర్ల అశోక్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలో జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన ఉచిత డ్రైవింగ్ శిక్షణ కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి, జిల్లా ఆధ్యక్షురాలు .గండ్ర జ్యోతి, రాష్ట్ర యువజన జీఎంఆర్ఎం ట్రస్ట్ జనరల్ సెక్రటరి .గండ్ర గౌతమ్ రెడ్డి అధ్వర్యంలో గండ్ర మోహన్ రెడ్డి జ్ఞాపకార్థం జీఎంఆర్ఎం ట్రస్ట్ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిక్షణ కేంద్రాన్ని ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు. ఈ శిక్షణ వల్ల ఎందరో నిరుద్యోగులు స్థిరపడతారన్నారు. నిరుద్యోగులు శిక్షణతో పాటు లైసెన్స్ ఇవ్వడంతో వారి కుటుంబాల్లో వెలుగులు నిండుతాయి అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ గ్రామ కమిటీ అధ్యక్షుడు తిరుపతిగౌడ్, నాయకులు నాయకులు సాంబయ్య సోషల్ మీడియా ఇన్‌చార్జి హఫీజ్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికుల బిక్షాటన



నవతెలంగాణ-ఐనవోలు

సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్న సమ్మె చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికులు మంగళవారం బిక్షాటన చేసి ఐనవోలులో నిరసన వ్యక్తం చేశారు. మండల జీపీ జేఏసీ నాయకులు కొత్తూరి యశోబు, గ్రామశాఖ అధ్యక్షులు కొండేటి రవి, జిల్లా ప్రధాన కార్యదర్శి గబ్బెట యాకయ్య ఆధ్వర్యంలో గ్రామంలో జీపీ కార్మికులు బిక్షటన చేస్తూ నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో బొక్కల సుఖేందర్, బొక్కల రంజిత్, బరిగేల మల్లేష్, బొక్కల భాగ్య తదితరులు పాల్గొన్నారు.

20న బహుజన విద్యార్థి గర్జనను జయప్రదం చేయండి



నవతెలంగాణ-నర్సంపేట

ఈనెల 20న వరంగల్‌లో నిర్వహిస్తున్న బహుజన విద్యార్థి గర్జనను జయప్రదం చేయాలని బీఎస్పీ నియోజకవర్గ బాధ్యులు, జిల్లా కార్యదర్శి బుర్రి సాగర్ కోరారు. మంగళవారం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విద్యార్థులను ఉద్దేశించి సాగర్ మాట్లాడుతూ తొమ్మిది సంవత్సరాలుగా గురుకులాల సెక్రటరీగా ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ విశేష కృషి చేసి విద్యార్థులను ఉన్నత స్థితిలో తీర్చిదిద్దాడన్నారు. ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ పాల్గొననున్న ఈ సభకు విద్యార్థులు, యువతీ యువకులు, మేథావులు పెద్ద సంఖ్యలో హాజరై బహుజన రాజ్యమేధ్యేయం నినాదానికి బలం చేకూర్చాలని కోరారు. ఈ సమావేశంలో తనుగుల శ్రీకాంత్ పాల్గొన్నారు.

ప్రజలకోసమే ప్రజానాట్యమండలి ఆట పాట


పీఎన్ఎం రాష్ట్ర నాయకులు సాగర్



నవతెలంగాణ-మట్టెవాడ

ప్రపంచీకరణ నేపథ్యంలో మార్కెట్ సంస్కృతి విస్తరిస్తున్న ఈ సమయంలో ప్రజా కళారూపాలకు ఆదరణ కరువైందని వాపోయారు. ప్రజానాట్యమండలి రాష్ట్ర నాయకులు సాగర్ అన్నారు. వరంగల్ నగరంలోని ఉర్సుగుట్ట వద్దగల సీపీఎం ఆఫీస్‌లో ప్రవీణ్ అధ్యక్షత మహాసభలు సోమవారం నిర్వహించారు. ఈ సభకు ముఖ్య అతిథిగా విచ్చేసిన ఆయన మాట్లాడుతూ ప్రజానాట్యమండలి అదే సందర్భంలో టీవీల్లో వస్తున్న సీరియల్స్ సినిమాల్లో ప్రకటనలు వాటి మార్కెట్ విస్తరణవాదం కోసం మాత్రమే తప్ప ప్రజలను చైతన్యవంతం చేయడం కోసం కాదని, ప్రజలకష్టాలను, బాధలను ఎత్తి చూపి పాలకుల వైఫల్యాలను ఎండగడుతూ నిత్యం ప్రజల కోసం కళారూపాలు తయారు చేస్తూ ప్రజానాట్యమండలి కృషి చేస్తున్నదని ప్రజాకళాకారులుగా మనపై బాధ్యత ఉన్నదని ఆయన మాట్లాడారు. తరువాత ప్రజానాట్యమండలి జిల్లా కార్యదర్శి దుర్గయ్య మాట్లాడుతూ ప్రజానాట్యమండలి స్వాతంత్ర్యంకు పూర్వం నుండి పనిచేస్తున్నదని, అంతరించి పోతున్న జానపద కళారూపాలను కాపాడుకోవడం కూడా మన బాధ్యత అన్నారు. అనంతరం రంగశాయిపేట ఏరియా ప్రజానాట్యమండలి అధ్యక్షులుగా సరిత, కార్యదర్శిగా ప్రవీణ్ ఎన్నిక కాగా 30 మంది కళాకారుల తో కమిటీ ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో పీఎన్ఎం జిల్లా అధ్యక్షుడు అనిల్,రాజేష్‌ఖన్నా,జానీ పాల్గొన్నారు.

రుణమాఫీ చేశాకే బీఆర్ఎస్ నాయకులు ఓట్లు అడగాలి



నవతెలంగాణ-నెక్కొండ

రైతాంగానికి రూ.1లక్ష రుణమాఫీ చేశాకే బీఆర్ఎస్ నాయకులు ప్రజలను ఓట్లు అడగాలని పీసీసీ సభ్యుడు సొంటరెడ్డి రంజిత్‌రెడ్డి అన్నారు. మండల కేంద్రంలోని ఆర్అండ్‌బి అతిథిగృహంలోమండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బక్కి అశోక్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన మండల కాంగ్రెస్ పార్టీ ముఖ్య కార్యకర్తల సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడుతూ రైతులకు లక్ష రూపాయల రుణమాఫీ చేస్తానని చెప్పి మోసం చేసిన కెసిఆర్ రైతులను రుణమాఫీ చేసిన తర్వాతనే బిఆర్ఎస్ నాయకులు రైతులను ఓట్లు అడగాలని డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు రైతుసదస్సు పేరుతో రైతులను ఇంకా దగా చేస్తున్నారన్నారు. రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తా అని చెబుతున్నప్పటికీ 10 గంటలు కూడా నాణ్యమైన విద్యుత్ ఇవ్వకుండా దగా చేస్తున్న టిఆర్ఎస్ నాయకులకు రాబోయే రోజుల్లో రైతులే తగిన గుణపాఠం చెబుతారన్నారు. వచ్చేఇందిరమ్మ ప్రభుత్వంలో గిరిజనులకు పోడు భూముల పట్టాలు, ఇందిరమ్మ ఇళ్లు కట్టుకోవడానికి రూ.5 లక్షల సహాయం, రైతులకు రూ.2 లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు సౌకర్యం, రైతులకు గిట్టుబాటు ధర, ఆడపడుచులకు రూ.500లకే గ్యాస్ సిలిండర్, ఉపాధి హామీ పథకాన్ని వ్యవసాయానికి అనుసంధానం, భూమి ఉన్న రైతుతో పాటు కౌలు రైతుకు ఏడాదికి రూ.15వేలు, ప్రతి ఎకరాకు సాగునీరు, ధరణి పోర్టల్ రద్దు చేసి సరికొత్త రెవెన్యూ వ్యవస్థను ఏర్పాటు చేస్తామని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో కాంగ్రెస్ మండల అధ్యక్షుడు బక్కీ అశోక్, జిల్లా ప్రధాన కార్యదర్శి రావుల హరీష్ రెడ్డి, నెక్కొండ పట్టణ అధ్యక్షుడు పెండ్యాల హరిప్రసాద్, మండల ప్రధాన కార్యదర్శి దూదిమెట్ల మల్లిక్ యాదవ్, నాయకులు గై లక్ష్మణ్, మాజీ ఉపసర్పంచ్ కుసుమ చెన్నకేశవులు, లౌడియా తిరుమల్ నాయక్, మాదాటీ శ్రీనివాస్, రెడ్లవాడ ఎంపిటిసి మాలోత్ రవి, రావుల మైపాల్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

అప్పుల బాధతో రైతు ఆత్మహత్య



నవతెలంగాణ-ఎల్కతుర్తి

అప్పుల బాధతో రైతు క్రిమిసంహారక మందుసేవించి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. వివరాల్లోకి వెళితే మండల కేంద్రానికి చెందిన వ్యక్తి అయితె మల్లయ్య (40) అప్పులబాధతో క్రిమిసంహారక మందుతాగగా చికిత్స పొందుతూ ఎంజీఎంలో సోమవారం సాయంత్రం మృతి చెందా డు. ఇతడికి రెండెకరాల వ్యవసాయ భూమి ఉన్నా. ఇంకా పట్టాకాలేదు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలున్నారు. ఎస్సై రాజ కుమార్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పేర్కొన్నారు.

స్కై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలి


యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోత్ రాజేష్‌నాయక్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నిర్వహిస్తున్న స్కై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని యూఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్‌నాయక్ మండల విద్యాశాఖ అధికారి రామక్రిష్ణను కోరారు. భారత ఐక్య విద్యార్థి ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో హసన్‌పర్తి ఎంఈఓను కలిసి భీమారంలో ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా నడుపుతున్న స్కై స్కూల్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ వినతి పత్రం అందజేశారు. అనంతరం జిల్లా కార్యదర్శి మాలోతు రాజేష్ నాయక్ మాట్లాడుతూ భీమారంలో స్కై స్కూల్ పేరుతో అడ్మిషన్ చేస్తున్నారని ఆపాఠశాలకు ఎలాంటి అనుమతులు లేవని అధికారులు ఎందుకు నిర్లక్ష్యం చేస్తున్నారని ప్రశ్నించారు. అదేవిధంగా తల్లిదండ్రుల దగ్గర వేలాది రూపాయలు వసూలు చేస్తూ వారికి స్కై పేరుతో పర్మిషన్ లేకున్నా కూడా తల్లిదండ్రులను మోసం చేస్తూ డబ్బులు వసూలు చేస్తున్న ఎందుకు జిల్లా యంత్రంగా స్పందించడం లేదని నిలదీసారు. యజమాని పై క్రిమినల్ కేసు నమోదు చేయాలని, సీజ్ చేయాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో జిల్లా విద్యాశాఖ అధికారి కార్యాలయంముందు ఆందోళన చేపడతామని హెచ్చరిం చారు. ఈ సందర్భంగా ఎంఈఓను కలిసి వినతిపత్రం అందజేసిన వారిలో యూఎస్ఎఫ్ఐ హనుమకొండ టౌన్ సెక్రెటరీ హరీష్, రాకేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి : ఎస్ఎఫ్ఐ



నవతెలంగాణ-నర్సంపేట

గ్రామీణ ప్రాంత విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ కోరారు. మంగళవారం ఆర్టీసీ డిపో కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రశాంత్ మాట్లాడుతూ వివిధ గ్రామాలకు చెందిన పాఠశాలలు, కళాశాలల్లో విద్యార్థులు చదువులు కొనసాగించడానికి బస్సు సౌకర్యం లేకుండా పోయిందన్నారు. కొత్తూరు రంగాపురం, దబ్బీర్‌పేట, కీర్య తండా చంద్రయ్యపల్లి రూట్‌లలో బస్సు సర్వీసులను నిలిపివేయడం వల్ల ఈ ప్రాంత విద్యార్థులు కళాశాలలకు రావడం కష్టతరంగా మారిందన్నారు. నిరుపేద కుటుంబాలకు చెందిన విద్యార్థులు చార్జీలకుడబ్బులు లేక కళాశాలకు రాలేక చదువులను అర్ధాంతరంగా వదిలేసి భవిష్యత్‌ను కోల్పోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. డిపో పరిధిలోని అన్ని రూట్‌లలో బస్సు సర్వీసులను కొనసాగించినట్లయితే సాధారణ ప్రయాణికులకు, విద్యార్థులకు బస్సు రవాణ సదుపాయం మెరుగుపడనుందని తెలిపారు. వెంటనే ఆర్టీసీ అధికారులు స్పందించి బస్సులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు శివరాత్రి అనిల్ నాయకులు కాకేష్, కిరణ్, తరుణ్, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ప్రజారోగ్యం పట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలి

హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్



నవతెలంగాణ-హసన్‌పర్తి

ప్రజారోగ్యంపట్ల వైద్యులు అప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. మండల కేంద్రంలోని యూపీహెచ్‌సీలో వైద్యాధికారి డాక్టర్ వాణిశ్రీ ఆధ్వర్యంలో 21మంది పురుషులకు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ సిక్తాపట్నాయక్, జిల్లా వైద్యాధికారి డాక్టర్ సాంబశివరావు, డిప్యూటీ డీఎంహెచ్ఓ డాక్టర్ యాకూబ్‌పాషా యూపీహెచ్‌సీని అకస్మికంగా తనిఖీ చేసి ఆసుపత్రి పరిసరాలను, రోగుల స్థితిగతులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ ఆసుపత్రికి కావాల్సిన అవసరాలను, ఉద్యోగుల పనితీరు ను, రికార్డులను పరిశీలించి సూచనలు చేశారు. కలెక్టర్ వెంట వైద్యులు డాక్టర్ ప్రభుదాస్, డాక్టర్ విజయ్‌కుమార్, డాక్టర్ క్రాంతి కుమార్, డాక్టర్‌వెంకట్, హెల్త్ సూపర్‌వైజర్‌లు లచ్చులు, సీహెచ్ఓ మాధవరెడ్డి,హెల్త్‌అసిస్టెంట్లు సంతోష్ కుమార్, నగేష్, ఉదయ్‌కుమార్,రవి, ప్రసాద్, ల్యాబ్ టెక్నీషియన్ ఉమా దేవి, ఫార్మసిస్టు అజిత, వైద్య సిబ్బంది సునిత,స్వప్నరేణుక, పద్మ, తదితరులున్నారు.

నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలి : జీడబ్ల్యుఎంసీ కమీషనర్



నవతెలంగాణ-వరంగల్

నగర ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, విపత్కర పరిస్థితులు ఏర్పడితే టోల్ ఫ్రీ నెంబర్ 18004251980, మొబైల్‌నెంబర్ 9701999645, వాట్సప్ నెంబర్ 7997100300లో సంప్రదించా లని బల్దియా కమీషనర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రజలను కోరారు. ఈ సందర్భంగా కమీషనర్ మాట్లాడుతూ విపత్తులను ఎదుర్కోవడానికి ముందస్తుగా బల్దియా ప్రధాన కార్యాలయంలో 24/7 సేవలు అందిం చేలా కంట్రోల్ రూమ్‌ను ఇప్పటికే ఏర్పాటు చేసి మూడు షిఫ్టుల్లో విధులు నిర్వహించేలా సిబ్బంది నియ మించడం జరిగిందని, ప్రజలకు ఏలాంటి విపత్కర పరిస్థితులు ఎదురైనా టోల్‌ఫ్రీనెంబర్ 18004 251980, మొబైల్ నెంబర్ 9701999645,వాట్సప్ నెంబర్ 7997100300లో సంప్రదించాలని, బల్దియా వ్యాప్తంగా ఇప్పటికే శిథిలావస్థలో ఉన్న భవనాలను టౌన్ ప్లానింగ్ గుర్తించడం జరిగిందని, సిబ్బంది దృష్టికి రాని శిథిల భవనాలు ఏమైనా ఉంటే అట్టి సమాచారాన్ని పైన సూచించిన నెంబర్ లకు అందజేసి సహకరించాలని కమిషనర్ అన్నారు. క్షేత్రస్థాయి పరిశీలనలో భాగంగా మంగళవారం 49 వ డివిజన్ పరిధి రెవెన్యూ కాలనీలోగల జంక్షన్‌లో పర్యటించి అక్కడ నిర్మించాల్సినరోడ్,డ్రెన్ ప్రాంతాన్ని పరిశీలించిన కమీషనర్ టౌన్ ప్లానింగ్ వారు మార్కింగ్ ఇచ్చిన వెంటనే పనులను ప్రారంభించాలని సూచించారు. కాకతీయ ఫిల్టర్ బెడ్ (కేయుసి)లో క్షేత్రస్థాయిలో పరిశీలించి నీటి సరఫరా తీరును పరిశీలించిన కమీషనర్, మోటార్‌ల పనితీరు గురించి ఏజెన్సీ నిర్వాహకులతో మాట్లాడి నీటి సరఫరాలో ఏర్పడుతున్న అవాంతరాలకు గల కారణాలను అడుగగా వారు మాట్లాడుతూ మోటార్ లు దెబ్బతిన్నపుడు వాటిని బాగు చేయించే క్రమంలో జాప్యం వల్ల నీటి సరఫరా నిలిచిపోతుందని తెలు పగా స్పందించిన కమీషనర్ ప్రత్యామ్నాయంగా మోటార్‌లు సిద్ధంగా ఉంచుకోవాలని, యంత్రాల పని, నిర్వహణ తీరు గురించి బల్దియా వ్యాప్తంగా ఉన్న ఫిల్టర్ బెడ్‌లలో పనిచేస్తున్న ఆపరేటర్‌లకు శిక్షణ ఇవ్వాలని ఈఈని ఆదేశించారు.

ధర్మసాగర్‌లోని నీటి శుద్దీకరణ కేంద్రాన్ని సందర్శించి నిర్వహిస్తున్న రిజిష్టర్‌లను కమీషనర్ పరిశీలించారు.అనంతరం ధర్మసాగర్ చెరువు వద్దకు చేరుకొని రిజర్వాయర్‌లకు నీరు ఏయే ప్రాంతాల నుండి చేరుతుందని అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, ఈఈలు బిఎల్ శ్రీనివాసరావు, సంజయ్ కుమార్, డీఈ లు సంతోష్ బాబు, రవి కుమార్, ఏఈలు అజ్మీరా శ్రీకాంత్, సరిత, రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

కంపెనీలు, స్టోన్ క్రషర్లు వద్దని గ్రామస్తుల ఏకగ్రీవ తీర్మాణం



నవతెలంగాణ-ఆత్మకూర్

స్టోన్ క్రషర్ల యజమానులు పెట్టే బోర్ బ్లాస్టింగ్ దెబ్బలతో గృహాలు దెబ్బతింటున్నాయి...ప్రజలు అనారోగ్యాలకు గురవుతున్నారు కొత్తగా ఏ కంపెనీలు మా గ్రామానికి వద్దని కటాక్షపూర్ ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మంగళవారం సర్పంచ్ మచ్చిక యాదగిరి గౌడ్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన గ్రామసభలో గ్రామస్తులందరూ కొత్తగా కంపెనీలు వద్దు.. ఉన్న స్టోన్‌క్రషర్ల మూసి వేయాలంటూ ఏకగ్రీవ తీర్మానాన్ని చేశారు. రాష్ట్ర సర్పంచ్‌ల ఫోరంనాయకులు మచ్చిక యాదగిరి గౌడ్ మాట్లాడుతూ బోర్ బ్లాస్టింగ్ దెబ్బలతో వెలువడే విష వాయువును పీల్చుకున్న ప్రజలు అనారోగ్య భారీన పడి ఆసుపత్రుల చుట్టూ తిరుగుతున్నారు.

కొత్తగా ఓరుగల్లు బయోపియాల్ కంపెనీ ఏర్పాటు అసలు వద్దేవద్దన్నారు. అధికారులకు కమిషన్ల మీద ఉన్న ప్రేమ ప్రభుత్వ భూములను రక్షించడంలో లేదని ఆయన విమర్శించారు.ప్రభుత్వ భూములను రక్షించాల్సిన బాధ్యత అధికారులపై ఉందని రాష్ట్ర సర్పంచ్ల ఫోరం నాయకుడు మచ్చిక యాదగిరిగౌడ్ అన్నారు.

ఈ సమావేశంలో పంచాయతీ కార్యదర్శి సృజన, ఉపసర్పంచ్ ఓన్నల సాంబయ్య,వార్డు సభ్యులు కుడుతాల రమేష్,బత్తిని భాగ్యం,మరపెల్లి సూర్యకుమారి, ఓన్నల భిక్షపతి,దామరకొండ కవిత,భూక్య అరుణ, గ్రామస్తులు కొమ్మిడీ మోహన్ రెడ్డి, బాసిడి మహేందర్,ఎండీ గపూర్,సిరంశెట్టి సుమన్,రాజు నాయక్,నరేష్,సర్దార్,రాజన్న, శ్రీధర్, వెంకటేష్, కృష్ణమూర్తి గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

రైతులకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలి : ఎమ్మెల్యే సుదర్శన్‌రెడ్డి



నవతెలంగాణ-ఖానాపురం

తెలంగాణ రైతులకు 24 గంటల కరెంటు వద్దని మూడు గంటల కరెంటు ఉంటే సరిపోతుందని రేవంత్ రెడ్డి తెలంగాణ రైతులపై చేసిన అనుచిత వ్యాఖ్యాలకు వెంటనే క్షమాపణ చెప్పాలని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు.ఈ సందర్భంగా అశోక్ నగర్ లో ఏర్పాటు చేసిన నిరసన కార్యక్రమ ర్యాలీలో వారు పాల్గొని టిపిసిసి అధ్యక్షులు రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రైతులను రాబందుల కాల్చుకుతిన్న కాంగ్రెస్ పార్టీ అని విమర్శించారు. రైతులకు మూడు గంటల కరెంట్ చాలంటున్న కాంగ్రెస్ పార్టీనీ తెలంగాణ నుండి తరిమికొట్టాలన్నారు. రానున్న తెలంగాణ ఎన్నికల్లో రైతన్నలు కాంగ్రెస్ పార్టీకి తగిన గుణపాఠం చెబుతారని ఈ సందర్భంగా వారు తెలిపారు. మూడు పంటల బీఆర్ఎస్ కావాలా..? మూడు గంటల కాంగ్రెస్ కావాలా..? తెలంగాణ రైతాంగం తేల్చుకోవాలని విజ్ఞప్తి చేశారు.

పొడు పట్టాల పంపిణీ చేసిన ఎమ్మెల్యే పెద్ది

మండలంలోని అశోక్ నగర్, దబీర్ పేట, చిలకమ్మ నగర్, చిలకమ్మ తండ, కీర్య తండా గ్రామాలలో అర్హులైన పోడు హక్కుదారులకు పోడు పట్టాల పంపిణీ కార్యక్రమాన్ని అశోక్‌నగర్‌లో ప్రారంభించారు. పోడు పట్టాల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి హాజరై చేతుల మీదుగా పట్టాలు పంపిణీ చేశారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ అశోక్ నగర్ క్లస్టర్‌కు గాను 845 మంది లబ్దిదారులకు పోడు పట్టాల పంపిణీ చేస్తున్నామని తెలిపారు. నూతనంగా మెడికల్ కాలేజీకి మంజూరు చేశామని అన్నారు. ప్రజలకు వైద్యం అందుబాటులో ఉండే విధంగా 134 రోగాలకు టెస్టులు చేయించుకోవడానికి నర్సంపేట నియోజకవర్గం లో టెస్ట్ సెంటర్ ప్రారంభించామని తెలిపారు. పాకాలకు గోదావరి నీళ్ల తరలించడానికి సుమారు 360 కోట్ల నిధులు వెచ్చించి అందుబాటులోకి తెచ్చామని అన్నారు. పాకాల నీటిని 20 లక్షల రూపాయలతో ధర్మ రావు పేట శివారు వరకు పంట కాలువల పొడిగించామని ఈ సందర్భంగా వారు తెలిపారు. ఎమ్మెల్యే వెంట డీసీఎంఎస్ చైర్మన్ రామస్వామి నాయక్, ఖానాపురం మండలం ఎంపీపీ వేములపల్లి ప్రకాశరావు, జడ్పిటిసి సభ్యులు బత్తిని స్వప్న శ్రీనివాస్, మండల పార్టీ అధ్యక్షులు మహాలక్ష్మి వెంకట రామ నరసయ్య, రైతు సమన్వయ సమితి బాధ్యతలు, గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, రైతులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం

ఎమ్మెల్యే క్యాంప్ కార్యాయాన్ని జీపీ కార్మికుల ముట్టడి



నవతెలంగాణ-నర్సంపేట

గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలను పరిష్కరించకపోతే సమ్మె ఉధృతం చేయాల్సి వస్తుందని సీఐటీయు జిల్లా నాయకులు హన్మకొండ శ్రీధర్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మిక సంఘాల ఆధ్వర్యంలో ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయాన్ని ముట్టిడించారు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో 40 యేండ్ల నుంచి అతి తక్కువ వేతనాలతో ఉద్యోగ, కార్మికులు పనిచేస్తున్నారన్నారు. గ్రామ పంచాయతీ నిర్వహన, పారిశుధ్యం, మంచినీటి సరఫరా, వీధిదీపాల వంటి పనులను నిత్యం చేస్తున్నారని తెలిపారు. కనీస వేతనం అమలు చేయకపోవడం వల్ల చాలీచాలని వేతనాలతో దుర్భరంగా జీవనం సాగిస్తూ బ్రతుకు వెల్లదీస్తున్నారని ఆందోళనవ వ్యక్తం చేశారు. న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాలని ప్రభుత్వాన్ని అనేక దఫాలుగా కోరిన ప్పటికీ పట్టించుకోకపోవడం శోచనీయమన్నారు. 10నెలలుగా వేతనాలు ఇవ్వకపోతే ఎలా బ్రతుకుతారని ప్రశ్నించారు.

డిమాండ్‌లపై చేపడుతున్న సమ్మెను విచ్చినం చేయడానికి ప్రభుత్వం కుట్ర పన్నుతుందన్నారు. సమస్యను పరిష్కరించకుండా స్పెషల్ డ్రైవ్ పేరిట గ్రామాలలో నాలుగు రోజులుగా కొత్తగా కార్మికులతో పనులు చేయాలని అధికారులను ఆదేశించడం దుర్మార్గమన్నారు. వెంటనే ఈ నిర్ణయాన్ని ఉపసహరించుకొని సమస్యను పరిష్కరించాలని కొత్త వారితో చేపట్టే పనులు అడ్డుకుంటామన్నారు. ఈనెల 20న టెంట్ల వద్ద కుటుంబ సభ్యులతో నిరసన దీక్ష ఈ నెల 21న జిల్లా కలెక్టర్ కార్యాలయం వద్ద ధర్నా, వినతిపత్రం అందజేసే కార్యక్రమం చేపడుతున్నట్లు తెలిపారు. అయినప్పటికీ పరిష్కరించకుంటే రాష్ట్ర జేఏసీ ఆధ్వర్యంలో మంచినీటి సరఫరా నిలుపుదల చేయాల్సి వస్తుందని స్పష్టం చేశారు. తక్షణమే ప్రభుత్వం జేఏసీ నాయకులతో చర్చలుచేపట్టి జివో 51 సవరణ చేసి మల్టీపర్పస్ వర్కర్ విధానాన్ని పూర్తిగా రద్దు చేయాలన్నారు.

పీఆర్‌సీలో నిర్ణయించిన ప్రకారం మినిమమ్ బేసిక్ రూ.19,000 వేతనంగా చెల్లించాలని ఆ లోపు జివో నెంబర్ 60 ప్రకారం స్వీపర్లకు రూ.15600 పంప్ ఆపరేటర్లు, ఎలక్ట్రిషన్, డ్రైవర్, కారోబార్, బిల్ కలెక్టర్లకు రూ.19,500 నిర్ణయించాలని కారోబార్ బిల్ కలెక్టర్లను సహాయ కార్యదర్శిలుగా నియమించాలన్నారు. ఉద్యోగ, కార్మికుడు విధి నిర్వహనలో మరణించినట్లయితే అతని కుటుంబానికి రూ.10 లక్షల నష్టపరిహారం ప్రభుత్వమే చెల్లించాలన్నారు. దహన ఖర్చులకై రూ.30వేలు ఇవ్వాలన్నారు. గుర్తింపు కార్డులు ఇవ్వాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని, ఎనిమిది గంటల పని విధానం అమలు చేయాలని, వారాంతపు సెలవులు, పండుగ సెలవులు, జాతీయ ఆర్జీత సెలవులు అమలు చేయాలన్నారు. కార్మికులపైవేధింపులు, అక్రమ తొలగింపులను నిలిపివేయా లని ఆయన డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికుల యూనియన్ జిల్లా కార్యదర్శి అబ్బాదాసి అశోక్, రైతు సంఘం జిల్లా ఉపాధ్యక్షులు కొరబోయిన కుమారస్వామి, గ్రామ పంచాయితీ కార్మిక నాయకులు జన్ను శ్రీను, పున్నం ఆనంద్, శనిగరం రాజేశ్వర్, ఎండీ.యాకుబ్ పాషా, కాసు యాకయ్య, గాదం రాజలు, గార్లపెల్లి రాజు, భూక్య నరేష్, సీఐటీయు నాయకులు జిల్లా కంది కొండ రాజు, గడ్డమీది బాల కష్ణ తదితర కార్మికులు పాల్గొన్నారు.

స్పష్టమైన ఎలక్టోరోల్‌ను సిద్ధం చేయాలి

వరంగల్ జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య



నవతెలంగాణ-వరంగల్

రానున్న ఎన్నికలను దష్టిలో పెట్టుకొని బీఎల్ఓ లు సమర్థవంతమైన, స్పష్టమైన ఎలక్టోరల్ రోల్‌ను తయారు చేసేవిధంగా ఏఈఆర్ఓలు చూడాలని జిల్లా కలెక్టర్ పీ.ప్రావీణ్య పేర్కొన్నారు. మంగళవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఫోటో ఎలక్టోరోల్స్ 2వ ఎస్ఎస్ఆర్ 2023పై బూత్‌స్థాయి అధికారుల శిక్షణ కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి కలెక్టర్ మాట్లాడుతూ పారదర్శకమైన ఓటరు జాబితా తయారు చేయాలని, ఓటర్ల జాబితాలో మార్పులు చేయడంలో జాగ్రత్త వహించాలని సూచించారు. ఇంటింటి సర్వేద్వారా ఓటర్ల జాబితాను నిర్ధారించాలని, బీఎల్ఓ యాప్‌లో వివరాల నమోదు సక్రమంగా జరిగేలా చూడాలని, పోలింగ్ స్టేషన్లను సందర్శించి అన్ని సౌకర్యాలు ఉన్నాయా చూసుకోవాలని, ఇంకా ఏ వైన అవసరమైతే సమకూర్చాలని తెలిపారు. చనిపోయిన ఓటర్ల విషయంలో ఖచ్చితంగా మరణ ధృవీకరణ పత్రాన్ని పొంది, కుటుంబ సభ్యుల ద్వారా వాకబు చేసిన తరువాతే ఓటరు జాబితా నుండి వివరాలను తొలగించాలన్నారు. 18 ఏళ్లు నిండిన ప్రతిఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, పోలింగ్ కేంద్రం పరిధిలో ఓటరుగా ఉన్న ప్రతి ఒక్కరి ఫోటో, వివరాలు సరిగా ఉండాలన్నారు. రేపటి నుండి నియోజకవర్గ స్థాయిలో రోజుకి 50మంది చొప్పున బీఎల్ఓలకు అలాగే 5 బీఎల్ఓ, సూపర్ వైజర్‌లకు శిక్షణ కార్యక్రమం ఉంటుందన్నారు. ఎన్నికల నోటిఫికేషన్ వచ్చేంత వరకు ప్రజలకు అవగాహన కల్పించే నిమిత్తం జిల్లా స్థాయిలో కలెక్టరేట్‌లో అలాగే నియోజకవర్గ స్థాయిలో ఈవీఎం నమూనప్రదర్శన, అలాగే మొబైల్ వ్యాన్ ఏర్పాటు చేయడం జరుగుతుందన్నారు. బీఎల్ఓ, సూపర్ వైజర్ ల విధుల పై నియోజకవర్గ స్థాయిలో నియమించిన 9 మంది మాస్టర్ ట్రైనర్స్, ఈఆర్ఓ, ఏఆర్ ఈ లకు జిల్లా స్థాయి మాస్టర్ ట్రైనర్‌లు శిక్షణ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ శ్రీవాత్స, ఆర్‌డీఓ మహేందర్‌జీ, ఎలక్షన్ సెక్షన్ సూపరింటెండెంట్ విశ్వనారాయణ, స్టేట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ డీసీఓ, డీఎం,ఓ, ఏఈఆర్ఓలు తహ సీల్దార్ లు, డీ టీ లు పాల్గొన్నారు.

వర్షాకాలం నేపథ్యంలో విధుల్లో నిర్లక్షం తగదు

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

వర్షాకాలం నేపథ్యంలో బల్దియా సిబ్బంది విధుల్లో నిర్లక్షం తగదని బల్దియా మేయర్ గుండు సుధారాణి అన్నారు. వర్షాలు విస్తృతంగా కురుస్తున్న నేపథ్యంలో నాలాల స్థితి గతులను తెలుసుకోవడానికి మేయర్ మంగళ వారం పలు డివిజన్‌లలో క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఈ సందర్భంగా బల్దియా పరిధి 11వ డివిజన్ పోతననగర్ నాలాతో పాటు 22వ డివిజన్ కొత్తవాడ ప్రాంతం ఉప్పరోనిగడ్డ ప్రాంతంలో పర్యటించి పరిశీలించారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాలు భారీ గా కురిసే అవకాశం ఉన్న ప్రస్తుత తరుణంలో నాలాల్లో నీటి ప్రవాహం పెరిగే అవకాశం ఉన్నందున ఎప్పటికప్పుడు డిసిల్టింగ్ ప్రక్రియ చేపట్టాలని, నీరు సాఫీగా వెళ్లిపోయే అవకాశం ఉంటుందని, ప్రస్తుత సమయంలో శానిటేషన్ సంబంధ అంశాల్లో అప్రమత్తంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ బస్వరాజు కుమారస్వామి, సీఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్, ఈఈ రాజయ్య, డీఈ రవి కుమార్, ఏఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికురాలిగా మారిన సర్పంచ్


'నవతెలంగాణ' కథనానికి స్పందన



నవతెలంగాణ -నెక్కొండ రూరల్

నెక్కొండ మండలంలోని ఆయా గ్రామాల్లో కార్మికులు సమ్మె కారణంగా 'పల్లెల్లో పడకేసిన పారిశుధ్యం" అనే కథనం మంగళ వారం నవతెలంగాణలో ప్రచురితమైంది. ఈ కథనానికి స్పందించిన మహబూబ్నాయక్ తండా సర్పంచ్ మాలోతు పూర్ణ స్పందించారు. జీపి కార్మికురాలిగామారి రోడ్ల వెంబడి ఉన్న చెత్తాచెదారంను గ్రామస్తుల సహకారంతో ఎత్తిపోశారు. దీంతో గ్రామస్తులందరూ వర్షంవ్యక్తం చేసి తమ ఇళ్లలోన చెత్తనుతామే పోగుచేసుకుని తొలగించుకుంటామన్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ సిబ్బంది సమ్మెతో గ్రామాల్లో అపరిశుభ్రత నెలకొందని, ప్రభుత్వం జీపి కార్మికుల సమస్యలను పరిష్కరించి ప్రజలకు కలిగే అవాంతరాలను తొలగించాలని కోరారు.

అధిక ధరలకు విక్రయిస్తున్న దుకాణాలపై చర్యలు తీసుకోవాలి



నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

హనుమకొండ బస్టాండ్ ప్రాంగణంలోని ఎమ్మార్పీ రేట్లు మించి అధిక ధరలకు తినుబండారాలు, వాటర్ బాటిల్స్ ను అమ్ముతున్న దుకాణాల యజమానులుపై చర్యలు తీసుకోవాలని కోరుతూ డివైఎఫ్ఐ హనుమకొండ జిల్లా కార్యదర్శి దొగ్గేల తిరుపతి, జిల్లా సహాయ కార్యదర్శి, ఓర్సు చిరంజీవి ఆర్టీసీ ఆర్ఎం కార్యాలయంలోని వరంగల్ రీజినల్ మేనేజర్ జె.శ్రీలతకు వినతిపత్రం అందజేశారు.బస్టాండ్ ప్రాంగణంలో నిర్వహించబడుతున్న షాపులోని తిరుమండారాలు వస్తువులు వాటర్‌బాటిల్స్ ఎంఆర్‌పీ రేట్లకు మించి అమ్మితే కఠిన చర్యలు తీసుకుంటామని, వాటిని ఎమ్మార్పీ రేట్లకే అమ్మాలని ఎండి సజ్జనర్ ఆదేశాలు తయారు చేసినప్పటికీ, షాపుల యజమానులు ఆదేశాలను బేఖాతారు చేస్తూ అధిక రేట్లకు వస్తువులను విక్రయిస్తూ ప్రయాణికులను దోచుకుంటున్నారు, ఎవరైనా ప్రయాణికులు అధిక రేట్లకు ఎందుకు అమ్ముతున్నారు అంటే వారిని దుర్భాషలాడుతూ, బెదిరించడం జరుగుతుంది. గతంలో అనేకసార్లు ఫిర్యాదు చేసినప్పటికీ షాపుల యజమానుల వ్యవహారం మారడం లేదు. ఎమ్మార్పీ రేట్లకు మించి తినుబండారాలు వస్తువులను వాటర్ ను విక్రయిస్తున్న షాపులపై చర్యలు తీసుకోవాలని డివైఎఫ్ఐ నేతలు వినతి పత్రంలో కోరారు.

మంత్రి సబితను కలిసిన కేయూ వీసీ



నవతెలంగాణ-కేయూ క్యాంపస్

బెంగళూర్ నేషనల్ అసెస్మెంట్ అండ్ అక్రిడిషన్ కౌన్సిల్ (న్యాక్) కాకతీయ విశ్వవిద్యాలయానికి ఏప్లస్ గ్రేడింగ్ ప్రకటించిన నైపథ్యంలో వైస్ ఛాన్సలర్ ఆచార్య తాటికొండ రమేష్ మంగళవారం హైదరాబాద్‌లో విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి, విద్యాశాఖ కార్యదర్శి వాకాటి కరుణ, కమీషనర్ ల్యాండ్ అడ్మినిస్ట్రేషన్ నవీన్ మిట్టల్‌లను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛాలు అందచేసారు.

ఎమ్మెల్యే అరూరిపై అగ్రకుల వివక్షత విడనాడాలి

ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు

నవతెలంగాణ-హసన్‌పర్తి

వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అరూరి రమేష్ పై సొంత పార్టీకి చెందిన అగ్రకుల నాయకులచే దుష్ప్రచారం చేయడం, నిందారోపణలు చేయడం సరికాదని ఎస్సీ, ఎస్టీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ సభ్యులు పుట్ట రవి, చుంచు రాజేందర్ ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీలో అంతర్గతంగా విబేధాలుంటే అధిష్టానం దష్టికి తీసుకువెళ్ళి సమస్యను పరిష్కరించుకోవాలే కాని బహిరంగంగా విమర్శలు చేస్తూ దళితుల ఆత్మగౌరవాన్ని దెబ్బ తీసే విధంగా మాట్లడం శోచనియమన్నారు. ఇలాంటి సంఘటనలు పునరావతం అయితే రాష్ట్ర వ్యాప్తంగా దళిత సమాజాన్ని ఐక్యం చేసి ఉద్యమిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ దళిత ఉద్యమనాయకుడు అరెపల్లి పవన్, కాంగ్రెస్ పార్టీ ఎస్సిసెల్ ఉపాధ్యక్షులు సందేల రవిందర్, నాయకులు కాందారి జనార్ధన్, తిక్క సుధాకర్, మేకల కన్ని, మేకలరమ, నరేష్, ప్రసాద్, సురేష్ పాల్గొన్నారు.

ప్రకృతిని పూజించే పండుగ సీత్లా



నవతెలంగాణ-జఫర్‌గఢ్

మండలంలోని సూరారం గ్రామ పంచాయతీ పరిధిలోని చర్లతండాలో మంగళవారం లంబాడీలు సీత్లా భవానీ (దాటుడు) పండుగను లంబాడీల సంస్కృతి, సాంప్రదాయాలకు ప్రతిరూపంగా తండా పెద్దమనిషి, పూజారి బలరాం నాయక్ ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా సీత్లా భవాని (దాటుడు) పండగ జరుపుకున్నామని తెలిపారు. ఈ సందర్భంగా గిరిజన నాయకుడు లకావత్ చిరంజీవి నాయక్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఆషాడ మాసంలో మంగళవారం ఎంచుకొని ఈసీత్లా పండుగను భక్తి శ్రద్దలతో జరుపుకున్నామని,తండా శివారు పొలిమేర వద్ద గిరిజనుల ఆరాధ్య ఏడుగురు దేవతలను ప్రతిష్ఠించి ప్రత్యేక పూజలు మొక్కులు చెల్లించుకున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో తండా పెద్దలు లకావత్ రాములు, బలరాం, దేశ్యా నాయక్, దంజ్యా, జుమ్మిలాల్, బిక్షపతి, యాకుబ్, దాసు, లాలు, శ్రీనివాస్, భాస్కర్, గణేశ్, విజయ్, రవిందర్, సందీప్, రాజా, రవి, మహిళలు, యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

తహసీల్దార్ కార్యాలయంలో దరఖాస్తులు మాయం

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

చిల్పూర్ మండలంలోని తహసీల్దార్ కార్యాలయంలో విద్యార్థుల ఉన్నత చదువుల నిమిత్తం దరఖాస్తు చేసుకున్న ఫారములు మాయమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి సాదం రమేష్ ఆరోపించారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలని చిన్న మండలాలుగా ఏర్పాటు చేస్తే అందులో చిల్పూరు మండలంగా ఏర్పడిందని అన్నారు. కాగా తహసిల్దార్ కార్యాలయంలో ఉద్యోగుల కొరత, నిర్లక్ష్యమో కానీ విద్యార్థుల భవిష్యత్తును ఆసరాగా తీసుకొని ఇబ్బందుల గురిచేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. విద్యార్థులు చెప్పులురిగేలా కార్యాలయం చుట్టూ తిరిగిన ఇచ్చిన దరఖాస్తు ఫారాలను ఎక్కడో పెట్టి కాలయాపన చేస్తూ తిప్పుకుంటున్నారని మండిపడ్డారు. ఈ క్రమంలో సర్టిఫికెట్లు ఇప్పించాలంటే దళారీ వ్యవస్థ దండిగా సాగుతుందని, ఈ విషయమై ఉన్నతాధికారులు చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.



జేఏసీ నాయకుల వినూత్న నిరసన

నవతెలంగాణ-పాలకుర్తి రూరల్

గ్రామపంచాయతీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏసీ రాష్ట్ర కమిటీ పిలుపు మేరకు పాలకుర్తి నియోజకవర్గంలో అన్ని మండలాల గ్రామపంచాయతీ సిబ్బంది పాలకుర్తి చౌరస్తా నుండి మంత్రిగారి క్యాంప్ ఆఫీసు వరకు పెద్దఎత్తున డప్పు చప్పులతో పెద్ద ఎత్తున ర్యాలీగా బయలుదేరి మంత్రి క్యాంప్ కార్యాలయంలో సమీప దూరంలో ఉండగా మంత్రి విషయం తెలుసుకోని వేరే దారిగుంటా దారి మళ్లించి పోవడం జరిగింది. మంత్రికి ఇచ్చే వినతిపత్రాన్ని మంత్రి క్యాంపు ప్రధాన గేటుకు జేఏసీ నేతలతో పాటు గ్రామపంచాయతీ కార్మికులు, వివిధ ప్రజా సంఘాల నాయకులు గేటుకు వినత్పత్రాన్ని కట్టి మంత్రి దృష్టికి పోవడానికి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా పాలకుర్తి చౌరస్తా మీదుగా సాగిన ర్యాలీ ముట్టడి అనంతరం గుడివాడ చౌరస్తా నుండి రాజీవ్ చౌరస్తా వరకు భారీ నిరసన ర్యాలీ జరిగింది. అనంతరం ముగింపుసభకు గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షులు బత్తిని వెంకన్న అధ్యక్షత వహించగా జేఏసీ జిల్లా చైర్మన్ రాజు పాల్గొని మాట్లాడుతూ ఈనెల 21న కలెక్టర్ కార్యాల ఎదుట జరిగే ధర్నాలను జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రజా సంఘాల జిల్లా నాయకులు ఏదునూరిమదార్, చిట్యాల సోమన్న, మాచర్ల సారయ్య సోమసత్యం, బసవ రామచంద్రం, కర్ణాకర్, వెంకట్ రెడ్డి, లక్ష్మి ఉప్పలయ్య లక్ష్మణ్, ఉపేందర్, వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, ఇన్ యాకన్న, ఎస్.వెంకన్న, వీరితో పాటు నియోజకవర్గ మండలాల జీపీ కార్మికులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీ కార్మికులపై వివక్ష తగదు

ఎమ్మెల్యే కార్యాలయం ముట్టడించిన కార్మికులు



నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

గ్రామ పంచాయతీ కార్మికులపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వివక్ష తగదని, సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప జేయాలని పంచాయితీ కార్మికులు ముక్తకంఠంతో నినదించారు. నియోజకవర్గ పరిధిలో అన్నిమండలాల పంచాయితీ కార్మికులు మంగళవారంతో 13వ రోజుకు చేరిన క్రమంలో నియోజక వర్గ కేంద్రంలో భారీ ఎత్తున ర్యాలీ, ప్లకార్డులతో నిరసన ప్రదర్శలు నిర్వహించారు. కాన.. కానరామ... వెట్టి చాకిరి చేయలేదా.. అంటూ నినాదాలు చేస్తూ, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ముట్టడించి, ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా పంచాయితీ కార్మికులు మాట్లాడుతూ గ్రామ పంచాయతీ కార్మికులపై ముఖ్యమంత్రి కేసీఆర్‌కు వివక్ష తగదని, సమస్యలను పరిష్కరించి సమ్మెను విరమింప జేయాలని డిమాండ్ చేశారు. ముఖ్యమంత్రి ఇప్పటికైనా తమ వాగ్దానాలను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి తోట రమేష్, జీపీ కార్మికుల సంఘం గౌరవ అధ్యక్షులు గూడూరి భాస్కర్,మండల అధ్యక్షుడు కందాలోజు రాజు, జగన్నాథం, రాజు, జీడి ఆనందం, రతన్ సింగ్, రాజేష్, సారయ్య, చిరంజీవి, శ్రీనివాస్, బిర్రు బాబు, అనిల్, రాజశేఖర్, బాలనర్సు, వివేక్ సింగ్, సత్యనారాయణ, యాకుబ్, మహేందర్, మేడ కోమల, నెల్లుట్ల రేణుక, లక్ష్మి, రమ, స్వరూప, యాదమ్మ, శోభ, రాణి, రమ, తదితరులు పాల్గొన్నారు.

రాజయ్యా... కాంగ్రెస్ పెట్టిన బిక్షతోనే ఎమ్మెల్యే అయ్యావు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



కాంగ్రెస్ పార్టీ నాయకులను రాళ్లతో కొట్టండని పలుకుతున్న డా రాజయ్యా.. కాంగ్రెస్ పార్టీ బిక్షతోనే ఎమ్మెల్యే రాజయ్య అయ్యావని కాంగ్రెస్ పార్టీ ఉమ్మడి మాజీ ప్రధాన కార్యదర్శి, వరంగల్ పశ్చిమ నియోజక వర్గ ఇంచార్జీ కొలిపాక సతీష్ విమర్శించారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ పార్టీని ప్రజలు బొంద పెట్టడం ఖాయమన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రధాత సోనియా గాంధీ స్వరాష్ట్రాన్ని ఇవ్వకపోతే టిఆర్ఎస్ పార్టీఎక్కడిదని మండిపడ్డారు. నియోజకవర్గంలో ఎమ్మెల్యేగా తాను ప్రజలకు చేసింది ఏమీ లేదన్నారు. ఎస్సీ నియోజకవర్గమైన ఈ ప్రాంతంలో ఎందుకు గెలిపించామా రాజయ్యనని ప్రజలు సిగ్గుపడుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో నియోజకవర్గంలో కాంగ్రెస్ జెండా ఎగరవేయడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో పిఏసిఎస్ చైర్మన్ దూదిపాల నరేందర్ రెడ్డి, సంపత్ రెడ్డి, బీసీ సెల్ జిల్లా కోఆర్డినేటర్ శ్రీనివాస్ గౌడ్, గట్టు యాదగిరి, రామచంద్ర రెడ్డి, సాంబరాజు, తదితరులు పాల్గొన్నారు.

వసతి గృహాల్లోని సమస్యల్ని పరిష్కరించడంలో ...

డిటిడబ్ల్యుఓ విఫలం : ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు ధర్మబిక్షం

నవతెలంగాణ-స్టేషన్‌ఘనపూర్



విద్యార్థుల వసతి గృహాల్లో నెల కొన్న సమస్యల పరిష్కారంలో డిటడబ్ల్యూఓ పూర్తిగా విఫలమైందని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ధర్మ బిక్షం అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని సంక్షేమ వసతి గృహాలను మండల కమిటీ ఆధ్వర్యంలో సందర్శించారు. ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు యాకన్న నాయక్ అధ్యక్షతన సమావేశం నిర్వహించి ఆయన మాట్లాడారు. గిరిజన బాలుర వసతి గృహంలో అనేక ఇబ్బందులు పడుతున్నట్లు విద్యార్థులు తెలిపారన్నారు. హాస్టల్ వార్డెన్ విధుల్లో లేకుండా వ్యక్తిగత పనులపై బయటకు వెళ్లారని,ఫోన్లో మాట్లాడితే నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ కాంట్రాక్టర్‌తో మాట్లాడండి లేదంటే మీరే చేయండని బాధ్యతారహితంగా సమాధానం ఇస్తున్నారని మండిపడ్డారు. మెనూ ప్రకారం భోజనం అందించకుండా వార్డెన్లు, సంక్షేమ అధికారులు కుమ్మక్కై విద్యార్థులను మోసం చేస్తున్నారని, తక్షణమే జిల్లా గిరిజన సంక్షేమ అధికారి ప్రేమలత వార్డెన్ వెంకట్‌లపై శాఖ పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సమస్యలన్నిటి పైన జిల్లా కలెక్టర్‌కు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. ఇప్పటికైనా విద్యార్థులకు మెరుగైన సౌకర్యాలు అందించకపోతే ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో విద్యార్థులతో సంఘటితమై ఆందోళన చేపడుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థి సంఘ నాయకులు వికాస్, గణేష్, వినయ్, అంజలి తదితరులు పాల్గొన్నారు.

విజయ డైరీలో పాలు పొయ్యోద్దని ఏనాడూ అనలేదు

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్



ప్రభుత్వరంగ డైరీ అయిన విజయ డైరీలో పాలు పొయ్యొద్దని యాజమాన్యం ఏనాడూ అనలేదని, పాల ఉత్పత్తి దారులను నేర చరిత్ర కలిగిన వారని అన్నారని చెబుతున్న మాటలను తీవ్రంగా ఖండిస్తున్నామని విజయ డైరీ మేనేజర్ రొండ్ల లింగారెడ్డి అన్నారు. మంగళవారం నియోజక వర్గ కేంద్రంలో బీఎంసీ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఇటీవల 12న జరిగిన సొసైటీ అధ్యక్షులు, పాడి రైతుల సమావేశంలో ఫెడరేషన్ మూడ్‌లో నడిస్తేనే డైరీకి పాలుపోస్తామని తీర్మానించినట్లు మాత్రమే తమ యాజమాన్యం దృష్టిలో ఉందని, పాడిరైతులు నేర చరిత్ర కలిగిన వారు ఉన్నారన్న మాటలతో తమకు ఎలాంటి సంబంధం లేదని, పాడిరైతులకు నొప్పించే తీరులో తామెన్నడూ వ్యవహరించలేదన్నారు. ఇప్పటికైనా విమర్శలకు తావివ్వకుండా విజయ డైరీలో పాలు పోసి, సంస్థ ఉన్నతికి తోడ్పాటు అందించి, పాడి ఉత్పత్తి దారులు ఆర్థికంగా బలోపేతం కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు కోల హన్మంతు రావు, గోనెల రాము, తదితరులు పాల్గొన్నారు.

రేవంత్ రెడ్డి రైతాంగానికి క్షమాపణ చెప్పాలి

కాంగ్రెస్ పార్టీకి రాజకీయ సమాధి తప్పదు - ఎమ్మెల్యేలు రాజయ్య, శంకర్ నాయక్





నవతెలంగాణ-జఫర్‌గఢ్

తెలంగాణ రాష్ట్ర రైతాంగానికి పిసిసి అధ్యక్షులు రేవంత్ రెడ్డి బేషరతుగా క్షమాపణ చెప్పాలని స్టేషన్ ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య డిమాండ్ చేశారు. మండలంలోని కూనూర్ గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన రైతు సమావేశానికి స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే తాటికొండ రాజయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. మూడు గంటల విద్యుత్ కాంగ్రెస్ కావాలా...? మూడు పంటల కేసీఆర్ కావాలా అన్నారు. కెసిఆర్‌ను విమర్శించే స్థాయి రేవంత్ రెడ్డికి లేదన్నారు. ఉచిత విద్యుత్ వద్దన్నవాళ్లకు రైతులు రాజకీయ సమాధి చేస్తారు. రైతుసమావేశంలో మూడు గంటల కరెంటు వద్దు నేడు కేసీఆర్ ఇస్తున్న 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తునే కొనసాగించాలని రైతులతో తీర్మానం చేయించి ఆమోదించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ రడపాక సుదర్శన్, మార్కెట్ చైర్మన్ గుజ్జారి రాజు, సర్పంచ్ ఇల్లందుల కుమార్, సర్పంచ్ యాతనాల మంజుల, రైతుబంధు మండల కోఆర్డినేటర్ కడారి శంకర్, మండల పార్టీ అధ్యక్షుడు పల్లెపాటి జయపాల్ రెడ్డి, నియోజవర్గ కోఆర్డినేటర్ పసునూరి మహేందర్ రెడ్డి, ఇల్లందుల శ్రీనివాస్, మండల ఎంపీటీసీల అధ్యక్షులు శివయ్య, మార్కెట్ డైరెక్టర్ రాజ్ కుమార్, మాజీ మార్కెట్ డైరెక్టర్ ఎడ్ల రాజు, గ్రామ కోఆర్డినేటర్ భూపాల్, రడపాక భాస్కర్, మహిళ మండల అధ్యక్షుడు గోలి కవిత రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

లింగాలఘనపురం : రేవంత్ రెడ్డి రైతాంగానికి బేషరత్‌గా క్షమాపణ చెప్పాలనిఉచిత విద్యుత్ వద్దన్న వాళ్లకు రాజకీయ సమాదేనని ఎమ్మెల్యే డాక్టర్ టి రాజయ్య అన్నారు. మంగళవారం మండలంలోని కుందారం గ్రామంలో రైతు వేదిక రైతుసమావేశం నందు మూడు గంటల కరెంటు వద్దు నేడు కేసీఆర్ ఇస్తున్న 24 గంటల ఉచిత నాణ్యమైన విద్యుత్తునే కొనసాగించాలి అని రైతులతో తీర్మానం చేయించి ఆమోదించారు. ఈసందర్భంగా రాజయ్య మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షులు శ్రీనివాస్, సర్పంచులు, ఎంపీటీసీలు, మార్కెట్ చైర్మన్స్, పిఏసిఎస్ చైర్మన్స్, టెంపుల్‌చైర్మన్స్, నియోజకవర్గ కోఆర్డినేటర్స్, మండల కోఆర్డినేటర్స్, మండల ఇంచార్జ్‌లు, ముఖ్య నాయకులు, జిల్లా రైతుబంధుసమితి సభ్యులు, మండల రైతు బంధు సమితి సభ్యులు, గ్రామరైతు బంధు సమితి కోఆర్డినేటర్స్-సభ్యులు, మహిళ నాయకులు, రైతులు, మహిళ రైతులు, బీఆర్ఎస్ పార్టీ శ్రేణులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : 3 గంటల కరెంటు వద్దని 24 గంటల కరెంటు అని బిఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వం రైతుల పక్షపాతి సీఎం కేసీఆర్ మహబూబాద్ శాసనసభ్యులు శంకర్ నాయక్ అన్నారు. రైతులకు ఉచిత కరెంటుతో అనుచిత వ్యాఖ్యలు చేసిన కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షులు రేవంత్ రెడ్డి వైఖరిని నిరసిస్తూ మంగళవారం ఈనుగుర్తి మండలం కేంద్రంలో రైతు వేదిక భవనంలో రైతులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ టిఆర్ఎస్ అంటేనే రైతు ప్రభుత్వమని తెలుసుకో రైతన్న మూడు గంటల కరెంటు ఇచ్చేకాంగ్రెస్ కావాలా మూడు పంటలకు నీరు అందించిన కెసిఆర్ ప్రభుత్వం కావాలా అని ప్రశ్నించారు.తెలంగాణ ప్రభుత్వం ఒడిలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని అది కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓర్వలేక పోతున్నారని మండిపడ్డారు. మరోసారి రాష్ట్ర రైతన్నలపై కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు రేవంత్ రెడ్డి కారు కూతలు కూస్తే రైతులు ఉరికించి కొడతారని ఎమ్మెల్యే హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ఇనుగుర్తి రైతు కోఆర్డినేటర్ మంగ్య నాయక్, ఇనుగుర్తి సర్పంచ్ దార్ల రామ్మూర్తి, మామిడి శోభన్ గౌడ్, జడ్పిటిసి రావుల శ్రీనాథ్ రెడ్డి, మార్కెట్ చైర్మన్ నీలం సుహాసిని దుర్గేష్,కేసముద్రం పిఏసిఎస్ చైర్మన్ దీకొండ వెంకన్న, ఎంపీటీసీ పింగిలి రజిత శ్రీనివాస్ రెడ్డి, మహేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

నెల్లికుదురు : కెసిఆర్‌తోనే తెలంగాణ రైతాంగం అభివృద్ధి చెందుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భవనత శంకర్‌నాయక్ అన్నారు.మండలంలోని చిన్న నాగారం క్లస్టర్ రైతు వేదికలో సమావేశాన్ని రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్‌తో కలిసి మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత పాలకుల రోజుల్లో కరెంటు ఎప్పుడు వస్తుందో ఎప్పుడు పోతుందో తెలియని పరిస్థితి నెలకొనేదన్నారు. ఇప్పుడు రేవంత్ రెడ్డి మూడు ఎకరాల పారేందుకు మూడు గంటల కరెంటు చాలు అని అనటం సిగ్గుచేటన్నారు. మూడు గంటలకు మూడు ఎకరాలు ఎలా పడతాయని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ శారదా హనుమ నాయక్, గాయపు జయపాల్ రెడ్డి, జెడ్పిటిసి మేకపోతుల శ్రీనివాస్ రెడ్డి, రైతుసమన్వయ బాలాజీ నాయక్, తూర్పు వ్యవసాయ మార్కెట్ వైస్‌చైర్మన్ కసర బోయిన విజయ్ యాదవ్, శ్రీరామగిరి పిఏసిఎస్ చైర్మన్ గుండా వెంకన్న, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ యాసం రమేష్, సర్పంచుల ఫోరం మండలాధ్యక్షుడు భీముడు, ఎంపీటీసీల ఫోరం మండల అధ్యక్షుడు బత్తిని అనిల్ గౌడ్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిక్కు నాయక్, డైరెక్టర్ రవి నాయక్, టిఆర్ఎస్ మండల అధ్యక్షుడు పరుపాటు వెంకటరెడ్డి పాల్గొన్నారు.



ఆరోగ్యం మీద అత్యంత శ్రద్ధ అవసరం

ఐటీడీఏ పీఓ అంకిత్

నవతెలంగాణ-కొత్తగూడ

క్యాన్సర్ అనగానే ప్రాణాంతకమైన వ్యాధిగా విస్తృత ప్రచారంలో ఉందని ఎంతో మంది నిర్లక్ష్యంతోనే ప్రాణాల మీదకు తెచ్చుకుంటున్నారని ఆరోగ్యం మీద అత్యంత శ్రద్ధ అవసరమని ఐటీడీఏ పీఓ అంకిత్ అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో రోటరీ క్లబ్ బంజారా హిల్స్, ఎంఎన్‌జే క్యాన్సర్ ఇనిస్ట్యూట్ సంయుక్తంగా ఏర్పాటు చేసిన ఉచిత క్యాన్సర్ నిర్ధారణ పరీక్షలను మహబూబాబాద్ జిల్లా డీఎంహెచ్ఓ హరీష్ రాజ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్యాన్సర్ వారిపై అపోహాలు పెట్టుకోవద్దని, ప్రతి ఒక్కరూ వైద్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. క్యాన్సర్ వ్యాధిపై అవగాహన పొందగలిగితే నివారించుకునేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఏజెన్సీ ప్రాంత నిరుపేద ప్రజలకు ఖరీదైన వైద్య సౌకర్యాలను అందుబాటులోకి తీసుకువచ్చి సేవ చేస్తున్న రోటరీ క్లబ్ ప్రతినిధులను, ఎంఎన్‌జే క్యాన్సర్ హాస్పటల్ డాక్టర్లను పిఓ ప్రత్యేకంగా అభినందించారు. అనంతరం ఎంఎన్ జే క్యాన్సర్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ అనిత మాట్లాడుతూ క్యాన్సర్ వ్యాధి పట్ల ప్రజలు అవగాహన పెంపొందించుకోవాలన్నారు. ఏజెన్సీ ప్రజలకు సేవలు చేసేందుకు తమకు అవకాశం కల్పించిన జిల్లా కలెక్టర్ శశాంకకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో డిఎంహెచ్ఓ హరీష్‌రాజ్, డిప్యూటీ డిఎంహెచ్ఓ అంబరీష్, ఎంపీపీ బానోత్ విజయ రూప్ సింగ్, ఎంపీడీఓ భారతి, సబ్ యూనిట్ ఆఫీసర్ శ్రీనివాస్, డాక్టర్లు మురళి నాయక్, శివప్రసాద్, ప్రత్యూష, ఎంఎన్‌జే ఆసుపత్రి రేడియాలజిస్టులు, పిహెచ్‌సి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి

మున్సిపల్ కమిషనర్ సరస్వతి



నవతెలంగాణ-తొర్రూరు

డెంగ్యూ, మలేరియా వంటి సీజనల్ వ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని మున్సిపల్ కమిషనర్ సరస్వతి అన్నారు. మంగళవారం మున్సిపల్ పరిధిలోని ఐదవ వార్డ్‌లోని అంగడి, 12వ, 16వ వార్డ్‌లను సందర్శించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ అంగడి నిర్వహణ, రహదాలను చెక్ చేయడం జరిగిందన్నారు. 12వ వార్డులో బుషెస్ డోజర్ సహాయంతో కట్ చేయడం జరుగుతుందని 16 వార్డులో డ్రైనేజీ సిస్టంను పరిశీలించడం జరిగిందన్నారు. ప్రతి ఒక్కరూ సీజనల్ వ్యాధుల నివారణలో భాగంగా చిన్నపిల్లల నుంచి వృద్ధుల వరకు డెంగ్యూ, మలేరియా బారిన పడకుండా ఉండుటకు నీరు నిల్వ ఉన్న గుంతలలో ఆయిల్ బాల్స్ వేయడానికి సిద్ధం చేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డి, ఏఈ రంజిత్, నాయకులు బిజ్జాల అనిల్, జైసింగ్ నాయక్, జవాన్ వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

పార్టీ అభివృద్ధి కార్యక్రమాలు ఎంపీపీ అధ్యక్షుడు

నవతెలంగాణ-లింగాలఘనపురం



బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు, ప్రభుత్వ సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై తెలంగాణ తొలి మాజీఉపముఖ్యమంత్రి వర్యులు స్టేషన్ఘన్పూర్ ఎమ్మెల్యే డా. తాటికొండ రాజయ్యకి విన్నవించునదని ఎంపిపి జయశ్రీ, అధ్యక్షుడు శ్రీనివాస్ అన్నారు. మంగళవారం లింగాలఘనపురం మండలంలో జరిగేటటువంటి బీఆర్ఎస్ పార్టీ కార్యక్రమాలు అన్నియు మండల పార్టీ అధ్యక్షుని ,అన్ని ప్రభుత్వ సంక్షేమ ,అభివద్ధి కార్యక్రమాలు అన్నియు ఎంపీపీ ఆధ్వర్యంలో మాత్రమే నిర్వహించ వలసిందిగా ఎమ్మెల్యేని కోరానైనది.ఇట్టి అదేశాలను ఎవరైనా అతిక్రమించిన యెడల వారిని పార్టీ క్రమశిక్షణ రాహిత్యంగా భావించి వారిపై పార్టీ పరమైన చర్యలు తీసుకోవలసిందిగా ఎమ్మెల్యే ను కోరనైనది. మండలంలో ఎమ్మెల్యే సమక్షంలో త్వరలో బీఆర్ఎస్ పార్టీలో భారీగా చేరికలు జరుగును.

పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసి బుడిగ సతీష్ గౌడ్

నవతెలంగాణ-గూడూరు

టీపీసీసీ ప్రచార కార్యదర్శి, టిపిసిసి ప్రచార కమిటీ కో చైర్మన్, ఖమ్మం జిల్లా మాజీ ఎంపీ పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి కాంగ్రెస్‌లో చేరిన తర్వాత మొదటిసారిగా మంగళవారం హైదరాబాదులో గాంధీభవన్ వచ్చిన సందర్భంగా గూడూరు మండల కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు బుడిగే సతీష్‌గౌడ్ కలిసి పుష్పగుచ్చం ఇచ్చి స్వాగతం పలికారు.ఈసందర్భంగా సతీష్ గౌడ్ మాట్లాడుతూ పొంగు లేటి శ్రీనివాస్ రెడ్డి చేరికతో ఉమ్మడి ఖమ్మం జిల్లాతో పాటు తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ పెరిగిందని ఎప్పుడు ఎన్నికలు వచ్చినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమన్నారు. అధికార పార్టీ చేస్తున్న మోసాలు వైఫల్యాలు రైతులంతా గమనిస్తున్నారని రైతులకు బేడీలు వేసి జైలుకి పంపిన చరిత్ర.. రైతులను రోడ్డు పాలు చేసిన దుస్థితి కెసిఆర్ ప్రభుత్వానికి దక్కిందన్నారు.

బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన మంత్రి సత్యవతి

నవతెలంగాణ-బయ్యారం



మండలంలోని నర్స తండా గ్రామ పంచాయతీ పరిధిలోని పెద్దతండా నుండి మాన్యతండా వరకు 1 కోటి 35 లక్షల అంచనా వ్యయంతో నిర్మించనున్న బీటి రోడ్డు నిర్మాణమునకు మంగళవారం రాష్ట్ర గిరిజన, స్త్రీ శిశు సంక్షేమ శాఖల మంత్రి సత్యవతి రాథోడ్ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ సీఎం కేసీఆర్‌పాలనలో రాష్ట్రం అన్నిరంగాల్లో అభివృద్ధి చెందుతుందన్నారు. పెద్దతండా, మాన్యతండా ప్రజల చిరకాల వాంఛ అయిన బీటీ రోడ్డు కల నెరవేరడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ మంత్రి సత్యవతి రాథోడ్‌కు ప్రత్యేక కృతజ్ఞతలు, ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీ చైర్ పర్సన్ కుమారి అంగోత్ బిందు, పెద్దతండా సర్పంచ్ గుగులోత్ వనజా శ్రీరామ్ నాయక్, కురవి జడ్పీటీసీ బండి వెంకట్ రెడ్డి, సోసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి, బిఆర్ఎస్ నాయకులు కొంపెల్లి శ్రీనివాస్ రెడ్డి, కొమ్మినేని రవీందర్, కొంపెల్లి శ్రీధర్ రెడ్డి, తాళ్లూరి హనుమ, కిషన్ నాయక్, మాన్యు, బొడ శ్రీను, జీవన్, కోబల్ నాయక్, హరీరం, మంగిలాల్, మోహన్, రమేష్, డా.సుందర్ నాయక్, వెంకట్ గౌడ్, భరత్ పాల్గొన్నారు.

ఐకెపీ, వీవోఏలకు ఇచ్చిన హామీని అమలు చేయాలి

సీఐటీయూ జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్

నవతెలంగాణ-బయ్యారం



ఐకెపి,వివోఏలకు సమ్మె సందర్భంగా ఇచ్చిన హామీని అమలు చేయాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కుంట ఉపేందర్ అన్నారు. మంగళవారం స్థానిక వేజెల్ల సైదులు రావు భవనంలో ఐకెపి వివోఏల మండల జనరల్ బాడీ సమావేశం ఆకుల వసంత అధ్యక్షతన జరిగింది. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ 45 రోజులుగా సమ్మెనిర్వహించిన ఏకెపి వివోఏలకు మంత్రి దయాకర్ రావు ఇచ్చిన హామీ మేరకు సమ్మె విరమణ జరిగిందని, ఇప్పటికే హామీ ఇచ్చి కాలయాపనైందని తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఐకెపి వివోఏలకు కనీస వేతనాలు ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని తదితర డిమాండ్లను వెంటనే నెరవేర్చాలని డిమాండ్ చేశారు. అధికారుల వేధింపులు తగ్గించాలని లేని యెడల ఉద్యమిస్తామని వారు హెచ్చరించారు. ఈ సమావేశంలో సిఐటియు మండల కన్వీనర్ వల్లాల వెంకన్న, ఐకెపి, వివోఏ యూనియన్ మండల నాయకులు కృష్ణ కుమారి, శ్రీను, లలిత, సుజాత, మహేశ్వరి, హారిక, శ్రీదేవి, పద్మ, జానకి, సునీత తదితరులు పాల్గొన్నారు.

జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి సహకరించండి : గుడిపూడి నవీన్ రావు

నవతెలంగాణ-మహబూబాబాద్



ప్రభుత్వపరంగా గ్రంథాలయ పన్ను చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు కోరారు. మహబూబాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో మంగళవారం సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్ రావు మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి గ్రామ పంచాయతీలు, మున్సిపాలిటీలు ఎప్పటికప్పుడు వసూలు చేసిన గ్రంథాలయ పన్నుతమ అవసరాలకు వాడుకునే విధానాన్ని విడనాడి తక్షణమే, పాతా, కొత్త, గ్రంథాలయ పన్ను బకాయిలు చెల్లించి జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధికి దోహదపడాలని అధికారులను కోరుతూ జిల్లాలోని గ్రంథాలయాల అభివృద్ధి కోసం అధికారులసహకారం ప్రజల భాగస్వామ్యం మహాదాతల దాతృత్వం,ఔదార్యం,ఎంతైనా అవసరం కావున ప్రతి ఒక్కరూ జిల్లాలోని గ్రంథాలయాల అభివద్ధికి సహకరించాలని కోరారు.ఈ సమావేశంలో జిల్లా గ్రంథాలయ సంస్థ పాలకమండలి సభ్యులునిమ్మల శ్రీనివాస్, పెద్ది సైదులు, బజ్జూరి ఉమా, జిల్లా పంచాయతీ (డిఎల్‌పిఓ) గంగా భవాని, జిల్లా గ్రంధాలయ సంస్థ కార్యదర్శి, టి.శ్రీలత, రుద్రారపు వీరేందర్ పాల్గొన్నారు.

బీసీ లోన్లపై రాజకీయ దందా : మోహన్

నవతెలంగాణ-నరసింహులపేట

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టినటువంటి బీసీ లోన్లపై రాజకీయ దందా చేస్తున్నారు అని సిపిఎం జిల్లా కార్యవర్గ సభ్యులు గునుగంటి మోహన్ ఉన్నారు మంగళవారం మండలంలోని పెద్ద నాగారం గ్రామంలో మంగళవారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీ నాయకులు తమ వాళ్లకి తమకు అనుకూలంగా ఉన్న వాళ్ళ పేర్లు రాసుకుంటున్నారు. ఇది కులాలకు సంబంధించినలోను కాబట్టి అన్ని పార్టీల వారికి వర్తిస్తుంది. దీనిలో ఎటువంటి రాజకీయలు చేసి కులాల వారికి అన్యాయం చేయకూడదు. దీనిపై జిల్లా కలెక్టర్, ఉన్నతాధికారులు పర్యవేక్షించి రాజకీయం చేయకుండా అందరికి సమానంగా ఉండే విధంగా చూడాలన్నారు. బీసీ కులస్తులకు అన్యాయం జరుగుతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన చేస్తామని ఆయన ప్రభుత్వ అధికారులను, ప్రజా ప్రతినిధులను న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు.



నిత్యావసర సరుకుల ధరలు తగ్గించాలి

ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఇర్రి అహల్య

నవతెలంగాణ-జనగామ

కూరగాయల ధరలు ఆకాశాన్ని అంటాయని నిత్యవసర సరుకుల ధరలను వెంటనే తగ్గించేందుకు చర్యలు తీసుకోవాలని ఐద్వా రాష్ట్ర ఉపాధ్యక్షులుఇర్రి అహల్య డిమాండ్ చేశారు. ప్రజాతంత్ర మహిళా సంఘం జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా కేంద్రంలోని నెహ్రూ పార్క్ సెంటర్లో నిరసన ధర్నా చేశారు. ఈ సందర్భంగా జిల్లా అధ్యక్షురాలు ఇర్రి అహల్య మాట్లాడుతూ అనేక మాయ మాటలు చెప్పి అధికారంలోకి వచ్చిన కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఆకాశాన్నింటిన కూరగాయల నిత్యాసర సరుకులు ధరలు అదుపు చేయలేని దద్దమ్మలు చెవులు కళ్ళు మూసుకుపోయి పాలకులు ఉన్నారన్నారు. రోజురోజుకి కూరగాయల ధరలు నిత్యావసర వస్తువులు పెరిగి సామాన్య ప్రజలు కొనలేక పసులు ఉంటున్నా పట్టించుకోవట్లేదు అని ఆవేదన వ్యక్తం చేశారు. సామాన్య ప్రజలు ఈరోజు చేయటానికి పనులు దొరక్క చేతిలో డబ్బులు లేక అల్లాడుతుంటే చేసిన పనికి సరియైన వేతనం లేక చిన్న ఉద్యోగస్తులు కాంట్రాక్ట్ కార్మికులు జీతాలు పెరగలేదు కానీ ధరలు మాత్రం విపరీతంగా పెరిగాయని, సామాన్య ప్రజలు ఒక్క పూట కూడా కూరగాయలతో తినలేక నీళ్ల చారుతో కడుపు నింపుకుంటున్నారన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం ధరల్ని అదుపు చేసి సామాన్య ప్రజలకి అందుబాటులోకి తీసుకురావాలన్నారు. లేనిచో ఈ ప్రభుత్వాన్ని రాబోయే ఎన్నికల్లో ప్రజలు ముఖ్యంగా మహిళలు తగిన బుద్ధి చెప్పి మిమ్మల్ని గద్దె దించుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ చీర రజిత, పట్టణ కార్యదర్శి పొన్నాల ఉమా, సిహెచ్ శ్రీలత, ఎర్ర రజిత, ఎండి గౌసియా, చంద్రకళ, ఎం.జయ, ఎస్.విజయ, ఎస్.నీల,కే.సుగుణ, సిహెచ్.వెంకటలక్ష్మి పి. ఉపేంద్ర, కే.సుజాత తదితరులు పాల్గొన్నారు.

ఓటరు జాబితా నమోదు సవరణపై శిక్షణ

ఖచ్చితమైన సమాచారం సేకరించాలి : కలెక్టర్

నవతెలంగాణ-జనగామ కలెక్టరేట్

ఓటరు జాబితాలో ఏమైనా సవరణలు ఉంటే కచ్చితంగా ఆధారాలు సేకరించాలని, 18 సంవత్సరాల నిండిన ప్రతి ఒక్కరిని ఓటరుగా నమోదు చేయాలని, చనిపోయిన వారి వివరాలు, మరణ ధ్రువీకరణ పత్రం ఆధారంగా తొలగించాలని, గరుడ యాప్‌లో వివరాలు నమోదు ప్రక్రియ సరిచూసుకోవాలని జిల్లా కలెక్టర్ సి హెచ్ శివలింగయ్య అన్నారు.మంగళవారం కలెక్టరేట్లోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లాలోని 21 మంది అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్, మరో 21 మంది అసిస్టెంట్ ఎలక్ట్రోల్ ఆఫీసర్స్‌కు 2వ దశ సమ్మరీ రివిజన్ 20-23 ఓటర్ జాబితా సవరణ నమోదు పై తీసుకోవలసిన చర్యలపై డిస్ట్రిక్ట్ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్ ద్వారా శిక్షణ తరగతులను నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఈ శిక్షణ తీసుకున్న అసెంబ్లీ లెవెల్ మాస్టర్ ట్రైనర్స్‌లు బూత్ లెవెల్ ఆఫీసర్స్‌కు, బూత్ లెవెల్ సూపర్వైజర్‌కు శిక్షణను ఇవ్వనున్నట్టు తెలిపారు. రెండవ సమ్మరీ రివిజన్ 20-23 ఓటర్ జాబితా తయారు చేయాలని, పోలింగ్ కేంద్రాల వద్ద మౌలిక వసతుల సౌకర్యాలు తనిఖీ చేయాలన్నారు. ఈ శిక్షణా తరగతులలో అదనపు కలెక్టర్లు ప్రఫుల్ దేశాయ్, రోహిత్ సింగ్, ఎన్నికల పర్యవేక్షకుడు ఏతశం అలి, డిప్యూటీ తాసిల్దార్ శంకర్, ఎన్నికల విభాగం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డి పై చర్యలు తీసుకోవాలి

సీపీఎం జనగామ జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి



నవతెలంగాణ-జనగామ

పేదలకు కొనుగోలు చేసుకున్న సొంత ప్లాట్‌లలో ఇల్లు కట్టుకోకుండా ఇబ్బందులకు గురి చేస్తున్ననిమ్మతి శ్రీనివాస్ రెడ్డి, సతీష్ రెడ్డిపై కేసు నమోదు చేసి చట్టరీత్యాచర్యలు తీసుకోవాలి అని సిపిఎం జిల్లా కార్యదర్శి మోకు కనకా రెడ్డి డిమాండ్ చేశారు. జనగామ పట్టణంలోని మల్లన్న గుడివద్ద గల 400 /బి 401 సర్వేనెంబర్ భూమిలో భూమి పట్టేదారులైన అల్లాడి ఈశ్వరరావు మోహన్ రావు 2001 సంవత్సరంలో ప్లాట్లు చేసి అమ్మగా జనగామ పట్టణంతోపాటు చుట్టుపక్కల గ్రామాల ప్రజలు ప్లాట్లు కొనుగోలు చేసుకుని రిజిస్టర్ చేసుకున్న ప్లాట్‌లలో మంగళవారం సిపిఎం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య కాలనీగా నామకరణం చేసి ఇండ్ల నిర్మాణానికి పనులను ప్రారంభించారు. ఈ సందర్భంగా కనకారెడ్డి మాట్లాడుతూ డబ్బులు పెట్టి ప్లాట్లు కొనుగోలు చేసిన పేదలను ఇల్లు కట్టుకోనివ్వకుండా అడ్డుకోవడం సరైనది కాదన్నారు. వీరంతా హమాలి కార్మికులు గుమస్తాలు ఇండ్లలో పనిచేసుకునే అడవారు కూలి చేసుకొని బతికే పేదవారు ఉన్నారన్నారు.వీరు ప్లాట్లల్లో అక్రమంగా డోజర్ చదును చేసేందుకు ప్రయత్నించిన వారిపై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈకార్యక్రమంలో సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు బూడిది గోపి, పట్టణ కార్యదర్శి జోగు ప్రకాష్, జిల్లా కమిటీ సభ్యులు విజేందర్, ప్లాట్ల కొనుగోలుదారులు జట్ట యాదగిరి, కడకంచి వీరస్వామి, నకీర్త మంగా, చీల మల్లయ్య, కౌడి ఆంజనేయులు, మంగ సిద్ధిరాములు, మంగ శంకర్, నంద రాజు, సానిక శ్రీను, మద్దూరిలక్ష్మి,ఎడ్ల జ్యోతి, కానుగంటి కవిత, మార్క సంతోష్, ఎర్రం వెంకన్న, కేమెడీ రవి పాల్గొన్నారు.

తెలంగాణ ఒడిలో రైతులు ప్రశాంతం

ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్

నవతెలంగాణ-మహబూబాబాద్

తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావించిన నాటి నుండి తెలంగాణ ప్రభుత్వ బడిలో రైతుల ప్రశాంతంగా జీవనం సాగిస్తున్నారని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు. మంగళవారం మహబూబాబాద్ మండలం మల్యాల గ్రామంలోని రైతు వేదికలో నిర్వహించిన సమావేశంలో ఎమ్మెల్యే శంకర్ నాయక్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం రాబోయే కాలంలో రైతులకు కేవలం మూడు గంటల విద్యుత్ మాత్రమే ఇవ్వడానికి సమాయత్తమవుతుందని విమర్శించారు. ఈ విషయం ఆ పార్టీ అధ్యక్షుడు రేవంత్ రెడ్డి స్పష్టం చేశారని ప్రజల నుంచి తిరుగుబాటు రావడంతో మాట మార్చి మభ్య పెట్టాలని చూస్తున్నారని విమర్శించారు. సీఎం కేసీఆర్ రైతు ఉన్నతికి 24 గంటల ఉచిత కరెంట్, రైతు బంధు, రైతు భీమా, సాగు నీరు, త్రాగునీరు ఇలా అనేక పథకాలు ప్రవేశపెట్టారన్నారు. తెలంగాణ ప్రభుత్వం ఒడిలో రైతులు ప్రశాంతంగా ఉన్నారని, అది కాంగ్రెస్ నాయకులు ఓర్వలేక పోతున్నార మండిపడ్డారు.ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి లునవత్ ప్రియాంక, నాయిని రంజిత్, గుండా రాజశేఖర్, తేళ్ల శ్రీను, ఆవుల వెంకన్న, మహబూబ్ పాషా, లునవత్ అశోక్, దాము నాయక్, తప్పెట్ల వెంకన్న పాల్గొన్నారు.

సీఎంఆర్ఎఫ్‌తో ఆర్థిక చేయూత : ఎమ్మెల్యే

నవతెలంగాణ-మహబూబాబాద్

ప్రతి పేద కుటుంబానికి మేలు జరుగాలనే సంకల్పంతో బీఆర్ఎస్ ప్రభుత్వం అమలుచేస్తున్న ముఖ్యమంత్రి సహయ నిధి పథకంతో కార్పోరేట్ స్థాయిలో వైద్యం అందుతోందని ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అన్నారు.నెల్లికుదుర్ మండలం చిన్ననాగారం గ్రామంలోని రైతు వేదికలో నెల్లికుదుర్ మండలం, టౌన్‌కి చెందిన ఎస్.పద్మకు మంజూరు అయిన1,50,000 రూపాయల ఎల్ఓసీని అందచేసారు.అనంతరం ఇటీవల చిన్ననాగారం ఎంపిటిసి గుగులోత్ లక్ష్మణ్ మృతి చెందగా ఈరోజు జరిగిన కార్యక్రమంలో రెండు నిమిషాలు మౌనం పాటించి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో జిల్లా రైతు కో ఆర్డినేటర్ బాలాజీ నాయక్, జెడ్పిటిసి శ్రీనివాస్ రెడ్డి పాల్గొన్నారు.

ద్విచక్ర వాహనాన్ని ఢీ కొట్టిన కారు

నవతెలంగాణ-ఖానాపురం

ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి కారు ఢీకొట్టడంతో ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న ఇద్దరు వ్యక్తులు గాయాల బారిన పడిన సంఘటన మండల కేంద్రంలో చోటుచేసుకుంది. ఎస్సై పిట్టల తిరుపతి అందించిన వివరాల ప్రకారం మండల శివారులో ఫిల్టర్ బెడ్ సమీపంలో ఎన్‌హెచ్ 365 రహదారిపై ప్రయాణిస్తున్న పల్సర్ ద్విచక్ర వాహనదారులను కొత్తగూడెం నుండి వరంగల్ కు వెళ్తున్న కారు ఢీ కొట్టిందని, ద్విచక్ర వాహనాన్ని వెనక నుండి ఢీకొట్టడంతో ప్రయాణిస్తున్న రాజకుమార్ కి తీవ్రమైన గాయాలయ్యాయని చికిత్స నిమిత్తం వరంగల్లోని గార్డియన్ హాస్పిటల్ కి తరలించినట్లు తెలిపారు. ద్విచక్ర వాహనదారులు చదువుకునే విద్యార్థులని తెలిపారు. దామెర నుంచి ఏటూరు నగరం వెళ్తుండగా మంగళవారం మధ్యాహ్నం ఘటన జరిగినట్లు తెలిపారు. పోలీస్ స్టేషన్ కి ఎటువంటి ఫిర్యాదు అందలేదని ఈ సందర్భంగా వారు తెలిపారు.

వాణిజ్య శాస్త్రంలో సింగారపు రాధికకు డాక్టరేట్



నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామానికి చెందిన సింగారపు రాధికకు వాణిజ్య శాస్త్రంలో డాక్టరేట్ అందుకుంది. జార్ఖండ్లోని రాధాగోవింద్ యూనివర్సిటీలో గైడ్ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ కమల్‌అగ్రవాల్ పర్యవేక్షణలో 'ఏ క్రిటికల్ స్టడీ ఆఫ్ బ్యాంకింగ్ బిహేవియర్ టువార్డ్స్ ఫైనాన్సియల్ లిటరసీ ఇన్ ప్రధానమంత్రి జన్‌ధన్‌యోజన' అనే అంశానికి సంబంధించి సమర్పించిన పరిశోధన గ్రంథానికి కామర్స్ విభాగంలో డాక్టరేట్ అందుకుంది. వాణిజ్యశాస్త్రంలో రాధిక డాక్టరేట్ అందుకున్నట్లు యూనివర్సిటీ పరీక్షల నియంత్రణ అధికారి ప్రొఫెసర్ డాక్టర్ అశోక్‌కుమార్ తెలిపారు. ప్రస్తుతం రాధిక తొర్రూర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో వాణిజ్యశాస్త్రం విభాగంలో కాంట్రాక్ట్ అధ్యాపకురాలిగా పనిచేస్తున్నారు. ఈ సందర్భంగా డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ బానోత్ రెడ్డి, అధ్యాపక బృందం, గ్రామస్తులు అభినందించారు.

స్నేహితుల ఆర్థిక చేయూత

నవతెలంగాణ-పర్వతగిరి

మండలంలోని వడ్లకొండ గ్రామానికి చెందిన చింతకాయల రజిత భర్త రాజు ఇటీవల రోడ్డు ప్రమాదంలో మరణించగా రజితతో కలిసి పర్వతగిరి జెడ్పీహెచ్ఎస్‌లో చదువుకున్న 2005-06 పదవతరగతి బ్యాచ్ మిత్రులు వారి కుటుంబాన్ని మంగళవారం పరామర్శించి నాగుల రాజు, రావుల రవిప్రసాద్ ఆధ్వర్యంలో రూ.13,211లు జిల్లా శ్రీలత, నరెడ్ల అనిత చేతులమీదుగా చింతకాయల రాజు కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ మురళినాయక్, రాజు కుటుంబ సభ్యులు, బాల్య మిత్రులు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు లక్ష్యసాధన పైనే దృష్టి సారించాలి

ఇంపాక్ట్ ట్రైనర్ యేకుల సత్యనారాయణ

నవతెలంగాణ-పర్వతగిరి



విద్యార్థులు లక్ష్యసాధన మీదే దృష్టి పెట్టాలని వ్యక్తిత్వ వికాస నిపుణులు ఇంపాక్ట్ ట్రైనర్‌యేకుల సత్యనారాయణ అన్నారు. పర్వత గిరి కేజీబీవీలో మంగళవారం ఇంపాక్ట్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన వ్యక్తిత్వ వికాస శిక్షణ కార్యక్రమంలో విద్యార్థులను ఉద్దేశించి ఆయన మాట్లాడారు. విద్యార్థులు ఒక స్థిరమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని ఆ లక్ష్యాన్ని సాధించే దిశగా కృషి చేయాలని, విద్యార్థి దశలో ఎదురయ్యే సమస్యలను, సవాళ్ళను అవగాహనతో, ఆత్మవిశ్వాసంతో అధిగమిస్తూ జీవితంలో ముందుకు పోవాలని అన్నారు. విద్యార్థినులు సోషల్ మీడియా పట్ల జాగ్రత్తగా ఉండాలని ఇబ్బందులు కొని తెచ్చుకోవద్దని సూచిస్తు తగు జాగ్రత్తలు చెప్పారు. నిజజీవితంలో గొప్పగా స్థిరపడడమే అసలైన విజయం అని విద్యార్థినులకు చెప్పారు. ఈ కార్యక్రమంలో కేజీబివి స్పెషల్ ఆఫీసర్ నాజియా సల్మా, సమాచార హక్కు రక్షణ చట్టం ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రెసిడెంట్ చెట్టబోయిన విద్యాసాగర్, హెచ్‌ఆర్‌సీ పర్వతగిరి మండల ఇంచార్జి గారే జయరాజ్, బుగ్గ కల్పన, రాహుల్ కేజీబివి సీఆర్టీ లు, విద్యార్థినులు పాల్గొన్నారు.

సమస్యల పరిష్కారానికి కృషి చేస్తాం : ఎంపీడీవో

నవతెలంగాణ-ఆత్మకూర్

గ్రామంలో ఉన్న సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని ఆత్మకూరు గ్రామ పంచాయితీ ప్రత్యేక అధికారి, ఎంపిడివో శ్రీనివాస్ రెడ్డి అన్నారు.సోమవారం రాత్రి కురుస్తున్న వర్షానికి మండల కేంద్రంలో దళిత కాలనీల్లో శ్రీనివాసరెడ్డి తిరిగి సమస్యలు తెలుసుకున్నారు. అర్హులైన పేదలకు గృహలక్ష్మి పథకం వర్తిపాజేస్తమని అన్నారు. ప్రమాదకరంగా ఉన్న మట్టిగోడల ఇంట్లో ఉండకూడదని సూచించారు. మట్టి రోడ్లపై మొరం పోపిస్తనని అన్నారు. నిధులు మంజూరు అయ్యాక సిసి రోడ్ల నిర్మాణానికి కృషి చేస్తామన్నారు. కార్యదర్శి యాదగిరి, ఫీల్డ్ అసిస్టెంట్ సురేందర్, నాగెల్లి రాజు తదితరులు ఉన్నారు.

గోదాదేవి అమ్మవారికి అభిషేకం

నవతెలంగాణ-హన్మకొండ చౌరస్తా

హనుమకొండ భీమారంలోని కాకతీయ యూనివర్సిటీ పోలీస్ స్టేషన్ ఎదురు ఉన్న హనుమాన్ దేవాలయంలోని ఈనెల 22న శ్రీ అందాల తిరునక్షత్ర సందర్భంగా హనుమాన్ దేవాలయంలోని గోదాదేవికి అమ్మవారికి అభిషేకం చేయడం జరుగుతుంది. తిరుమంజనం ఉదయం 8 గంటల నుండి జరుపబడును, ఉదయం 10 గంటల నుండి కుంకుమార్చన పూజా కార్యక్రమం నిర్వహించడం జరుగుతుంది. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శ్రీ గోదాదేవి అమ్మవారి కృపకు పాత్రులు కాగలరని భీమారం హనుమాన్ దేవాలయ కమిటీ కోరడం జరిగింది.

అభివృద్ధికి ఐక్యంగా ముందుకుసాగాలి

నవతెలంగాణ-కాజీపేట

ఫొటోగ్రాఫర్ల సంఘం సభ్యులు ఐక్యంగా ముందుకు వెళ్లి సంఘం అభివృద్ధి కొరకు కృషి చేయాలని కాజీపేట ఫోటో అండ్ వీడియోగ్రాఫర్స్ అసోసియేషన్ అధ్యక్షుడు తూర్పాటి జగదీష్ అన్నారు. ఫోటోగ్రఫీ ప్రింట్ లో మెలకువలు, సంఘ అభివృద్ధి కొరకు మంగళవారం కాజీపేటలో నిర్వహించిన సర్వసభ్య సమావేశంలో జగదీష్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షులు బొమ్మల అశోక్కుమార్, ప్రధాన కార్యదర్శి మంతెన మోహన్, కోశాధికారి పిల్లి అనిల్, రామకృష్ణ, బస్కే నాగరాజు, సంపత్, కిషోర్, సాంబశివ, శ్రీనివాస్, శివప్రసాద్, రామ్మూర్తి, శంకర్, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

ఎల్కతుర్తి ఎస్ఐగా రాజకుమార్

నవతెలంగాణ-ఎల్కతుర్తి

ఎలుకతుర్తి ఎస్సైగా రాజ్ కుమార్ మంగళవారం పదవి బాధ్యతలు చేపట్టాడు. ఇక్కడ రెండు సంవత్సరాలుగా పనిచేస్తున్న ఎస్ఐ జక్కుల పరమేష్ వీకెన్సీ రిజర్వులోకి వెళ్ళాడు. హనుమకొండ పోలీస్ స్టేషన్లో పనిచేస్తున్న రాజ్ కుమార్ బదిలీపై ఎల్కతుర్తికి వచ్చాడు. అతనికి సిబ్బంది బొకే ఇచ్చి స్వాగతం పలికారు. ఎస్సై రాజ్ కుమార్ మాట్లాడుతూ శాంతిభద్రతలకు ఆటంకం కలిగించే వారు ఎవరైనా సరే, ఉపేక్షించేది లేదన్నారు. ఫ్రెండ్లీ పోలీసు లో భాగంగా ప్రజలతో మమేకమవుతూనే, నేరస్తులపై కఠినంగా వ్యవహరిస్తామన్నారు.

రోడ్డు వెడల్పు పనులు ప్రారంభం

నవతెలంగాణ-వేలేరు

వేలేరు గ్రామంలోని రోడ్డు వెడల్పు పనులను సర్పంచ్ కాయిత మాధవ రెడ్డి, ఉపసర్పంచ్ సద్దాంహుసేన్, పాలకవర్గ సభ్యులు మంగళవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా అంబేద్కర్ సెంటర్ నుండి వేలేరు పోలీస్ స్టేషన్ వరకు రోడ్డుకు ఇరువైపులా అడ్డుగా ఉన్నటువంటి చెట్లను, గోడలను జెసిపి ద్వారా తొలగించారు. కార్యక్రమంలో గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గీతకార్మికునికి తీవ్రగాయాలు

నవతెలంగాణ-నెక్కొండ రూరల్

నెక్కొండ మండలం అలంఖానిపేట గ్రామానికి చెందిన గీతకార్మికుడు ఆకుల యాకయ్య మంగళవారము తాటిచెట్టు ఎక్కుతుండగ ప్రమాదవశాత్తు చెట్టు పైనుండి పడిపోయాడు. వెంటనే స్పందించిన తోటి గీతకార్మికులు వరంగల్ లోని గార్డియన్ హాస్పిటల్ కు తరలించారు. ఈ ఘటనలో బాధితునికి వెన్నెముకకు తీవ్రగాయాలైనట్టు కుటుంబసభ్యులు తెలిపారు. నిరుపేద కుటుంబానికి చెందిన గీతకార్మికుడిని ప్రభుత్వం ఆదుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ కు అంతర్జాతీయ అవార్డు



నవతెలంగాణ-కాశిబుగ్గ

వరంగల్ నగరంలోని దేశాయిపేట రోడ్డులో గల ఓయాసిస్ పబ్లిక్ స్కూల్ కు ఇన్నోవేటివ్, టీచర్స్ స్కిల్ డెవలప్మెంట్ అను విభాగంలో అంతర్జాతీయ అవార్డు దక్కించుకుంది. జూలై 2 నుండి 9వ తేదీ వరకు లండన్‌లోని కేంబ్రిడ్జి ఫిట్జ్ విలియం కళాశాలలో కేంబ్రిడ్జ్, నేషనల్ ఇండిపెండెంట్ స్కూల్స్ అసోసి యేషన్ సంయుక్తంగా నిర్వహించిన స్కూల్ లీడర్ షిప్ శిక్షణ కార్యక్రమం సందర్భంగా కేంబ్రిడ్జ్ ప్రొఫెసర్లు డాక్టర్ గైడోజా, డాక్టర్ పెర్నండేజ్, ఎన్ఐఎస్ ఏ ప్రెసిడెంట్ డాక్టర్ కుల్ భూషణ్ శర్మ పాపాయ, సీఈఓడామినోస్‌ల చేతుల మీదుగా ఒయాసిస్ పబ్లిక్‌స్కూల్ చైర్మన్ డాక్టర్ జెఎస్.పరంజ్యోతి ఈ అవార్డును అందుకున్నారు. ఈసందర్భంగా మంగళవారం ఓయాసిస్ పాఠశాలలో ఏర్పాటుచేసిన సమావేశంలో డాక్టర్ పరంజ్యోతి మాట్లాడుతూ విద్యార్థులకు అభ్యాసాన్ని అర్థవంతంగా, ఉపయోగకరంగా మార్చడంలో ఉపాధ్యాయులు ఉపయోగించడానికి కావలసిన అనేక వినూత్న పద్ధతులను ఓయాసిస్ స్కూల్ లో అభివద్ధి చేసినందుకు గుర్తింపుగా ఈ అవార్డు అందజేసినట్లు తెలిపారు. వినూత్న బోధనా పద్ధతులు ఒయాసిస్ స్కూల్‌లో గత రెండు దశాబ్దాలుగా అభివద్ధి చేయబడుతున్నాయని, ఒయాసిస్ విద్యార్థుల నుండి గత 38 ఏళ్లలో తనకు లభించిన అనుభవాలు, ఉపాధ్యాయుల అద్భుతమైన సహకారం, తల్లిదండ్రుల నమ్మకం, గౌరవం,మద్దతు కారణంగా అంతర్జాతీయ అవార్డులు పొందడం, స్పీకర్‌గా అంతర్జాతీయ వేదికల పై ప్రసంగించే అవకాశం లభించడం ఆనందంగా ఉందన్నారు.

అభివృద్ధి పనులకు అంచనాలు తయారు చేయాలి

వరంగల్ నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

నగరంలో చేపట్టనున్న వివిధ అభివద్ధి కార్య క్రమాలకు అంచనాలు రూపొందించాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికా రులను ఆదేశించారు.మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయం మేయర్ చాంబర్ లో ఇంజ నీరింగ్ అధికారులతో వివిధ అభివద్ధి కార్యక్రమా ల పురోగతి పై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశం లో మేయర్ పాల్గొని సమర్థవంతంగా నిర్వహించుటకు తగు సూచనలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ వర్షాకాలం నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో విధులు నిర్వ హించే సిబ్బంది అప్రమత్తంగా ఉంటూ ప్రజలను చైతన్య వంతం చేయాలని, లీకేజీ లు ఏర్పడే క్రమంలో సమస్యల ను అధికారుల దష్టికి తీసుకు వచ్చే వరకు వేచి చూడకుండా,తక్షణమే స్పందించి లీకేజీలను వెంట నే అరికట్టాలని,వర్షాకాలం నేపథ్యం లో డ్రైనేజీ లలో పేరుకు పోయే సిల్ట్ తొల గింపు ప్రక్రియ నిరం తరం జరిగేలా చర్యలు చేప ట్టాలని, ఇటీవల కాలంలో ఆయా డివిజన్ లలో పర్యటించి ప్రజల సమస్యలు తెలుసుకునే తరు ణం లో స్థానికులు అభ్యర్థించిన రోడ్ లు,డ్రైనేజీల నిర్మాణానికి సంబంధించిన అంచనాలను తయా రుచేయాలని ఈ సందర్భంగా మేయర్ అధికారుల కు సూచిం చారు.

ఈ కార్యక్రమంలో సీఎంహెచ్ఓ డాక్టర్ రాజేష్, డీఈ సారంగం, ఏఈలు హబీబ్, సతీష్, సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలి

స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి చర్యలు చేపట్టాలని నగర మేయర్ గుండు సుధారాణి ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. మంగళవారం బల్దియా ప్రధాన కార్యాలయ ఆవరణలో గల ప్లానిటోరియం వెనక వైపు గల స్థలంలో స్విమ్మింగ్ పూల్ నిర్మాణానికి మేయర్ క్షేత్ర స్థాయి లో స్థల పరిశీలన చేశారు.ఈ కార్యక్రమంలో ఇంఛార్జి అదనపు కమిషనర్ అనిసుర్ రషీద్ ఈఈ రాజయ్య, డీఈ రవి కుమార్ ఏఈ రాగి శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

పీఆర్సీ కమిటీని వేయాలి : యూఎస్‌పీసీ

నవతెలంగాణ-పర్వతగిరి



ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుఎస్‌పిసి) దశల వారి పోరాట కార్యక్రమాలలో భాగంగా నేడు పర్వతగిరి మండలంలోని ఆదర్శ పాఠశాల నుండి కల్లెడ పాఠశాల వరకు భాగస్వామ్య సంఘాల ఆధ్వర్యంలో మంగళవారం బైక్ ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూఎస్‌పీసీ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలోని మొదటి పి.ఆర్ సి. గడువు జూలై 1 తో ముగిసినందున పీఆర్సీ కమిటీని వెంటనే వేసి, ఐఆర్ ను మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ట్రెజరీలో ఆమోదం పొంది నెలల తరబడి ప్రభుత్వం వద్ద పెండింగ్‌లో ఉన్న బిల్లులు రాక ఉపాధ్యాయులు ఆవేదన చెందుతున్నారని వాటినివెంటనే మంజూరు చేసి సందిగ్ధతను తొలగించాలన్నారు. ధనిక రాష్ట్రంలో వేతనాల కోసం 15వ తేదీ వరకు వేచి ఉండాల్సిన పరిస్థితి నెలకొందని నెల 1వ తేదీనే వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలు వెంటనే స్పందించి తగు చర్యలు తీసుకోకుంటే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామనిహెచ్చరించారు.ఈ కార్యక్రమంలో టిఎస్ యూటీఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు మేకిరి దామోదర్, డీటీఎఫ్ జిల్లా కార్యదర్శి మ హంకాళి రామస్వామి, టీఎస్ యూటీఎఫ్ మండల అధ్యక్ష, ప్రధానకార్యదర్శులు పాక శ్రీనివాస్, గుండు కరుణాకర్, డీటీఎఫ్ మండల ప్రధాన కార్యదర్శి కందగట్ల రమేష్, చంద్రమౌళి, బి.తిరుపతి, రవీందర్ బి.రాజేంద్రప్రసాద్, దామోదర్‌రెడ్డి పాల్గొన్నారు.

3500 మందికి శిక్షణ, కుట్టు మిషన్‌ల పంపిణీ

నవతెలంగాణ-నర్సంపేట



నియోజకవర్గంలో 3,500ల మంది మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ, కుట్టు మిషన్‌లను పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి తెలిపారు.కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబులిటి(సీఎస్ఆర్) వారి సహకారంతో కేఎస్‌ఆర్‌సీ కంపెనీ లిమిటెడ్ ఆధ్వర్యంలో మున్సిపలిటీ సెంటర్‌తో పాటు ఆరు మండలాలలో ఈ శిక్షణ ఇస్తున్నట్లు చెప్పారు. ఒక్కోసెంటర్‌లో 500ల మంది చొప్పున శిక్షణ ఇస్తామన్నారు. తొలత ఈనెల 19న నెక్కొండ మండలంలో ఒక్కో సెంటర్‌లో 50 మంది చొప్పున పది సెంటర్‌లలో 500ల మందికి అనుభవజ్ఞులైన ట్రైనీలచే ఈ శిక్షణ ఉంటుందని తెలిపారు. 30 రోజుల ఈ శిక్షణ కాలంలో రుచికరమైన భోజనం, వారానికి ఒకసారి నాన్‌వెజ్ భోజన సదుపాయం కల్పిస్తామన్నారు. ప్రతి రోజు ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు శిక్షణ కేంద్రం నిర్వహించ బడుతుందన్నారు. శిక్షణ అనంతరం కార్మిక చట్ట ప్రకారం రూ.12 నుంచి 15 వేల వేతనంతో టెక్స్‌టైల్ పార్క్, కై టెక్స్, యంగ్ వన్ కంపెనీలలో ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని తెలిపారు. మహిళలకు ఉపాధి అవకాశాలను కల్పిస్తూ స్వశక్తితో తమ కుటుంబాలకు అండగా నిల్వాలని ఈ చేయుతనిచ్చే కార్యక్రమాలను చేపడుతున్నామన్నారు.

ఈ అవకాశాలను మహిళలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. జూలై 24న కేటీఆర్ పుట్టినరోజున శిక్షణ పూర్తి చేసుకొన్న మహిళలకు కుట్టు మిషన్‌లను పంపిణీ చేస్తామన్నారు.

కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం

నవతెలంగాణ-ఖానాపురం



మండలంలోని బుధరావుపేట గ్రామ బస్ స్టాప్ కూడలిలో నేషనల్ హైవే 365 మీద కాంగ్రెస్ పార్టీ శ్రేణులు ధర్నా నిర్వహించి కేసీఆర్ దిష్టి బొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. అనంతరం నర్సంపేట నియోజకవర్గం కన్వీనర్ తక్కలపల్లి రవీందర్ రావు తెలంగాణ రైతులను ఉద్దేశించి మాట్లాడుతూ రైతన్నలారా ఒక్క సారి ఆలోచించండి. మీరు కష్టాల్లో ఉన్నప్పుడు, కల్లాల్లో పడిగాపులు పడినప్పుడు, వర్షాలతో నష్టపోయినప్పుడు, తాలు తరుగు పేరుతో వడ్ల క్వాంటలు వేసి 10 కిలోలు కోత పెట్టి మీ కష్టాన్ని దోచుకున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. రైతుల తీసుకున్న రుణాలను రుణ మాఫీ చేయకపోవడంతో బ్యాంకులు మీ పేర్లను ఎగవేత దారులుగా, డిఫాల్టర్లుగా ప్రకటించి మీ ఆత్మగౌరవాన్ని దెబ్బతీశారన్నారు. రైతు భీమా, అరకొరగా ఇచ్చే రైతు బంధు పేరు చెప్పి... అన్ని రాయితీలు, వసతులను, పంట బోనస్ లను ఎగ్గొట్టిన వీళ్లకు రైతన్న ఏనాడైన గుర్తు గుర్తొచ్చారా అని ప్రశ్నించారు. రైతులు ఖర్మను నమ్ముకుని కాడి పట్టి వ్యవసాయం చేసుకుని బతుకుతుంటే సీఎం కేసీఆర్ దరణి తెచ్చి గత్తర లేపిండ్రు అని, అవసరం లేని షరతులు పెట్టి రైతులను ఇబ్బందులకు గురి చేస్తున్నారని అన్నారు. గత మార్చి నెలలో వడగండ్ల వర్షానికి నష్టపోయిన పంట పొలాల రైతులకు ఎకరాల పదివేలు ఇస్తా అని చెప్పిన ప్రభుత్వం ఇంతవరకు జాడలేదని ఎద్దేవా చేశారు. ఇకనైనా రైతులు పాలకులను అర్థం చేసుకొని రానున్న ఎన్నికలలో టిఆర్ఎస్ ప్రభుత్వానికి గుణపాఠం చెప్పాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఖానాపురం మండలంలోని ఎంపీటీసీలు ,మండల నాయకులు అన్ని గ్రామాల గ్రామ పార్టీ అధ్యక్షులు, గ్రామాల ప్రజాప్రతినిధులు, సీనియర్ నాయకులు,బీసీ సెల్, ఎస్టి సెల్, ఎస్సీ సెల్, కిసాన్ సెల్ ,మహిళ నాయకులు యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ స్థాయి గుర్తింపు రావడం సంతోషంగా ఉంది

రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్

నవతెలంగాణ-ధర్మసాగర్



క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిర నిర్మాణం ప్రపంచ స్థాయి లో గుర్తింపు రావడం చాలా సంతోషకరంగా ఉందని వ్యవస్థాపకులు డాక్టర్ సంఘాల పాలసన్‌రాజ్ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని కరుణాపురంలో క్రీస్తు జ్యోతి ప్రార్థన మందిరంలో రెవరెండ్ డాక్టర్ సంఘాల పాల్సన్ రాజ్, దైవజనులు డాక్టర్ జయప్రకాష్ ఆధ్వర్యంలో థాంక్స్ గివింగ్ కార్యక్రమం సందర్భంగా విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆసియాలోనే అతిపెద్ద క్రీస్తుజ్యోతి ప్రార్థన మందిరం నిర్మించి 2023 మే 24న ఘనంగా ప్రారంభించడం జరిగినది గుర్తు చేశారు. ఇంతటి గొప్ప కట్టడం గూర్చి , ఒకేసారి 40వేల మంది ప్రార్థన చేసే అనుకూలమైన ఈ కట్టడాన్నిఇక్కడ జరిగే విశిష్ట సేవలను గుర్తించిన అగ్ర రాజ్యం అమెరికా దైవ సేవకులు జూన్ 16 న అమెరికన్ మల్టీ ఎథినిక్ కొలీషన్ వారు ఆహ్వానించి, కాంగ్రెషనల్ గ్లోబల్ కమ్యూనిటీ ఆస్కార్ అవార్డ్ ప్రధానం చేయడం జరిగిందని తెలిపారు. నిస్వార్థమైన సేవకు ఆ భగవంతుడు అమెరికా ఎంపి చేతుల మీదుగా ఈ అరుదైన అవార్డు ప్రధానం చేయడం చాలా గొప్ప విషయం అన్నారు.

ఈ అంతర్జాతీయ అవార్డు రావడం ఎంతో సంతోషంగా ఉన్నదని,ఇది అద్భుతమని ఇది అంతా దైవ కప వల్లనే సాధ్యమైయిందని సంతోషాన్ని వ్యక్తం చేశారు. ఈ అవార్డు ప్రోత్సహకము నా దేశ ప్రజల శాంతి, సేవలకు నాకు ఎంతో ప్రోత్సహాన్నిస్తుందని, భవిష్యత్తులో దైవకృపతో ఇంకా మరెన్నో అద్భుత కార్యాలు జరగాలని ఆశిస్తున్నానని అన్నారు.ఈ కార్యక్రమంలో దైవజనులు డాక్టర్ జయప్రకాష్, ప్రార్థన మందిరం పెద్దలు, వాలంటీర్లు తదితరులు పాల్గొన్నారు.

సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యేకు కార్మికుల వినతిపత్రం



నవతెలంగాణ-హసన్‌పర్తి

పంచాయతీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలని కోరుతూ వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను మంగళవారం ఆ సంఘం నాయకులు మర్యాద పూర్వకంగా కలిసి వినతి పత్రం సమర్పించారు. మంగళవారం 13వరోజు రాష్ట్ర వ్యాప్త సమ్మె సందర్భంగా ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో కలిసి వినతి పత్రం అందజేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, జీఓ నెం.51 రద్దు చేయాలని, మల్టీపర్పస్‌వర్కర్ విధానం తొలగించాలని, కారోబార్, బిల్ కలెక్టర్లను సహాయ పంచాయితీ కార్యదర్శిగా నియమిం చాలని, సిబ్బందికి అందరికి ప్రభుత్వ గ్రాంటు ద్వారా ప్రతి నెల వేతనాలు చెల్లించాలని, గ్రామ పంచాయతీలలో పనిచేసే వారు దళితులు అట్టడుగువర్గాల వారు నిరుపేదలు అంద రిని పర్మినెంట్‌చేయాలన్నారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ మీ సమస్యల పరిష్కారం కోసం పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి మంత్రి ఎర్రబెల్లిదయాకర్‌రావు, ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్‌తో మాట్లాడి పరిష్కరిస్తానని హామీ ఇచ్చారు. ఈకార్యక్రమంలో జేఏసీ రాష్ట్ర కోశాధికారి చాతల్ల సదానందం, జిల్లాఇంఛార్జి తగరం శివ, మండల అధ్యక్షులు బండి రమేష్, మండల ప్రధాన కార్యదర్శి కుక్కముడి నరేష్, ఉపాధ్యక్షులు కూకట్ల కుమార్, రేణుక, సునీత, రమేష్, రవీందర్, ప్రభాకర్, కొమురయ్య,ప్రవీణ్,శ్రీధర్, నియోజవర్గం గ్రామ పంచాయతీ ఉద్యోగ, కార్మికులు పాలుగోన్నారు.

ధర్మసాగర్ : గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని గ్రామపంచాయతీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులు చల్ల మహేందర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం మండల కేంద్రంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో మండల గ్రామపంచాయితీ వర్కర్స్ యూనియన్ అధ్యక్షుడు చల్ల మహేందర్ రెడ్డి ఆధ్వర్యములో సమ్మె నిర్వహించారు. ఈ సందర్భముగా అయన మాట్లాడుతూ ప్రభుత్వం వెంటనే గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని, చాలి చాలని జీతాలతో దుర్భరంగా గడుపుతున్న గ్రామ పంచాయితీ సిబ్బంది జీవితాలు కాపాడాలని లేనిపక్షంలో రాబోయే రోజుల్లో సమ్మెను ఉధృతంగా నిరవధిక సమ్మె ను కొనసాగిస్తామని హెచ్చరించారు.

ఈ కార్యక్రమంలో సంఘం మండల అధ్యక్షుడు ,ఉపాధ్యక్షులు ఎం.వెంకటస్వామి,రాపర్తి శ్రీకాంత్, మొహమ్మద్ వాజిద్,వెల్దండి రమేష్, కుసుమ రాజేష్, సంఘాల సరోజన, కొలిపాక మరియ, గడ్డం అరుణ, ధర్మసాగర్ మండలంలోని అన్ని గ్రామాల పంచాయితీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలన దినోత్సవం పోస్టర్ విడుదల

నవతెలంగాణ-మట్టెవాడ

జాతీయ నులిపురుగుల దినోత్సవాన్ని 20 జూలైన అన్ని డిపార్ట్‌మెంట్లు సమన్వయంతో పనిచేసి విజయవంతం చేయాలని వరంగల్ జిల్లా డిఎంహెచ్వో డాక్టర్ కె.వెంకటరమణ సిబ్బందిని కోరారు. జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి కార్యాలయంలో ఎన్డిడి పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నులి పురుగుల నిర్మూలన కోసం మండల్ లెవె ల్లో, గ్రామ లెవల్లో సమన్వయ కమిటీల ద్వారా ప్రజలకు అవగాహన కల్పించాలని సంబంధిత సిబ్బందికి శిక్షణ ఇవ్వాడం వలన ఈ కార్యక్రమానికి ముందు రోజు గ్రామాలలో దండోరా వేయించి ద్వారా ప్రజలకు తెలియజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎమునైజేషన్ అధికారి డాక్టర్ మధుసూదన్, డిప్యూటీ డెమోరాజ్ కుమార్, హెచ్ఇఓ విద్యాసాగర్‌రెడ్డి, ఫార్మసీ సూపర్వైజర్ సంబంధిత సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులు చదువులో గొప్పగా రాణించాలి

నవతెలంగాణ-హసన్‌పర్తి



నిరుపేద విద్యార్థులు చదువులో గొప్పగా రాణించాలని రోటరి క్లబ్ హనుమకొండ జిల్లా అధ్యక్షుడు అన్నం రవీంద్రనాథ్ అన్నారు. మండలంలోని జయగిరి ప్ర భుత్వ పాఠశాల విద్యార్థులకు రోటరీ క్లబ్ ఆధ్వర్యంలో నోట్ పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులందరికి రూ.25వేల విలువగల నోటుపుస్తకాలు, స్టేషనరీని రోటరీయన్ పైళ్ల మహిపా ల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ హనుమకొండ కోశాధికారి గంగోజుల నరేష్, రీజనల్ సెక్రటరీ మాదాల సతీష్ కుమార్, అంచూరి విజయ్‌కుమార్, హెచ్‌ఎం, మనబడి మన బాధ్యత కోఆర్డినేటర్ దోమ కుమార్, ఉపాధ్యాయ సిబ్బంది పాల్గొన్నారు.

గుండెపోటుతో పరపతి సంఘం అధ్యక్షుడి మృతి

నవతెలంగాణ-కాశిబుగ్గ

గ్రేటర్ వరంగల్ 19వ డివిజన్ కు చెందిన పద్మశాలి పరపతి సంఘం అధ్యక్షుడు బీజ్జ ఆంజనేయులు గుండెపోటుతో మృతి చెందారు. విషయం తెలిసిన వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ మంగళవారం ఆంజనేయులు మృతదేహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే నరేందర్ మాట్లాడుతూ ఆంజనేయులు మృతి బాధాకరమని, వారి కుటుంబానికి అండగా ఉంటామని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్ ఓని స్వర్ణలత భాస్కర్, ఆర్టిఏ సభ్యుడు గోరంట్ల మనోహర్, నాయకులు వేముల నాగరాజు, పద్మ గంగాధర్, భూక్య మోతిలాల్ నాయక్, క్యాతం రంజిత్, చిలువేరు పవన్, శ్రీనివాస్, సుదర్శన్, హరికుమార్, లక్ష్మీనారాయణ, రమేష్, సదానందం, తదితరులు ఉన్నారు.

సైనిక్ స్కూల్‌కు ఎంపికైన సెయింట్ థెరిసా విద్యార్థి

నవతెలంగాణ-నెక్కొండ

మండల కేంద్రంలోని సెయింట్ థెరీసా పాఠశాల విద్యార్థి దారావత్ వినయ్ కుమార్ 2023-24 విద్యా సంవత్సరానికి అశోక్‌నగర్ సైనిక్ స్కూల్లో ఐదవ తరగతి పరీక్షలో ఉత్తీర్ణత సాధించి ఆరవ తరగతికి సైనిక్ స్కూల్లో అడ్మిషన్ పొందారు. ఈ సందర్భంగా ఎస్సై ఎస్‌కే.జాన్‌పాషా పుష్పగుచ్ఛాన్ని అందించి అభినందనలు తెలియజేశారు. అనంతరం మాట్లాడుతూ విద్యార్థులలో ప్రతిభను పెంపొందించే విధంగా పాఠశాలలే మూలాధారాలని, ప్రతి పాఠశాలలోని విద్యార్థులకు, సర్వతోముఖాభివద్ధికి తోడ్పడేటువంటి విద్యాసంస్థలు ఎప్పటికీ కూడా ప్రగతిని సాధిస్తాయి, ఫలితాలను అందిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో సెయింట్ థెరీసా హెచ్‌ఎం చల్లా యాకుబ్ రెడ్డి, ఉపాధ్యాయులు లావణ్య శ్రావణి, శ్రీకాంత్, దేవేందర్, శ్రీనివాస్, సుధాకర్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

ఎస్సైగా సాయిబాబు బాధ్యతల స్వీకరణ

నవతెలంగాణ-భీమదేవరపల్లి

మండల కేంద్రంలోని ముల్కనూర్ పోలీస్ స్టేషన్ ఎస్సైగా ఎన్.సాయిబాబు మంగళవారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పనిచేసిన ఎస్సై మహేందర్ మామునూరు పోలీస్ స్టేషన్‌కు బదిలీ అయ్యారు. ఈ సందర్భంగా ఎస్ఐ మాట్లాడుతూ శాంతి భద్రతల పరిరక్షణ కోసం అందరూ సహకరించాలని కోరారు.

బీఆర్ఎస్ నుండి ద్రోహులను బహిష్కరించాలి

నవతెలంగాణ-పర్వతగిరి



బీఆర్ఎస్ పార్టీకి వ్యతిరేకంగా అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడుతున్న మండలంలోని చింత నెక్కొండకు చెందిన పల్లె పాటి రతన్‌రావు, ఏనుగల్ కు చెందిన బోయినపెల్లి యుగేంధర్‌రావులను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని పర్వతగిరి ఉద్యమనాయకులు కోరారు. మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంగళవారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మండలానికి చెందిన వీరిద్దరూ గతంలో బీఆర్ఎస్‌కు రెండుసార్లు మండల పార్టీ అధ్యక్షులుగాను, వరంగల్ వ్యవసాయ మార్కెట్ కమిటీలో వరుసగా డైరెక్టర్‌లుగా, మిషన్ కాకతీయ పనులలో కాంట్రాక్ట్ వర్క్ లు పొందడం, గ్రానైట్ క్వారీ కోసం సహాయం చేయడం, సబ్సిడీ ట్రాక్టర్ ఇవ్వడం, దాదాపు కోట్ల రూపాయల సీసీ రోడ్లు ఇవ్వడం ఎమ్మెల్యే ఆరూరి రమేష్ చేసిన తప్పా అని అడుగుతున్నామన్నారు. యుగేందర్‌రావు బోయినపెల్లి అనే ఇంటి పేరు మాత్రమే పెట్టుబడి అతనికి పెట్టుబడి అయిందని ఎత్తి చూపారు. యుగేందర్‌రావు 2008లో ఉద్యమంలో చేరగా రతన్‌రావు 2011లో చేరి వీరికున్న వికృతబుద్ధితో అతికొద్ది సమయంలోనే ఎమ్మెల్యే పేరు చెప్పుకుని పైకి వచ్చారన్నారు. మొదటి నుండి పార్టీలో ఉన్న వారి గురించి చెడుగా చెప్పడం వీరి అలవాటు ఈ క్రమం లో ఎమ్మెల్యే కు అబద్ధాలు చెప్పి దూరం చేశారని చెప్పారు. వీరిద్దరికీ కావాల్సింది కేవలం ప్యాకేజీలు, ఎన్నికల ముందు బ్లాక్ మెయిల్ చేసే అలవాటు ఉందని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో మండల యూత్ సీనియర్ నాయకులు బూర శ్యామ్ గౌడ్, సోషల్ మీడియా మండల కన్వీనర్ బొట్ల మధు, చింతనెక్కొండ ఉపసర్పంచ్ దర్నాజు దేవేందర్, మండల నాయకులు జంగిలి యాకయ్య,మిట్టపల్లి గోపాల్ రావు, గౌరారపు యుగేందర్, ముంజ శ్రావణ్,జీడి వలరాజు, దబ్బెట యాలాద్రి, నరేష్, రాపాక శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమిస్తా

నవతెలంగాణ-కాశిబుగ్గ

ఎవరెన్ని కుట్రలు చేసినా బడుగు బలహీన వర్గాల హక్కుల కోసం ఉద్యమిస్తూనే ఉంటానని తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు నాయిని భరత్ అన్నారు. గ్రేటర్ వరంగల్ 16వ డివిజన్ లోని ధర్మారంలో మంగళవారం ఏర్పడు చేసిన విలేకరుల సమావేశంలో నాయిని భరత్ మాట్లాడుతూ తెలంగాణ బీసీ సంక్షేమ సంఘం వరంగల్ ఉమ్మడి జిల్లా అధ్యక్షుడిగా ఉన్న తనను సంఘం రాష్ట్ర అధ్యక్షుడు నరేందర్ గౌడ్ అకారణంగా పదవి నుండి తొలగించడం బాధాకరమన్నారు. బీసీనాయకుడిగా ఎదగకుండా, ప్రశ్నించే గొంతును అణిచివేయాలనే ధోరణితో ఈ కార్యక్రమానికి వడి కట్టారని భరత్ మండిపడ్డారు. ఎవరు ఎన్ని విధాలుగా ప్రయత్నించిన ప్రజల కోసం ప్రజా సమస్యల కోసం పోరాడటానికి మరో వేదిక సిద్ధం చేసుకుంటానని భరత్ అన్నారు.

ఆర్‌పీఐ పార్టీ జెండా ఎగరవేస్తాం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

కేసిఆర్ ప్రభుత్వాన్ని గంతే దించడానికి ప్రతి కార్యకర్త కంకణబుద్ధులై పని చేయాలని ఆర్‌పిఐ రాష్ట్ర అధ్యక్షులు పసుల రవికుమార్, గారడి మాటలు మాటలతో ప్రజలను మభ్యపెడుతున్న కేసీఆర్ మెడలు వంచి గద్దె దించే వరకు పోరాడాలన్నారు. ఆర్‌పీఐ పార్టీ కేంద్ర మంత్రులు పర్యటన విజయవంతం చేసిన తెలంగాణ రాష్ట్ర ఆర్పిఐ పార్టీ నాయకులకు కార్యకర్తలకు పేరుపేరునా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీ జీ.వెంకటస్వామి, జాతీయ కమిటీ నాయకులు పేరం శివనాగేశ్వరరావు, కొంపల్లి దాసు, జాతీయ నాయకులు రాష్ట్ర నాయకులు తదితరులు పాల్గొనడం జరిగింది.

రాహుల్ గాంధీపై కేటీఆర్ విమర్శలు సరికాదు

నవతెలంగాణ-కాజీపేట

కాంగ్రెస్‌పార్టీ నాయకులు మాజీ ఐసీసీ అధ్యక్షులు రాహుల్ గాంధీ పై మంత్రి కేటీఆర్ చేసిన విమర్శలను తీవ్రంగా ఉమ్మడి వరంగల్ జిల్లా మాజీ డిసిసి బి చైర్మన్ జంగా రాఘవరెడ్డి అన్నారు. కాజీపేట మీడియా పాయింట్ నందు మంగళవారం ఏర్పాటు చేసిన సమావేశంలో జంగా రాఘవరెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ఇచ్చిన సోనియాగాంధీ కుమారుడు రాహుల్ గాంధీపై కేటీఆర్ వ్యక్తిగత విమర్శలు చేయడం సరికాదని, రాబోయే కాలంలో ప్రజలే వారికి బుద్ధి చెప్తారన్నారు. దేశం కోసం గాంధీ కుటుంబం చేసిన త్యాగాలు ప్రజలందరికీ తెలుసని, రాష్ట్ర ప్రజలు కల్వకుంట్ల కుటుంబంమోసం చేస్తుందన్నారు.రాష్ట్రంలో 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామని చెబుతున్న రాష్ట్ర ప్రభుత్వం విద్యుత్ పై చర్చలు తప్పుదోపట్టించడానికి వ్యక్తిగత విమర్శలకు పాల్పడుతుందన్నారు. కల్వకుంట్ల కుటుంబం గత చరిత్ర రాహుల్‌గాంధీ కుటుంబ చరిత్ర నేపథ్యంపై బహిరంగ చర్చకు కేటీఆర్ సిద్ధమాఅన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు జక్కుల రవీందర్ యాదవ్, విజయ శ్రీ రాజలి, మాజీ కార్పొరేటర్ తొట్ల రాజు యాదవ్, నాయకులు గుర్రపు కోటేశ్వర్, బోయిని కుమార్ యాదవ్, కాంటెస్ట్ కార్పోరేటర్లు మండల సమ్మన్న, సందెల విజయ్, ఇమ్మడిబాబు, నాగరాజు, రాజిరెడ్డి, బైరిలింగం, మహేందర్ రెడ్డి, మహీముదు, మహేందర్ రెడ్డి, సత్యవరం మధుకర్, శేఖర్, భాస్కర్, ప్రభాకర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

అగ్రవర్ణాల ఆధిపత్యం కొనసాగించడానికే ఆరూరిపై అసమ్మతి రాగం

టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు బండి సతీష్

నవతెలంగాణ-వర్ధన్నపేట



ఎవరెన్ని కుట్రలు, కుయుక్తులు పన్నినా ఆరూరి ని ఆపలేరనీ టిఆర్ఎస్ రాష్ట్ర యువ నాయకులు బండి సతీష్ అన్నారు. మంగళవారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ జనం మధ్యలో, జనం గుండెల్లో కెసిఆర్ కేటీఆర్ లా ఆశీస్సులతో తిరుగులేని నాయకుడిగా నిలిచిన వ్యక్తి ఆరూరి రమేష్ అన్నారు. పేద, బడుగు బలహీన వర్గాలు అన్ని ఒక్కటై ఆరూరిని మాభుజస్కంధాలపై మోసి గెలిపిస్తామన్నారు. పేదల కష్టాన్ని దోచుకునే రాబందులే ఆయనపై అసమ్మతి రాగం లేవనెత్తాయనీ మండిపడ్డారు. ఆరూరి గట్టుమల్లు ఫౌండేషన్ ద్వారా ఎన్నో సేవా కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన నాయకుడు ఆరూరి రమేష్ అన్నారు.

దొంగల హల్ చల్



నవతెలంగాణ-బయ్యారం

మండల కేంద్రంలోని బస్టాండ్ సెంటర్‌లో గల రెండు షాపులలో సోమవారం అర్ధరాత్రి దొంగలు చోరీకి యత్నించారు. అందులో ఆదిత్య ఎలక్ట్రానిక్స్, హెూమ్ సీడ్స్ షాపులో దొంగలు కొంత సామాగ్రితో పాటు, నగదు దోచుకున్నారు. షాపుల యజమానులు శెట్టి ఉమేష్, కోదు మూరి విజయ్ మంగళవారం ఉదయం షాపులను ఓపెన్ చేసేందుకు రాగా తాళాలు పగల గొట్టి ఉన్నాయని, అలాగే షాపులోని వస్తువులు చిందరవందర పడి ఉండడంతో పోలీసులకు తెలియజేసినట్లు తెలిపారు. దీంతో పక్క షాప్‌లో ఉన్న సిసి కెమెరాలు పరిశీలించి చూడగా గుర్తు తెలియని దొంగలు షాప్ తాళాలు పగలగొట్టి చోరీ చేసిన దశ్యాలు రికార్డ్ అయ్యాయి. ఈ సంఘటన పై బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేయగా ఆదిత్య షాపులో 15,500 సామాగ్రి, 3000 రూపాయల నగదు దొంగలించినట్లు, మరొక షాపులో దొంగతనానికి ప్రయత్నించినట్లు ఎస్ఐ ఉపేందర్ తెలిపారు.

ఆటోనగర్‌కు స్థలం కేటాయించాలని మెకానిక్‌లు మంత్రి ఎర్రబెల్లికి వినతి

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు పట్టణంలో టు వీలర్ మెకానిక్ యూనియన్ కు స్థలం కేటాయించాలని కోరుతూ మంగళవారం మెకానికుల గౌరవ అధ్యక్షుడు జడ్పీటీసి మంగళపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావును హన్మకొండలో మర్యాదపూర్వకంగా కలిశారు. వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మంగళపల్లి శ్రీనివాస్, టూవీలర్ మెకానికల్ యూనియన్ అధ్యక్షుడు పాషా, సీనియర్ మెకానిక్ వినయ్లతో కలిసి మాట్లాడుతూ మెకానిక్‌ల యూనియన్ భవనం కోసం, ఆటోనగర్ కోసం స్థలం కేటాయించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. మంత్రికి మెకానికులు, వారి కుటుంబాలు పరిస్థితుల గుర్తించి ప్రభుత్వ పథకాల్లో ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు. మంత్రి సానుకూలంగా స్పందించి తొర్రూర్ తాసిల్దార్‌కి ఫోన్ చేసి మెకానికుల ఇండ్ల స్థలాలు, ఆటోనగర్ కోసం స్థలము కేటాయింపులు చేయాలని ఆదేశించినట్లు శ్రీనివాస్ తెలిపారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు ఎండి పాషా, యూనియన్ సభ్యులు మంత్రి ఎర్రబెల్లికి కృతజ్ఞతలు చెప్పి, రాబోయే ఎన్నికల్లో తాము మీ వెన్నంటే ఉంటామన్నారు. వీరి వెంట ప్రసాద్, శేషు, వరుణ్ కుమార్, గోపి, వేణు, నవీన్, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ ఉద్యోగులు న్యాయమైన డిమాండ్లను నెరవేర్చాలి







నవతెలంగాణ-బచ్చన్నపేట

స్థానిక బచ్చన్నపేట మండలంలోని ఎంపిడివో కార్యాలయం ఎదుట రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా పంచాయితి సిబ్బందికి ఎన్‌హెచ్‌ఆర్‌సీ జనగామ జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ జంగిటి నరేష్, జిల్లా అధ్యక్షుడు జలంధర్‌లు సంఘీభావం తెలిపారు. ఆనంతరం జంగిటి నరేష్ మాట్లాడుతూ పంచాయితి సిబ్బంది కోరుతున్న న్యాయపరమైన డిమాండ్ చేసారని తెలంగాణ రాష్ట్రం ఏర్పడితే ఉద్యోగాలు వస్తాయని నమ్మించి అధికారంలోకి వచ్చిన బారస ప్రభుత్వం ఈ రోజు ధర్నాలు రాస్తారోకోలు రీలే నిరాహార దీక్షలు చేస్తున్నప్పటికీ కార్మికులను పట్టించుకోవడం లేదన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎన్‌హెచ్‌ఆర్‌సీ అధ్యక్షుడు జలంధర్‌లు, జిల్లా కార్యవర్గ సభ్యులు, సిబ్బంది పాల్గొన్నారు.

కొత్తగూడ : జీవో నెంబర్ 51 ని రద్దుచేసి 8 గంటల పని దినాన్ని అమలు చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ కార్మికులు చేపట్టిన సమ్మె మంగళవారం 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా గ్రామ పంచాయతీ కార్మికులకు మద్దతుగా నిలుస్తున్న ఐఎఫ్‌టియు సంఘం గోడపత్రికలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా గ్రామపంచాయతీ కార్మిక జేఏసీ అధ్యక్షులు గుగ్గిళ్ళ వెంకన్న మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులకు కనీస వేతనంగా పంతొమ్మిది వేల రూపాయలు చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సిబ్బంది రమణయ్య, సాంబయ్య, వెంకటేష్, బిక్షపతి, మల్లమ్మ, కృష్ణ, వేణు, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గార్ల : పల్లెల్లో పారిశుధ్య పనులు చేస్తున్న గ్రామ పంచాయతీ కార్మికుల పట్ల ప్రభుత్వం వివక్షత విడనాడి సమస్యలను పరిష్కరించాలని లేనియెడల సమస్యలు పరిష్కరించేంత వరకు సమ్మె కొనసాగిస్తామని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్, కన్వీనర్ శ్రీనివాసరావులు అన్నారు. గత రెండు వారాలుగా గ్రామపంచాయతీ కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మెలో భాగంగా మంగళవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఆవరణంలో తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయిస్ అండ్ వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ కార్మికుల చేపడుతున్న సమ్మెకు సంఘీభావం తెలిపి మాట్లాడారు. నిత్యవసర వస్తువుల ధరలు అధికంగా పెరగడం వలన గ్రామ పంచాయతీ కార్మికుల కుటుంబాలు జీవనం కొనసాగి కొనసాగించే లేని పరిస్థితిలో ఉన్నారని పెరిగిన ధరలకు అనుగుణంగా వారికి వేతనాలు చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ సమ్మెలో సంఘం రాష్ట్ర రాష్ట్ర నాయకులు బండ్ల అప్పిరెడ్డి మండల అధ్యక్షకార్యదర్శులు పి.దాస్ దస్తగిరి, పి.రమేష్, భద్రు, శ్రీను ఉన్నారు.

బిఎస్పీ, వ్య.కా.సలు సంఘీబావం

గ్రామ పంచాయతీ కార్మికుల సమ్మెకు బి ఎస్పీ మండల అధ్యక్షుడు అజ్మీర బన్సీలాల్, తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి వంగూరి పెద్ద వెంకటేశ్వర్లులు సంఘిభావం తెలిపి మాట్లాడారు. సమ్మెపట్ల నిర్లక్ష్యం విడనాడి సమస్యల పరిష్కారానికి కృషి చేయాలన్నారు.

బయ్యారం : జీపీవర్కర్స్ న్యాయమైన డిమాండ్లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం తక్షణమే పరిష్కరించాలని సిఐటియు రాష్ట్ర కార్యదర్శి పాలడుగు సుధాకర్ అన్నారు. మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది చేస్తున్న నిరవధిక సమ్మె 13వ రోజు మద్దతుగా ఆయన సంఘీభావం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామ పంచాయతీలో పనిచేస్తున్న సిబ్బంది మొత్తాన్ని పర్మినెంట్ చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియూ మండల కన్వీనర్ వల్లాల వెంకన్న గ్రామ పంచాయతీ వర్కర్స్ ఆదిశేషులు, వెంకట్ రెడ్డి, ఐలయ్య, అఖిల్, చారి, వెంకన్న, రేణుక, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : జీపీ కార్మికులను ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించాలని సిఐటయూ జిల్లా నాయకులు కుమ్మరి గుండ్ల నాగన్న కోరారు మంగళవారం ఎంపీడీవో కార్యాలయం వద్ద 13వ రోజు సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల శిబిరాన్ని నాగన్న, ఐఎఫ్టియు జిల్లా నాయకులు గుజ్జు దేవేందర్ సందర్శించి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడారు. గతఅనేక సంవత్సరాలుగా తక్కువ వేతనం తీసుకొని వెట్టిచాకిరి చేయించడం జరుగుతుందన్నారు. తక్షణమే ఈ రాష్ట్ర ప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులను పిలిచి చర్చించాలని లేనియెడల రేపు రాబోయే కాలంలో అన్ని కార్మిక సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ఆందోళన పోరాటలు చేస్తామని వారు హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అశోక్, సుధాకర్, వీరన్న,మల్సూరు, వెంకన్న, వీరేందర్, ఎల్లయ్య పాల్గొన్నారు.

పెద్దవంగర : గ్రామ పంచాయతీ సిబ్బందిపై ప్రభుత్వ వైఖరి నిరసిస్తూ, మండల కేంద్రంలో మంగళవారం గ్రామ పంచాయతీ సిబ్బంది భిక్షాటన చేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల అధ్యక్షుడు కుమారస్వామి మాట్లాడుతూ నాలుగు నెలల నుంచి గ్రామ పంచాయతీ సిబ్బందికి వేతనాలు ఇవ్వకుండా రాష్ట్ర ప్రభుత్వం తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నారని తెలిపారు. ప్రభుత్వం వెంటనే జీపీ కార్మికుల సమస్యలను పరిష్కరించాలన్నారు. లేనిపక్షంలో రాబోయే రోజుల్లో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో జీపీ కార్మికులు నిరసన వ్యక్తం చేశారు. కార్యక్రమంలో జీపీ కార్మికులు పాషా, యాకయ్య, ఎల్లమ్మ, యాకమ్మ, అశోక్, చంద్రయ్య తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు :మండలంలోని వివిధ గ్రామాలకు చెందిన గ్రామపంచాయతీ సిబ్బంది 13వ రోజు సమ్మె చేస్తున్న సందర్భంగా సంఘీభావం తెలిపి కాంగ్రెస్ పార్టీ మీకు అండగా ఉంటుందని మహిళా కాంగ్రెస్ జిల్లా అధ్యక్షురాలు నూనవత్ రాధ అన్నారు. మంగళవారం కార్యకర్తలతో కలిసి వారి సమస్య పరిష్కరించాలని సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాబోయే కాంగ్రెస్ ప్రభుత్వంలో వారి న్యాయపరమైన డిమాండ్లను నెరవేరుస్తామని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు గొల్లపల్లి ప్రభాకర్, మండల అధికార ప్రతినిధి కుమ్మరికుంట్ల మౌనేందర్, టీపీసీసీ రాష్ట్ర ఎస్సీ సెల్ జాయింట్ కన్వీనర్ తూళ్ళ ప్రణయ్, మహబూబాబాద్ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు బాతుక స్వర్ణలత, కిసాన్ కాంగ్రెస్ మండల అధ్యక్షులు సలుగు పూర్ణచందర్, ఉపాధ్యక్షులు కిషన్ నాయక్, సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు హెచ్చు మల్లేష్, ఆకుల కొమురయ్య, నర్సయ్య, ఎన్ఎస్‌ఎస్‌యుఐ మండల నాయకులు పేరుమండ్ల సాగర్ మౌలానా తదితరులు పాల్గొన్నారు.

ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచాలి : కలెక్టర్

నవతెలంగాణ-మహబూబాబాద్

గ్రామాల్లో వర్తనాల్లో అవగాహన కార్యక్రమాలు చేపట్టి ఓటింగ్ నమోదు శాతాన్ని పెంచాలని జిల్లా కలెక్టర్ కెశాంక మంగళవారం జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాలులో కలెక్టర్ కె.శశాంక సహాయ కలెక్టర్ పింకేష్ కుమార్, అదనపు కలెక్టర్ (రెవెన్యూ) ఎం.డేవిడ్, ఈఆర్‌ఓలతో కలిసి స్వీప్ యాక్టివిటీస్, శిక్షణ కార్యక్రమం పై సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఓటింగ్ నమోదు శాతం పెంచేందుకు బూత్ లెవల్ అధికారులు, బూత్ లెవల్ సూపర్వైజర్స్ ఏవిధమైన జాగ్రత్తలు తీసుకోవాలి అనే దానిపై స్వీప్ యాక్టివిటీస్ పై నిర్వహించిన ట్రైనింగ్ కార్యక్రమంలో అధికారులకు పలు సూచనలు సలహాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ ఎల్.రమేష్, నోడల్ అధికారులు, తహసీల్దార్‌లు, డీస్ట్రిక్ట్ లెవల్, అసెంబ్లీ లెవల్ మాస్టర్ ట్రైనర్స్ పాల్గొన్నారు.

వేరిఫికేషన్ ప్రక్రియ త్వరగా పూర్తి చేయాలి...

జీవో నెంబర్ 58,59 దరఖాస్తుల వెరిఫికేషన్ ప్రక్రియ పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కె.శశాంక అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో అదనపు కలెక్టర్ (రెవెన్యూ).డేవిడ్ జి.ఓ.నెం.58,59 దరఖాస్తులలో పాటించాల్సిన నియమ నిబంధనలు, వచ్చిన దరఖాస్తుల విచారణను ఏ విధంగా చేపట్టాలి అనే అంశాలపై నోడల్ అధికారులతో, మునిసిపల్ కమిషనర్లు, తహసీల్దార్ సర్వేయర్ల లతో నిర్వహించిన అవగాహన సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ 58,59 జి.ఓ క్రింద జిల్లాలో మొత్తం దాదాపు 6,974 దరఖాస్తులు వచ్చాయని డాటా ఎంట్రీ, సర్వే చేసినపుడు నిర్మించిన స్థలం ఎంత ఉంది, మొత్తం స్థలం ఎంత ఉందో చూసుకోవాలని అబ్జెక్షన్, అన్‌అబ్జెక్షన్ ల్యాండ్‌లలో నిర్మితమైన ఇండ్లను, ఖాళీగా ఉన్న స్థలాలను గుర్తించి వాటిలో నిబంధనలకు విరుద్ధంగా నిర్మించి ఉన్న కట్టడాలను గుర్తించి చర్యలు చేపట్టాలన్నారు. సరిగ్గా ఉన్నవాటిని వారికి సంబంధించిన గుర్తింపు పత్రాలను పరిశీలించి రెగ్యులరైజ్ చేయాలన్నారు. 59 జి.ఓ క్రింద నివాస యోగ్యానికి అనువుగా ఉండి నిర్మాణం ఉంటేనే రెగ్యులర్ చేయాలని, కమర్షియల్‌గా నిర్మాణం చేపట్టినట్లైతే రిజెక్ట్ చేయాలన్నారు. మునిసిపల్ ప్రాంతాల్లో బిల్‌కలెక్టర్‌ల ద్వారా సర్వే చేపట్టాలన్నారు. పట్టణ ప్రాంతాల్లో నిర్మించిన ఇండ్లకు ఇళ్ల ప్రాంతాన్ని బట్టి మార్కెట్ విలువను నిర్ణయించి డబ్బులు కట్టించాలన్నారు. వ్యవసాయ భూమికి సంబంధించి అర్బనైజేషన్ కారణంగా ప్రజలు ఇళ్లస్థలాలుగా మార్చుకునే ప్రక్రియ జరుగుతుందని అలా కట్టుకున్న ఇళ్ళనిర్మాణాలపై అధికారులు దృష్టి పెట్టి వాటి స్థితిని రికార్డు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్.డి.ఓ ఎల్.రమేష్, నోడల్ అధికారులు, మునిసిపల్ కమిషనర్లు తహశీల్దార్‌లు, సర్వేయర్లు తదితరులు పాల్గొన్నారు.

నులి పురుగుల దినోత్సవ అవగాహన సదస్సు

నవతెలంగాణ-తొర్రూరు

పిల్లల్లో నులి పురుగుల నిర్మూలనకు అవగాహన కార్యక్రమాన్ని మున్సిపల్ కమిషనర్ పి.సరస్వతి మంగళవారం మెడికల్ ఆఫీసర్ మీరజ్, అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలతో నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ఒకటి నుంచి 19 ఏళ్లలోపు పిల్లలందరికీ ఆల్బెండజోల్ అందజేసేందుకు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ సనద్ధమైందని కావున అంగన్వాడీలు, ఆశా కార్యకర్తలు పిల్లలందరికీ ఆల్బెండజోల్ టాబ్లెట్లు వేయాలన్నారు. సంవత్సరానికి రెండుసార్లు ఆల్బెండజోల్ టాబ్లెట్లు పిల్లలకు అందించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ కట్టా స్వామి, కిరణ్, అంగన్వాడీ కార్యకర్తలు, ఆశాలు తదితరులు పాల్గొన్నారు.

విద్యారంగ సమస్యల పరిష్కారంలో ప్రభుత్వం విఫలం





నవతెలంగాణ-గూడూరు

విద్యారంగ, ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు ఈ సందర్భంగా యుఎస్‌పిఎస్ నాయకులు మాట్లాడుతూ ఎన్ఈపి, సిపిఎస్‌లను రద్దు చేసి, వెంటనే పిఆర్సి కమిషన్ ను నియమించాలన్నారు. జులై 2023 నుండి ఐఆర్ ప్రకటించి, కేజీబీవీ గురుకుల టీచర్లను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారుఐటీ మినహాయింపు పరిమితిని పెంచాలన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయ ఖాళీలను భర్తీ చెయ్యాలని బదిలీలు, పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూఎస్‌పిఎస్ నాయకులు బత్తుల శ్రీనివాస్, గజ్జి మల్లేష్, సోమా రవి, తేజవత్ రవీందర్, ఇస్లావత్ చందా, మల్లయ్య, పాపయ్య, సులోచన, భద్రాసింగ్, యాకా లక్ష్మీ పాల్గొన్నారు.

బయ్యారం : ప్రభుత్వం ప్రజలను మోసం చేసిందని, విద్యారంగ సమస్యల పరిష్కారంలో పూర్తిగా విఫలమైందని టీఎస్ యూటిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్.కె యాకుబ్, టీపీటీఎఫ్ జిల్లా అధ్యక్షులు చుంచు శ్రీశైలం, టిటిఎఫ్ జిల్లా అధ్యక్షులు రూప్లానాయక్ అన్నారు. ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా మంగళవారం మండల కేంద్రంలో బైక్ ర్యాలీ నిర్వహించారు. స్థానిక బాలుర ఉన్నత పాఠశాల నుంచి మెయిన్ రోడ్ సెంటర్ వరకు ర్యాలీ నిర్వహించిన అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. ఈ కార్యక్రమంలో టిటిఎఫ్ ప్రధాన కార్యదర్శి బి.రాంజీ, ఏటిఎఫ్ జిల్లా నాయకులు కృష్ణ, నాయకులు రమణమ్మ, ఎస్.కె మీరా, వెంకన్న, కౌసల్య, అరుణ, రవీందర్, మాంగిలాల్, దస్తగిరి, బి.లక్ష్మయ్య, ఆర్. ప్రవీణ్, ఎన్. సుధాకర్, జి.కిషన్, కె.వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

తొర్రూరు : రాష్ట్రంలో సీపీఎస్ విధానాన్ని రద్దుచేసి ఓపిఎస్ విధానాన్ని పునరుద్ధరించాలని ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ సభ్యులు ఏ మురళీకృష్ణ, పి. విష్ణు వర్ధన్ రెడ్డి అన్నారు.మంగళవారం తొర్రూర్ డివిజన్ కేంద్రంలో యూఎస్పీసీ తొర్రూర్ డివిజన్ స్టీరింగ్ కమిటీ ఆధ్వర్యంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం జరిగిన సమావేశంలో యూఎస్పిసి స్టీరింగ్ కమిటీ సభ్యులు ఏ మురళీ కృష్ణ, పి విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ పిఆర్సి కమిషన్ వేసి మధ్యంతర భృతిని వెంటనే ప్రకటించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా బాధ్యులు సోమారపు ఐలయ్య, వి.నరేందర్, కొలుపుల శ్రీనివాస్, కొండ నాగమల్లయ్య, కుంట కొమ్ము బిక్షపతి, సూరం ఉపేందర్ రెడ్డి, సైదులు, యాకయ్య, వంశీకృష్ణ, దర్గయ్య, తిరుమలేష్, రమేష్, వెంకటేశ్వర్లు, రవీందర్, వేణు, కుమార్, స్వామి, విజయ్, సురేష్, రంజిత్, రమేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ : ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి సమ్మె ఏకైక మార్గం అని యుఎస్‌పిసి రాష్ట్ర నాయకులు ఎస్ మల్లారెడ్డి సిద్దోజ్ కవిత అన్నారు. మంగళవారం ఉపాధ్యాయ పోరాట సంఘాల కమిటీ ఆధ్వర్యంలో డివిజన్ పరిధిలో పాత జిల్లా అధికారి కార్యాలయం నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు ద్విచక్ర వాహన ర్యాలీ నిర్వహించి అనంతరం ఏర్పాటు చేసిన సమావేశానికి యూఎస్‌పీసీ మండల బాధ్యులు సంజీవ,రాచకొండ ఉపేం దర్, చాగంటి ప్రభాకర్ అధ్యక్షవర్గంగా వ్యవహరించారు. రాష్ట్ర నాయకులు మల్లారెడ్డి, కవిత మాట్లాడారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి విద్యకు అత్యధిక నిధులు కేటాయించాలని, ఈ వివక్ష తగదన్నారు. ఈ కార్యక్రమంలో తండా సదానందం, బలాస్టి రమేష్, బద్రు నాయక్, శ్రీనివాస్, సజ్జనము విద్యాసాగర్, హరి, ప్రవీణ్, ప్రసాద్, సంగ శ్రీనివాస్, రవి,పి నాగముని, కుమార్, లక్ష్మయ్య, కొడేం శ్రీనివాస్, రాజు, మోహన్, సురేష్, డి.వీరన్న, ప్రవీణ, రఫీక్, నరేష్, యుగెందర్, బి.సురేష్, రంజిత్, తదితరులు పాల్గొన్నారు.

స్కూల్ బ్యాగులు నోటు పుస్తకాలు పంపిణీ

నవతెలంగాణ-నర్సింహులపేట

ప్రార్థించే పెదవుల కంటే సాయం చేసే చేతులు మిన్న అనే సంకల్పంతో అనాథలు, వృద్ధులు, నిరుపేద బాలబాలికలకు సహాయం చేసే సదుద్దేశంతో ఏర్పాటు చేసుకున్న షిరిడి సాయి సేవా ట్రస్ట్ వరంగల్ వారి ఆధ్వర్యంలో పేద మధ్యతరగతి విద్యార్థుల విద్యాభివద్ధికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు. గత తొమ్మిది సంవత్సరాలుగా మారుమూల ప్రాంతాలలో ఉన్న ప్రభుత్వ పాఠశాలలోని విద్యనభ్యసిస్తున్న విద్యార్థులకు బ్యాగులు, వాటర్ బాటిల్లు, నోట్ పుస్తకాలు,బిస్కెట్లు పంపిణీ చేస్తున్నట్లు సేవా సమితి ట్రస్టు సభ్యులు పేర్కొన్నారు. మంగళవారం నర్సింహులపేట మండలంలోని అజ్మీరతండా, నరసింహాపురంబంజరలో గ్రామ శివారు లాలి తండా, జగ్గుతండా గ్రామ శివారు ఇల్లందకుంట తండా ప్రాథమిక పాఠశాలలోని విద్యనభ్యసిస్తున్న సుమారు 100 మంది విద్యార్థులకు స్కూల్ బ్యాగ్స్ ,నోట్ పుస్తకాలు, వాటర్ బాటిళ్ల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ అన్ని దానాల్లోకెల్లా విద్యా దానం గొప్పదని కొనియాడారు. ఈ కార్యక్రమంలో షిరిడి సాయి సేవా ట్రస్టు వరంగల్ సభ్యులు అనిత, లలిత, మధులిక, రమ్య, టిఫిటీఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పులిచింతల విష్ణువర్ధన్ రెడ్డి, మండల అధ్యక్ష కార్యదర్శులు క్రాంతి కుమార్, వేణుగోపాల్, మోహన్, ఐతే కృష్ణ పలువురు పాల్గొన్నారు.

విద్యుత్ పై బీఆర్ఎస్ తప్పుడు ప్రచారం చేస్తుంది

టీపీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు

నవతెలంగాణ-తొర్రూరు

రాష్ట్రంలో రైతులకు 24 గంటల ఉచిత విద్యుత్ ఇస్తున్నామన్న అధికార పార్టీ మాటలు బూటకమని, వారి తప్పుడు ప్రచారాలు ఒక్కొక్కటిగా బయటపడుతున్నాయని వాటిని ప్రజలు గమనిస్తున్నారని టీపీసీసీ మాజీ సభ్యులు ముత్తినేని సోమేశ్వరరావు అన్నారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. టిపిసిసి సభ్యులు రేవంత్ రెడ్డి కరెంటు కొనుగోలులో అధికార పార్టీ చేస్తున్న కుంభకోణాలపై మాట్లాడితే వాటిని వక్రీకరించారని, అధికార పార్టీ నాయకులు నిరాశ, నిస్పృహతో పలుకుతున్నారని ఎద్దేవా చేశారు. రైతు వేదికలను పార్టీ కార్యకర్తలకు వాడుకుంటున్నారని ఆరోపించారు. 2004లో దివంగత ముఖ్యమంత్రి వైయస్ రాజశేఖర్ రెడ్డి ముఖ్యమంత్రి అయిన తర్వాత మొదటి సంతకం ఉచిత కరెంటు ఫైల్ పై చేశారని గుర్తు చేశారు. పాలకుర్తి నియోజకవర్గంలో అధికార పార్టీ నుండి కాంగ్రెస్ పార్టీలో భారీ చేరికలు ఉంటాయన్నారు. నియోజకవర్గంలో కాంగ్రెస్ తలుపులు తెరిస్తే బీఆర్ఎస్ ఖాళీ అవుతుందన్నారు. ఈ సమావేశంలో బీసీ సెల్ జిల్లా కార్యదర్శి మాచర్ల శ్రీనివాస్ గౌడ్, ఓబిసి మండల అధ్యక్షులు దీకొండ శ్రీనివాస్ గౌడ్, ఫతేపురం సర్పంచ్ గూడెల్లి వెంకన్న, వార్డు సభ్యులు ప్రతి కంఠం దేవేందర్ రాజు, ఎస్సీ సెల్ మండల ఉపాధ్యక్షులు రాంపల్లి రవి, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు ధారావత్ దేవేందర్ నాయక్, మండల ప్రధాన కార్యదర్శి బొలగాని శ్రీనివాస్ గౌడ్, మండల నాయకులు జూకంటి వెంకన్న, నలమాస అశోక్ గౌడ్, నలమాస వీరబాబు గౌడ్, తాండాల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ్ సర్వేక్షణ్ కార్యక్రమాన్ని పటిష్టంగా చేపట్టాలి

జిల్లా కలెక్టర్ కే.శశాంక

నవతెలంగాణ-మహబూబాబాద్

పటిష్టమైన చర్యలతో స్వచ్ఛ్ భారత్ మిషన్ కార్యక్రమాన్ని గ్రామాలలో అమలు చేయాలని జిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాలులో స్పెషల్ అధికారులు, ఎంపిడివో, ఎంపీవోలతో స్వచ్ సర్వేక్షణ్ గ్రామీన్ పై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రామాలలో పచ్చదనం పరిశుభ్రతకు పటిష్టమైన చర్యలు చేపట్టి ప్రజలకు అవగాహన కల్పించి పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించాలన్నారు. గ్రామాలలో ఎప్పటికప్పుడు చెత్తను రోజువారీగా సేకరించి డంపింగ్ యార్డులో వేయాలని,మురికి నీరు నిల్వ ప్రదేశాలను గుర్తించి నీరు నిల్వకుండా చర్యలు చేపట్టాలని, ప్రజలకు అవగాహన కల్పించేందుకు పారిశుద్ధ్య కార్మికులతో తెలియచెప్పి అటువంటి సమస్యలు పునరావృతం కాకుండా చూడాలనున్నారు. పనులరికార్డులను ఎప్పటికప్పుడు అధికారులు అప్డేట్ చేయాలని అభివద్ధి పనులను వేగవంతం చేయాలని, చేపట్టిన పనులయొక్క ఆవశ్యకతను ప్రజలకు తెలియజేయాలన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌డిఓ సన్యాసయ్య, జడ్పి సీఈఓ రమాదేవి, డిపిఓ నర్మద, వివిధ మండలాల ఎంపిడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.

జీవో నెంబర్ 46ను సవరించి న్యాయం చేయాలి

నవతెలంగాణ-గార్ల

తెలంగాణ రాష్ట్ర స్థాయి పోలీస్ రిక్రూట్‌మెంట్ బోర్డు భర్తీ చేసే స్పెషల్ పోలీస్ (టిఎస్ ఎస్ పి)కానిస్టేబుల్ ఉద్యోగాల భర్తీకి ప్రభుత్వం జారీ చేసిన జీవో నెం.46ను తక్షణమే సవరించాలని మానవ హక్కుల పరిరక్షణ సంస్థ జిల్లా కార్యదర్శి ఏసుమల్ల రాజశేఖర్ మంగళవారం ఒక ప్రకటనలో ప్రభుత్వాన్ని కోరారు. హైదరాబాద్,సైబరాబాద్,రాచకొండ కమిషనరేట్ల పరిధిలో 53శాతం పోస్టులు కేటాయించి, మిగిలిన జిల్లాలకు 47శాతం పోస్టులు కేటాయించడం అన్యాయమని దీనితో 130 పైగా మార్కులు వచ్చిన కూడా (కమీషనరేట్లు మినహా మిగతా జిల్లాల అభ్యర్థులకు టిఎస్‌ఎస్‌పి ఉద్యోగం రాకపోయే అవకాశం ఉందని ఈ నిర్ణయంతో అభ్యర్థులు తీవ్ర ఆందోళన చెందుతున్నారని చెప్పారు.

47శాతం పోస్టు ల్లో వేల మంది అభ్యర్థులకు కనీసం రిజర్వేషన్‌లలో కూడా ఒక్క పోస్టు దక్కకపోవడం శోచనీయం అని పోలీస్ అభ్యర్థుల ఆందోళనలు, అభ్యంతరాలను పరిగణలోకి తీసుకొని తక్షణమే ప్రభుత్వం జీవోను సవరించి అన్ని జిల్లాల టిఎస్‌ఎస్‌పి అభ్యర్థులకు సమ న్యాయం జరిగేలా చూడాలని నేను ప్రభుత్వాన్ని కోరారు.

బైండ్ల కులానికి కమ్యూనిటీ హాల్ వసతి కల్పించాలి

నవతెలంగాణ-నెల్లికుదురు

బైండ్ల కుల అభివృద్ధి కోసం ప్రత్యేక తీసుకొని ప్రతి జిల్లా కేంద్రంలో ఒక కమ్యూనిటీ హాల్ భవనం హాస్టల్ వసతి కల్పించాలని బైండ్లకుల సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి జిలకర యాలాద్రి ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు తర్వాత సకల జనులు సుబ్బండ జాతులు సబ్బండ కులాలు అభివృద్ధి చెందారు కానీ దళిత ఉప కులాల్లో భాగంగా బైండ్ల కులం మాత్రం సంక్షేమ పథకాలు అందకుండా ఇబ్బంది పడుతున్నారని, అన్ని కులాలకు కమ్యూనిటీ భవనాలు ఇచ్చారు బైండ్ల కులానికి కూడా స్థలాలు కేటాయించి ప్రతి జిల్లాకు ప్రతి మండలాన్ని కూడా బైండ్లకుల కమ్యూనిటీ హాలు హాస్టల్ వసతిని ప్రభుత్వం మంజూరుచేయాలని కోరారు.

మంత్రి దయాకరరావును కలిసిన సర్పంచ్ చిట్ల



నవతెలంగాణ-లింగాలఘనపురం

హైదరాబాద్‌లోని మంత్రి దయాకర్ రావు నివాసంలో మంగళవారం మర్యాద పూర్వకంగా నెల్లుట్ల గ్రామ సర్పంచ్ చిట్ల స్వరూప భూపాల్ రెడ్డి కలిశారు. ఈసందర్భంగా గ్రామ అభివృద్ధికి నిధులు మంజురు చేయాలనీ కోరగా మంత్రి సానుకూలంగా స్పందించి మంజూరు చేస్తానని చెప్పారు. వీరితోపాటు వార్డు సభ్యులు కె నర్సింహులు ఉన్నారు.

పొదుపు డబ్బులు కాజేశారని ధర్నా



నవతెలంగాణ-మహబూబాబాద్

ఈదుల పూసపల్లి గ్రామంలో డ్వాక్రా మహిళా సంఘాల డబ్బులు బ్యాంకులో వేయకుండా గ్రామ సీవోలు, బ్యాంకు మిత్ర ఆర్పీలు వారి సొంత అవసరాలకు వాడుకున్నా అని ఆరోపిస్తూ బ్యాంకు అధికారులు రావాలని గ్రామంలో డ్వాక్రా మహిళలు ధర్నా నిర్వహించారు. విషయం తెలిసి మెప్మ వారు లెక్కల కోసం వెలుగు అధికారులు వచ్చారు. దీంతో రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ధర్నా చేపట్టారు. పరిష్కరిస్తామని చెప్పడంతో ధర్నా విరమించారు. ఈ కార్యక్రమంలో గ్రామ నాయకులు, సిపిఎం పార్టీ టౌన్ కమిటీ సభ్యులు గౌనీ వెంకన్న, గీస గాని శ్రీనివాస్, పల్ల వెంకటరెడ్డి, కోల రాజు, దూపటి వినయ్, గౌని చిన్న వెంకన్న,రావుల గోవర్ధన్ రెడ్డి శ్రీరామ్ నాగన్న, పుట్ట గిరిబాబు, దొంతు వీరన్న, బొమ్మగని మల్లయ్య, బబ్బురి శ్రీను, శివ,గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

మా తండాకు రోడ్డు సౌకర్యం కల్పించాలి : సర్పంచ్

నవతెలంగాణ-నెల్లికుదురు

నల్లగుట్ట తండా గ్రామపంచాయతీ నుండి జాదు తండా మీదుగా ఆవులేక తండా బడి వరకు రోడ్డు సౌకర్యం కల్పించాలని ఆ గ్రామ ఉప సర్పంచ్ కళ్యాణ్ వార్డు సభ్యురాలు భారతి గోపాల్ కోరినట్లు తెలిపారు. మండలంలోని నల్లగుట్ట తండా నుండి జాదూతాండ తండా వలసలు నాటు వేసే నిరసన తెలిపి కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో నల్లగుట్ట తండా నుండి జాదు తండా మీదుగా డాంబర్ రోడ్డు పోతుందని రోడ్డు వెంబడి పెద్ద పథకాలు తీసి రోడ్డు ప్రక్కన ఉన్నటువంటి పెద్ద పెద్ద చెట్లను తొలగించి సంవత్సరం గడిచిన అప్పటికి ఇప్పటికీ ఆ పనులు మొదలు పెట్టకపోవడం ఆంతర ఏమిటి అని వారు ప్రశ్నిస్తున్నారు. ఈ తండాలో ఏ పిల్లలకైనా పెద్దలకైనా జ్వరం వచ్చినట్లయితే మండల కేంద్రానికి చేరాలన్న బురద గుంటలో పడి ఎక్కడ పోతామో ఏంప్రమాదం చోటు చేసుకుంటుందని తండావాసులు భయాందోళన గురవుతున్నట్లు తెలిపారు.వర్షాకాలంలో రైతులు వ్యవసాయం చేసుకోవాలంటే కనీసం మందు బస్తాలు తీసుకురావాలన్న ఆటో, బైకులు కానీ ఏ బురద గుంటలో పడిపోతాయి అనే భయంతో ఇబ్బందుల పాలు అవుతున్నామన్నారు. ఇప్పటికైనా సమయం అధికారులు ప్రజాప్రతినిధులు చొరవ తీసుకొని మా బాధలు తీర్చాలని కోరినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో తండావాసులు గుగులోతు లక్ష్మణ్, వెంకన్న, సురేష్, కొంతమంది తండావాసులు పాల్గొన్నారు.

ప్రిన్సిపాల్‌కు సన్మానం



నవతెలంగాణ-నెల్లికుదురు

నెల్లికుదురు ప్రభుత్వ జూనియర్ కళాశాలలో విధులు నిర్వహించి మహబూబాబాద్ బాలికల ప్రభుత్వ జూనియర్ కళాశాలకు బదిలీపై వెళ్లిన కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందంను మంగళవారం నాడు తెలంగాణ గవర్నమెంట్ లెక్చరర్స్ అసోసియేషన్ అధ్యాపక సంఘం నాయకులు కూన సతీష్ లాడే మహేందర్‌లు ఘనంగా సన్మానించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ సదానందం మాట్లాడుతూ అధ్యాపకులు వృత్తి నిబద్ధతతో పనిచేసి బడుగు, బలహీన వర్గాల పిల్లలకు నాణ్యమైన విద్యను అందించాలని, కళాశాలల అభివృద్ధికి సంఘ బాధ్యులు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహబూబాబాద్ టీజీఎల్ఏ సంఘ బాధ్యులు కూన సతీష్, మర్సకట్ల అనిల్ కుమార్, యనమల సుధాకర్, లడే మహేందర్, సుభాష్, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

మృతురాలి కుటుంబానికి ఆర్థిక సహాయం

నవతెలంగాణ-కేసముద్రం రూరల్

ఇనుగుర్తి మండల కేంద్రంలోని బీసీ కాలనీకి చెందిన కొమ్ము యాకయ్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా వారి కుటుంబాన్ని పరామర్శించిన కేసముద్రం వ్యవసాయ మార్కెట్ చైర్మెన్ నీలం సుహాసిని దుర్గేష్, మహబూబాబాద్ శాసన సభ్యులు శంకర్ నాయక్ పంపిన 5000రూపాయలను యాకయ్య కుటుంబానికి అందచేశారు. కార్యక్రమంలో భారాస కేసముద్రం మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్,ఇనుగుర్తి ఉప సర్పంచ్ గుండ్రపల్లి దేవేందర్,భారాస ఉపాధ్యక్షులు లింగాల శ్రీనివాస్,సోప్పరి శ్రీనివాస్, మాలి వెంకన్న, భిక్షం, నర్సయ్య వీరితో పాటు ముదిరాజ్ కులస్థులు పాల్గొన్నారు.

నెల్సన్ మండేలా స్ఫూర్తితో ఉద్యమిద్దాం : సీపీఎం



నవతెలంగాణ-మహబూబాబాద్

సమస్యల పరిష్కారం కోసం నెల్సన్ మండేలా స్ఫూర్తితో ఉద్యమించాలని సిపిఎం జిల్లా కమిటీ సభ్యులు కుర్ర మహేష్ పిలుపునిచ్చారు. నెల్సన్ మండేలా (18 జూలై,1918-డిసెంబర్ 5, 2013) దక్షిణాఫ్రికా మాజీ అధ్యక్షుడు ఆ దేశానికి పూర్తి స్థాయి ప్రజా స్వామ్యంలో ఎన్నికైన మొట్టమొదటి నాయకుడన్నారు. మంగళవారం మానుకోట పట్టణ కేంద్రంలో ప్రజా సంఘాల ఐక్య వేదిక ఆధ్వర్యంలో పట్టణ కార్యదర్శి వర్గ సభ్యులు చేపిరి యాకయ్య అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిదిగా సీపీఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు లికుర్ర మహేష్ పాల్గొని ప్రసంగించారు. జాతి వివక్షకు వ్యతిరేకంగా జరిపిన పోరాటంలో జరిగిన ఒక మారణకాండకు సంబంధించి 27 సంవత్సరాల పాటు "రోబెన్" అనే ద్వీపంలో జైలు శిక్షననుభవించాడన్నారు. 20వ శతాబ్దపు అత్యంత ప్రసిద్ధులైన ప్రపంచ నాయకులలో ఒకరని, నల్లజాతి సూరీడు అని తెలుగు వ్యాసాలలో ఈయనను గురించి వర్ణించారన్నారు. జాతి వివక్షతకు వ్యతిరేకంగా జరిపే పోరాటాలకు, వర్ణ సమానతకు నెల్సన్ మండేలా సంకేతంగా నిలిచాడన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శి సాయి కుమార్, మధు, ప్రజా సంఘాల నాయకులు నూనె శ్రీను, గుగులోతు సూర్య ప్రకాష్, సింహాద్రి, వెంకన్న, నాగేంద్ర, వీరన్న, రాకేష్ పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షణ పనులను పరిశీలించిన కలెక్టర్



నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలంలోని సిరిపురం గ్రామంలో చేపట్టిన స్వచ్ఛ సర్వేక్షణ పనులను జిల్లా కలెక్టర్ శివలింగయ్య అదనపు కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్ మంగళవారం సందర్శించి పరిశీలించారు.పనులను వేగవంతం చేయాలని ఆదేశించారు. వీరి వెంట సర్పంచ్ మర్రి లక్ష్మి భాస్కర్ రెడ్డి, జడ్పీ సిఈఓ వసంత, డిపిఓ రంగచారి ,డిఏఓ వినోద్, ఉద్యానవన శాఖ జిల్లా అధికారి లత, పిఆర్ డిఈ శ్రీనివాస్, ఏఈ శ్రీనివాస్, ఎంపిడిఓ మల్లికార్జున్, ఏపిఎం శంకరయ్య, సిసి శ్రీకాంత్ రెడ్డి, తదితరులు ఉన్నారు.

గడపగడపకు కాంగ్రెస్ మేనిఫెస్టోను వివరించాలి

మహబూబాబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళీ నాయక్

నవతెలంగాణ-నెల్లికుదురు

గ్రామాలలోని ప్రతి గడపగడపకు కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టో గురించి వివరించే బాధ్యత ప్రతి ఒక్కరు తీసుకోవాలని కాంగ్రెస్ పార్టీ మహబూబాద్ నియోజకవర్గ నాయకుడు డాక్టర్ మురళి నాయక్ అన్నారు. మండలంలోని సౌల తండ,బడి తండా గ్రామలలో గడప గడప పర్యటించి వారి సమస్యలను అడిగి తెలుసుకునే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధినేత రాహుల్ గాంధీ పై ఐటి శాఖ మంత్రి కేటీఆర్ అనుచిత వ్యాఖ్యలు చేయడం సరైనది కాదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదల పక్షాన నిలిచేది కాంగ్రెస్ పార్టీనే నని ప్రజలందరూ కాంగ్రెస్ పార్టీకి తోడుగా ఉండి గెలిపించుకోవాలన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి రాగానే ప్రజల పక్షాన నిలబడి, వారికి ఎల్లప్పుడూ అండగా ఉంటానని,వారి బాధ్యత తాను తీసుకుంటానని భరోసా ఇచ్చారు.ఈ కార్యక్రమంలో కాచికల్ గ్రామ పార్టీ అధ్యక్షులు ఇట్టి దేవేందర్ రెడ్డి, పిఎసిఎస్ డైరెక్టర్ బాలాజీ నాయక్,ఎర్రబెల్లి గూడెం గ్రామ పార్టీ అధ్యక్షులు పల్లె యాకన్న, సీనియర్ నాయకులు బండారి మల్లయ్య యూత్ మండల పార్టీ అధ్యక్షులు గోగుల అశోక్,మైనారిటీ మండల అధ్యక్షులు గౌస్, భాస్కర్, నాయకులు వెంకటేష్, రాజేందర్, శ్రీనివాస్, అమెరు, వాసు, మోహన్, శ్రీను, భిక్షపతి, యు గేందర్, సుధాకర్ నరేష్, తదితరులు ఉన్నారు.

సిహెచ్‌సి అధ్వర్యంలో సీతంపేటలో వైద్య శిబిరం

నవతెలంగాణ-గార్ల

ప్రస్తుతం వర్షకాలంలో సీజనల్ వ్యాధులు ప్రభలే అవకాశం ఉన్నందున ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలని సిహెచ్ సి వైద్య అధికారి రాజ్ కుమార్ జాదవ్ అన్నారు.మండలంలోని సీతంపేటగ్రామంలో గార్ల సిహెచ్‌సి హాస్పిటల్ అధ్వర్యంలో మంగళవారం ఏర్పాటు చేసిన ఉచిత వైద్య శిబిరాన్ని సర్పంచ్ బానోత్ లావణ్య చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా వైద్య శిబిరంలో 200 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులను పంపిణీ చేశారు.వర్షాకాలంలో కాచీ చల్లార్చి ఓడగట్టిన నీటిని త్రాగాలని ఏమైన అనారోగ్య సమస్యలు ఉంటే దగ్గరలో ఉన్న ప్రభుత్వం వైద్యశాలకు వెళ్ళి చికిత్స పొందాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ముల్కనూరు వైద్య అధికారి అవినాష్, వైద్యులు సాయి లక్ష్మి, నవ్య, బిఆర్ఎస్ నాయకులు జి.లక్ష్మణ్ నాయక్, టిటిఎఫ్ నాయకులు యం.శివ,వైద్య సిబ్బంది బుజ్జమ్మ,అనసూర్య,సడలిబాయి, సుందర్‌లాల్, తారా, నమ్మి పాల్గొన్నారు.

డీఎస్పీని కలిసిన లయన్స్ క్లబ్ సభ్యులు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

మహబూబాబాద్ కొత్త డీఎస్పీ సత్య నారాయణను కేసముద్రం లయన్స్ క్లబ్ బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సత్యనారయణ తిరిగి ఈ ప్రాంతానికి ప్రమోషన్ పై డీఎస్పీగా రావటం పట్ల లయన్స్ క్లబ్ బాధ్యులు హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో చార్టర్ ప్రెసిడెంట్ డా.చంద్రశేఖర్, యర్ధం శ్రీరాములు, మడి పెద్ధి వెంకటేష్, నల్లా కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ముక్తీశ్వరస్వామిని దర్శించుకున్న మాజీ సీబీఐ జేడీ లక్ష్మినారాయణ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్



శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి వారిని మాజీ సిబీఐ జేడీ లక్ష్మీనారాయణ మంగళవారం దర్శించుకున్నారు. దర్శ నం అనంతరం అమ్మవారి ఆలయంలో ఆలయ కార్యనిర్వహణ అధికారి మహేష్, ధర్మకర్తలు అడప సమ్మయ్య కామిడి రామ్ రెడ్డి, ఆరెల్లి సత్యనారాయణగౌడ్, శ్యాంసుందర్, ప్రశాంత్‌రెడ్డి, రాజయ్య, కలికోట దేవేందంల్ స్వామివారి శేష వస్త్రాలతో సన్మానించి అనంతరం అర్చకులు ఆశీర్వచనం చేసి స్వామి వారి తీర్థప్రసాదాలు అందించారు.

సమస్యలుంటే సంప్రదించండి

పీఎల్‌వీ వాలంటీర్‌లు

నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

మండలంలోని వివిధ గ్రామాలలో ఉన్న రైతులకు భూమి, వ్యవసాయ సంబంధిత సమస్యలుంటే పారా లీగల్ వాలంటీర్‌లను సంప్రదించాలని ఇటీవలే పారా లీగల్ వాలంటీర్‌లుగా నియమితులైన మంగళపల్లి శ్రీనివాస్, బండారి రామస్వామిలు తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని రైతు వేదిక ఆవరణలో వారు మాట్లాడారు. జిల్లాలోని ఉచిత న్యాయ సేవాధికార సంస్థ ద్వారా మండల కేంద్రంలోని రైతు వేదికలో పారా లీగల్ వాలంటీర్లుగా పని చేస్తున్నట్లు తెలిపారు. రైతులు వారి భూమి, వ్యవసాయ సంబంధిత ఎలాంటి సమస్యలు ఉన్నా ఉచిత న్యాయ సేవ సంస్థను సంప్రదించవలసిందని కోరారు. ఏదైనా సమాచారం కొరకు 8096961178, 9989096536 మొబైల్‌నెంబర్‌ల ద్వారా రైతు వేదికలకు వచ్చి సంప్రదించాలన్నారు. రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.



పరిమితికిమించి ప్రయాణం..!

ప్రమాదమని తెలిసినా పట్టించుకోని ప్రజలు

నవతెలంగాణ-మంగపేట

ఆటోల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలు ప్రమాదమని తెలిసినా ప్రజలు తమ అవసరాల గట్టెక్కించునేందుకు ప్రయాణిస్తున్నారు. వర్షాకాలం పంటల సీజన్ కావడంతో ప్రభుత్వ కార్యాలయాలు, బ్యాంకు, షాపుల్లో సరుకుల కొనుగోళ్ల కోసం మండల కేంద్రానికి చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చే ప్రజలు అవకాశం ఉంటే ఆర్టీసీ బస్సుల్లో లేకుంటే ఆటోల్లో ఇక్కడకు చేరుకుంటున్నారు. ఈక్రమంలోనే ఆటోల్లో ఓవర్లోడ్ ప్రయాణాలు చేయాల్సిన గత్యంతరం ఉండడంతో ప్రయాణం ప్రమాదమని తెలిసినా ఎక్కిరావడం తప్పడం లేదు. ఒక్కో ఆటోలో డ్రైవర్‌తో పాటు నలుగురు ప్రయాణించాలని ఆర్టీఏ నిభందనలున్నా అవేమి పట్టించుకోకుండా ఒక్కో ఆటోలో 10 నుండి 15 మందిని ఎక్కించుకుంటున్నారు. అన్ని అనుకూలిస్తే పర్వాలేదు కాని అనుకోని ఘటనలో ఆటో ప్రమాదానికి గురైతే కుటుంబాలు రోడ్డున పడే ప్రమాదముందని, ప్రయాణీకులు గుర్తించాల్సిన అవసరం ఉంది. ఓవర్‌లోడ్ ప్రయాణాలను నియంత్రించాల్సిన ఆర్టీఏ అధికారులు మండలంలో పర్యటించకపోవడంతో ఇలాంటి ఘటనలు నిత్యం జరుగుతున్నాయనేది సత్యం. మండల కేంద్రానికి నిత్యం చెరుపల్లి, కోమటిపల్లి, తొండ్యాల, నర్సాయిగూడెం, బుచ్చంపేట, తిమ్మంపేట, కమలాపురం, మల్లూరు, నర్సింహాసాగర్, చుంచుపల్లి, రాజుపేట తదితర గ్రామాల నుండి వందలాది మంది ప్రజలు ఆర్టీసీ, సొంత కార్లు, ఆటోల్లో, ద్విచక్ర వాహనాలపై వస్తుంటారు. ప్రధానంగా మంగపేట-భద్రాచలం ప్రధాన రహదారి కావడంతో వాహనాల రద్దీ తీవ్రంగా ఉంటుంది. ముఖ్యంగా ఇసుక లారీలు ఓవర్‌లోడ్‌తో వెళ్లడం గమనార్హం. దీంతో మండలంలో అధికంగా రోడ్డు ప్రమాదాలు సంభవిస్తుంటాయి. కనుక ఆటోల్లో ప్రయాణించే ప్రజలు తగు జాగ్రత్తలు తీసుకొని ప్రయాణించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ఆర్టీఏ అధికారులు సైతం ఆటోల్లో ఓవర్‌లోడ్ ప్రయాణాలపై దృష్టిసారించి ప్రమాదాలను నివారించాల్సిన అవసరం ఎంతైనా ఉంది.



పెరిగిన గోదావరి వరద ప్రవాహం

మేడిగడ్డ బ్యారేజీ 35గేట్లు ఎత్తివేత

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

అల్పపీడన ద్రోణి ప్రభావంతో రాష్ట్రవ్యాప్తంగా కురుస్తున్న వర్షాలకు కాళేశ్వరం వద్ద గోదావరి నీటి ప్రభావం పెరుగుతుంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టు భారీగా వరద నీరు వచ్చి చేరుతుండడంతో అధికారులు గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. మంగళవారం వరద ప్రవాహం పెరగడంతో మేడిగడ్డ బ్యారేజీ 35గేట్లు ఎత్తి నీటిని దిగువకు విడుదల చేస్తున్నారు. ఎగువ నుండి వస్తున్న వరద ప్రవాహం పెరిగి మేడిగడ్డ బ్యారేజీకి 22256 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో 35 గేట్లు తెరిచి 234280 క్యూసెక్కుల నీటిని దిగువకు వదులుతున్నారు. కన్నెపల్లి పంప్‌హౌస్ ద్వారా 4236 క్యూసెక్కుల నీటిని అన్నారం బ్యారేజ్‌కు తరలిస్తున్నారు. అధికారులు. మేడిగడ్డలో 97.70టీఎంసీలకు నీటి నిల్వ చేరింది. అన్నారం బ్యారేజీకి ఎగువనుండి 3454 క్యూసెక్కుల నీరు రావడం, కన్నెపల్లి పంప్ హౌజ్ ద్వారా 3454 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతోంది. దీంతో కాళేశ్వరం ప్రాజెక్టులో భాగంగా నిర్మించిన మేడిగడ్డ బ్యారేజీ, అన్నారం బ్యారేజీలు జలకలను సంతరించుకుని పర్యాటకులకు కనువిందు చేస్తున్నాయి.



డేంజర్ జోన్‌గా కాళేశ్వరం గోదావరి

పెరుగుతున్న నీటి మట్టం

నవతెలంగాణ-మహదేవపూర్

మహాదేవపూర్ మండలంలోని కాళేశ్వరం గోదావరి వద్ద క్రమక్రమంగా నీటిమట్టం పెరుగుతుందని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు. మహారాష్ట్రతో పాటు ఎగువన కురుస్తున్న భారీ వర్షాలకు గోదావరి ప్రణీత ఉధృతంగా రావడంతోకాళేశ్వరం వద్ద గోదావరి నీటిమట్టం 7.900 మీటర్ల వరకు పెరిగిందని, మరింత పెరిగే అవకాశం ఉందని 13 మీటర్ల వరకు పెరిగితే డేంజర్ జోన్‌గా ప్రకటిస్తామని సీడబ్ల్యూసీ అధికారులు తెలిపారు



కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీల ఎన్నిక

నవతెలంగాణ-కాటారం

చిద్నేపల్లి గ్రామపంచాయతీ పరిధిలో ఏఐసీసీ కార్యదర్శి మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీధర్‌బాబు ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ పంతకాని సమ్మయ్యల ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ కమిటీని, యూత్ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. గ్రామ శాఖ అధ్యక్షులుగా జోకంటి రమేష్, ఉపాధ్యక్షులుగా బుగ్గరపు మధు, కొరల్ల రాజయ్య, చీర శ్రీనివాస్, నీలాల సంపత్, ప్రధాన కార్యదర్శిగా నగురపు వెంకటయ్య, కార్యదర్శిగా పుట్టే చంద్రయ్య, సంయుక్త కార్యదర్శిగా బుర్రి శ్రీకాంత్, అధికార ప్రతినిధిగా కొడపాక రాములు, కోశాధికారిగా మంతెన వెంకటయ్య, సోషల్ మీడియా ఇన్చార్జిగా బోనాల సతీష్, గౌరవ అధ్యక్షులుగా అంగడి వెంకటేశ్వర్లు, గ్రామ యూత్ అధ్యక్షులుగా మంతెన రాజశ్రీను, ఉపాధ్యక్షులుగా బాల్నే రాకేష్, అడ్దూరి రాజు, నాగరాజు, గౌరవ అధ్యక్షులుగా బోనాల రమేష్, ప్రధాన కార్యదర్శిగా జోకంటి మధు, కార్యదర్శిగా మాచిడి సాగర్, గణేష్, రంజిత్, అధికార ప్రతినిధిగా మంతెన శేఖర్, కోశాధికారిగా గడ్డం ధనుష్, సోషల్ మీడియా ఇన్‌ఛార్జ్‌గా జాడి అజయ్, ముత్యాల అజయ్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈకార్యక్రమంలో ఎంపీటీసీ రవీందర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

జీపీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలి





ఎమ్మెల్యే సీతక్కకు వినతి

నవతెలంగాణ-ములుగు

గ్రామపంచాయతీ కార్మికుల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని ప్రజా సంఘాల జేఏసీ కన్వీనర్ ముంజాల భిక్షపతి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ కార్మికులు జిల్లా కేంద్రంలో భారీ ర్యాలీతో వెళ్లి ఎమ్మెల్యే సీతక్క క్యాంపు కార్యాలయం ముందు పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించి వినతిపత్రం అందించారు. ఈ కార్యక్రమంలో సంఘీభావంగా ప్రజా సంఘాల జేఏసీ చైర్మన్ ముంజల భిక్షపతిగౌడ్ మద్దతుగా పాల్గొని మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు గత 12 రోజులుగా కలెక్టర్ కార్యాలయం ముందు ధర్నా దీక్ష నిర్వహిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం ఎందుకు పట్టించుకోవడంలేదని ప్రశ్నించారు. ఇప్పటికైనా గ్రామ పంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించి వారు విధుల్లో చేరే విధంగా ప్రభుత్వం కృషి చేయాలన్నారు ఎమ్మెల్యే సీతక్క ఆగస్టులో జరగబోయే శాసనసభ సమావేశాల్లో గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలపై మాట్లాడాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు న్యాయమైనవని వారిది గొంతెమ్మ కోరికలు కావని భిక్షపతి అన్నారు. గ్రామపంచాయతీ కార్మికుల వల్లనే గ్రామాలకు అవార్డులు, రివార్డులు వస్తున్నాయన్నారు. ఈకార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్మికుల జిల్లా అధ్యక్షులు జితేంద్రచారి, జేఏసీ రాష్ట్ర సభ్యులు ఓరుగంటి రఘు, సదయ్య, సురేందర్, నాగరాజు, తదితరులు పాల్గొన్నారు.

పారిశుద్ధ పనులను అడ్డుకున్న జీపీ కార్మికులు

కాటారంలో: గత 13రోజులుగా తమ డిమాండ్ల పరిష్కారం కోరుతూ సమ్మె చేస్తూ ఉండగా కాటారం ఎంపీడీవో శంకర్‌నాయక్, ఎంపీఓ ఉపేంద్రయ్య, కార్యదర్శి షగిర్ ఖాన్‌లు ఇతర ప్రాంతాల నుండి కూలీలను తెప్పించి పారిశుద్ధ పనులను చేపిస్తుండగా విషయం తెలుసుకున్న సమ్మెలో ఉన్న పంచాయతీ కార్మికులు పనులను అడ్డుకున్నారు. చెత్తను తీసుకువెళుతున్న ట్రాక్టర్ ముందు కూర్చొని నినాదాలు చేస్తూ నిరసన వ్యక్తం చేశారు. తమ డిమాండ్ల కోసం సమ్మె చేస్తుంటే అధికారులు ఇతర ప్రాంతాల నుంచి కూలీలను తీసుకువచ్చి డబ్బులు ఇచ్చి పనులు చేయించడం సరికాదన్నారు. అధికారులు సహకరించాలంటూ మొర పెట్టుకున్నారు. మండలంలోని అన్ని పంచాయతీల సర్పంచ్‌లు తమకు మద్దతు ఇస్తున్నారని తెలిపారు. ఇబ్బందులకు గురి చేస్తే సమ్మెను ఉధృతం చేస్తామని ప్రభుత్వానికి జిల్లా నాయకులు హెచ్చరించారు. ఈకార్యక్రమంలో జిల్లా పంచాయతీ ముఖ్య సలహాదారులు దోమల శ్రీనివాస్, మెండ మల్లేష్, జిల్లా జేఏసీ ప్రధాన కార్యదర్శి శశికుమార్, సిఐటియు ఇనుగాల కొండయ్య జిల్లా జేఏసీ ప్రధాన సిఐటియు మండల అధ్యక్షులు పప్పుల లక్ష్మీనారాయణ, కోశాధికారి ఆత్మూరి రవి, కారోబార్లు పెనుగొండ సతీష్, చిగురు రాజు, మహేష్‌చౌదరి, మోసిన్. కార్మికులు లచ్చయ్య, రమేష్, మల్లయ్య, వెంకటి, అర్జున్, గౌరక్క, కమల అక్క, రాజేశ్వరి తదితరులు ఉన్నారు.

మంగపేటలో : గ్రామపంచాయతీ కారొబార్ల నిరవధిక సమ్మె మంగళవారం 13వ రోజుకు చేరింది. రాష్ట్ర కమిటీ పిలుపు నిరవధిక నిరసనకు దిగిన గ్రామ పంచాయతీ కార్మికులకు మండలంలోని అన్ని వర్గాల నుండి మద్దతు లభిస్తుంది. న్యాయమైన కార్మికుల కోర్కెలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నారు. మంగళవారం మండలంలోని నర్సాపురం బోరు గ్రామానికి చెందిన ప్రజలే పెద్ద ఎత్తున శిబిరానికి చేరుకుని తమ మద్దతు తెలిపారు. ఈసందర్భంగా సీపీఎం నాయకుడు ఎల్.ముత్యాలు మాట్లాడుతూ గ్రామపంచాయతీ కార్మికులు 13రోజులుగా సమ్మె చేయడంతో గ్రామాల్లో పారిశుద్యం పేరుకుపోయి ప్రజలు అనారోగ్యం బారిన పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వం కార్మికుల న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలని ముత్యాలు డిమాండ్ చేశారు. గ్రామ పంచాయతీ కార్మికుల సంఘం మండల అధ్యక్షుడు బొడ ఆదినారాయణ, ప్రధాన కార్యదర్శి మద్దెల లక్ష్మయ్య, జిల్లా జేఏసీ సభ్యులు చీకుర్తి కొమురెల్లి, కారొబార్లు మహేష్, వెంకటేశ్వర్లు, రామదాసు, శ్రీను, రవి, రాజు, మజీద్ ఖాన్, నిఖితలు పాల్గొన్నారు.

మహదేవ్‌పూర్‌లో: తమ సమస్యలను పరిష్కరించాలని, తమకు భద్రత కల్పించాలని, ప్రమాద బీమా కల్పించాలని, వేతనాలు పెంచాలని డిమాండ్ చేస్తూ గత 13 రోజుల నుండి సమ్మె చేస్తున్న గ్రామపంచాయతీ సిబ్బంది, వర్కర్లు, కారోబార్లు, మంగళవారం మండల కేంద్రంలో రాస్తారోకో నిర్వహించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు ఠాకూర్ కేసర్ సింగ్, ఐదు మండలాల ఇన్‌ఛార్జ్, రాజబాబు, నాయకులు మల్లయ్యతోపాటు మండలంలోని అన్ని గ్రామపంచాయతీ సిబ్బంది కార్మికులు పాల్గొన్నారు.

నేటి నుండి తొలిమెట్టు మండల రిసోర్స్‌పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమం

జిల్లా విద్యాశాఖ అధికారి జి పాణిని

నవతెలంగాణ-ములుగు



పాఠశాల విద్యాశాఖ ప్రతిష్టాత్మకంగా చేపట్టినటువంటి తొలిమెట్టు కొనసాగింపులో భాగంగా ఈనెల 19 నుండి మూడురోజులపాటు జిల్లా కేంద్రంలో మండల రిసోర్స్‌పర్సన్‌లకు శిక్షణ కార్యక్రమం నిర్వహించబడుతుందని జిల్లా విద్యాశాఖ అధికారి పాణిని మంగళవారం తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ప్రతి మండలం నుండి ఒక్కొక్క సబ్జెక్టుకు ఇద్దరు ఉపాధ్యాయులు చొప్పున మొత్తము 54 మంది ఉపాధ్యాయులకు 19 నుండి 21 వరకు మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలో శిక్షణ నిర్వహించడం జరుగుతుందని, గత విద్యా సంవత్సరంలో చేపట్టినటువంటి తొలిమెట్టు కార్యక్రమం ప్రాథమిక పాఠశాలలో విద్యార్థిని విద్యార్థుల యొక్క అభ్యసన ఫలితాల సాధనలో మంచి ఫలితాలు సాధించినందుకు గాను ఈవిద్యా సంవత్సరంలో కూడా తొలిమెట్టు కార్యక్రమాన్ని సాగించాలని రాష్ట్ర విద్యాశాఖ నిర్ణయం తీసుకొని ఈఆగస్టు నుంచి దీనిని ప్రారంభం చేస్తుందన్నారు. తరగతి గదిలో ఉపాధ్యాయుడు తప్పనిసరిగా పాఠ్యాంశ బోధనలో విధిగా పాఠ్యప్రణాళికను ఉపయోగించాలని, అదేవిధంగా బోధనోపకరణం తయారు చేసుకొని పాఠ్యాంశాలను ప్రతి విషయం కూడా విద్యార్థులకు సులభంగా అర్థమయ్యే రీతిలో, విద్యార్థికి ఆశించినటువంటి కనీస సామర్థ్యాల సాధనలో ఉపాధ్యాయుడు తగినంతగా సాధన చేసి తరగతి గదిని ప్రభావంతంగా నిర్వహించాలని అందు కుగాను ఉపాధ్యాయులకు పాఠ్యాంశ బోధనలో అనుసరించాల్సినటువంటి బోధన వ్యూహాలను ఉపాధ్యాయులకు అర్థమయ్యే విధంగా ఈశిక్షణ కార్యక్రమం ఉంటుందని డీఈవో తెలిపారు. తర్వాత 24 నుంచి ఆగస్టు ఒకటో తారీకు వరకు మండలంలో ఉన్నటువంటి ప్రతి ఉపాధ్యాయుడు కూడా ఏదో ఒక స్పెల్‌లో తప్పనిసరిగా శిక్షణకు హాజరై తొలిమెట్టు యొక్క లక్ష్యాలను అవగాహన చేసుకొని కనీస సామర్థ్యాలను, అభ్యసన ఫలితాలను, విద్యా ప్రమాణాల పట్ల పూర్తి అవగాహన కలిగి ఉండి వాటి సాధనకు తరగతి గదిలో కృషి చేసే విధంగా ఉపాధ్యాయులను ఈశిక్షణ తయారు చేస్తుందని తెలిపారు. అనంతరం తొలిమెట్టు జిల్లా సమన్వయకర్త సమగ్ర శిక్ష క్వాలిటీ కోఆర్డినేటర్ బద్దం సుదర్శన్‌రెడ్డి మాట్లాడుతూ కార్యక్రమంలో మూడు రోజులపాటు జిల్లా కేంద్రంలో మండల రిసోర్స్ పర్సన్‌లకు శిక్షణ ఇవ్వడం జరుగుతుందని విధిగా ఎంపిక చేయబడినటువంటి రిసోర్స్ పర్సన్లు సమయానికి సంబంధిత పాఠ్య పుస్తకాలతో హాజరై ఆశించిన ఫలితాలను సాధించేలా కృషి చేయాలన్నారు. తొలిమెట్టు జిల్లా స్థాయి శిక్షణ కార్యక్రమం కోసం మంగళవారం మండల విద్యాశాఖ అధికారులు, జిల్లా రిసోర్స్‌పర్సన్‌లతో సమీక్షా సమావేశం నిర్వహించి తగు ఏర్పాట్లు చేయడం జరిగిందని వారు తెలిపారు.

ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీల ద్వారా ఏఎన్‌ఎంల నియామకం

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

ములుగు, భూపాలపల్లి జిల్లాలలోని గిరిజన ఆశ్రమ పాఠశాలలో, ప్రీ మెట్రిక్, పోస్ట్ మెట్రిక్ హాస్టళ్లలో 2023-24 విద్యా సంవత్సరానికి ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయడానికి ఏఎన్ఎం ఉద్యోగం కోసం దరఖాస్తులు స్వీకరించబడినవి ఇట్టి ఏఎన్ఎంల నియామకం కొరకు ఆసక్తి, కలిగిన ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలు ఎటురునాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి కార్యాలయంలో ఈనెల 20వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీలకు ఉండవలసిన అర్హతలు, ప్రభుత్వ విమాన ప్రకారం ఔట్‌సోర్సింగ్ ఏజెన్సీ జిల్లా కలెక్టర్లతో ప్యానెల్ అయి ఉండాలన్నారు అదేవిధంగా తప్పనిసరిగా కనీసం మూడు 3 సంవత్సరాలుగా ప్రభుత్వ సంస్థ ఉద్యోగాలను స్పాన్సర్ చేసిన అనుభవం ఉండాలన్నారు. ఏజెన్సీ మునుపటి రెండు సంవత్సరాల కనీసం రూ.50 లక్షల టర్నోవర్ కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత సంవత్సరంలో ఏజెన్సీలో కనీసం 100 ఉద్యోగులు ఉండాలన్నారు. ఈపీఎఫ్ ఎస్ఐ సర్వీస్ టాక్స్ సక్రమంగా చెల్లింపులకు సంబంధించి ఏజెన్సీ ద్వారా సర్టిఫికెట్ సమర్పించాలని ఐటీడీఏ పీవో తెలిపారు.

రైతు సదస్సు విజయవంతం చేయాలి

రైతు బంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు

నవతెలంగాణ-మల్హర్‌రావు

మండలంలోని కొయ్యూర్ రైతు వేదికలో నేడు(బుధవారం) రైతులతో నిర్వహించే రైతు సదస్సు సమావేశాన్ని విజయవంతం చేయాలని మండల రైతు బంధు సమితి అధ్యక్షుడు గోనె శ్రీనివాసరావు మంగళవారం ఒక ప్రకటనలో కోరారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడారు. మండలంలోని అన్ని గ్రామాల్లో రైతు బంధు సమితి గ్రామ కమిటి అధ్యక్షులు, సింగిల్ విండో చైర్మన్, డైరెక్టర్లు, మంథని మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, రైతులు అధిక సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పిలుపు, పెద్దపల్లి, భూపాలపల్లి జిల్లాల జెడ్పీ చైర్మన్లు పుట్ట మధుకర్, జక్కు శ్రీహర్షినిల ఆదేశాల మేరకు రేవంత్‌రెడ్డి వ్యాఖ్యలను నిరసిస్తూ బీఆర్ఎస్ పార్టీ మూడు పంటలు కావాలా..కాంగ్రెస్ పార్టీ ఒమూడు గంటల కరెంట్ కావాలా అనే అంశాలపై చర్చ జరుగుతుందన్నారు.

ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

నవతెలంగాణ-టేకుమట్ల

గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలతో ప్రజలు అప్రమత్తంగా ఉండాలని స్థానిక ఎస్సై చల్ల రాజు అన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ మత్స్యకారులు వాగుల వద్దకు వెళ్లకూడదని, రైతులు మోటార్ల కాడికి వెళ్ళినప్పుడు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. రోడ్లపై చెట్లు విరిగినా, గ్రామాల్లో చెరువులు కుంటలు తెగినా, 100 కు లేదా 8712658125 నెంబర్‌లకు కాల్ లేదా వాట్సాప్ ద్వారా సమాచారం ఇచ్చి పోలీసులకు సహకరించగలరని మండల ప్రజలకు సూచించారు.

మూడు పంటలా.. మూడు గంటలా..

రైతాంగం ఆలోచించాలి.. కాంగ్రెస్ నాయకుల్ని నిలదీయాలి

జెడ్పీటీసీ గొర్రె సాగర్

నవతెలంగాణ-చిట్యాల



మూడు పంటలు పండాల మూడు గంటల కరెంట్ కావాలా రైతులు ఆలోచించుకోవాలని, కాంగ్రెస్ నాయకులను నిలదీ యాలని జెడ్పీటీసీ గొర్రె సాగర్ అన్నారు. మంగళవారం మం డలంలోని జుకల్ గ్రామ రైతు వేదికలో భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర వెంకటరమణారెడ్డి ఆదేశాలతో తెల ంగాణ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ కల్వకుంట్ల తారకరామారావు పిలుపుమేరకు రైతు సమన్వయ కమిటీ మండల కోఆర్డినేటర్ మడికొండ రవీందర్‌రావు అధ్యక్షతన నిర్వహించిన రైతు సమావేశంలో ముఖ్య అతిథులుగా పాల్గొన్న ఎంపీపీ వినోద వీరారెడ్డి, జెడ్పీటీసీ గొర్రె సాగర్, సొసైటీ చైర్మన్ కుంభం క్రాంతికుమార్‌రెడ్డిలు పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్య క్షులు రేవంత్‌రెడ్డి తెలంగాణ రాష్ట్ర రైతాం గాన్ని కించపరుస్తూ మూడు గంటల విద్యుత్ సరిపోతుందని చేసిన వాఖ్యలు తెలంగాణ రైతాంగాన్ని కించపరిచే విధంగా ఉన్నాయన్నారు. ఈసమావేశంలో రైతులకు కాంగ్రెస్ నాయకుల వైఖ రిని వివరించారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు అరెపెల్లి మల్లయ్య, స్థానిక సర్పంచ్ పుట్ట పాక మహేందర్ రైతు సమన్వయ కమిటీ పిట్ట సురేష్‌బాబు, పీఏసీవైస్ వైస్ చైర్మన్ ఏరుకొండ గణపతి, రైతు సమన్వయ గ్రామ కోఆర్డినేటర్లు చాడ సమ్మిరెడ్డి, కంచర్ల నరసింహా రెడ్డి, బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి ఏరుకొండ రాజేందర్, కాట్రేవుల కుమార్, ఉపసర్పంచ్ చాడ ఆనంద్‌రెడ్డి రైతులు తదితరులు పాల్గొన్నారు.

కాంగ్రెస్ ఆర్థికసాయం

నవతెలంగాణ-తాడ్వాయి

మండలంలోని నార్లాపూర్ గ్రామానికి చెందిన ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన బుర్రి బానయ్య దశదినకర్మకు మంగళవారం కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి, ములుగు ఎమ్మెల్యే డాక్టర్ సీతక్క ఆదేశాల మేరకు కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు బొల్లు దేవేందర్, మండల కాంగ్రెస్ పార్టీ శ్రేణులతో కలిసి రూ.5 వేల నగదు ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా బొల్లు దేవేందర్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు ఎప్పుడు అండగా ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల గౌరవ అధ్యక్షులు జాలపు అనంత రెడ్డి, సహకార సంఘం చైర్మన్ పులి సంపత్ గౌడ్, సింగిల్ విండో డైరెక్టర్ యాణాల సిద్దిరెడ్డి, ఎస్సీసెల్ మండల అధ్యక్షులు వావిలాల రాంబాబు, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు భూషణబోయిన రవికుమార్, జిల్లా సీనియర్ నాయకులు తాండాల శ్రీను, నాయకులు ఇప్ప నాగేశ్వర్ రావు, ఎనగంటి రామయ్య, జీడి రాజు, మొక్క దుర్గయ్య, సంకే శ్రావణ్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



విశ్వరూప మహాసభను విజయవంతం చేయండి

ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్ మాదిగ

నవతెలంగాణ-మహదేవ్‌పూర్

మహాదేవ్‌పూర్ మండలంలోని అన్నారం, ఎడపల్లి గ్రామాల్లోని ఎమ్మార్పీఎస్ కార్యకర్తలను యుద్ధానికి సిద్ధం చేయడం కోసం ఇంటింటా మహా సభ విశ్వరూప సభను విజయవంతం చేయాలని మంగళవారం ప్రచారం చేయడం జరిగింది. మందకృష్ణ ఆదేశాల మేరకు ఇంటికొక్కరై కదం తొక్కాలని హైదరాబాద్‌లో జరిగే మహాసభను విజయవంతం చేయాలని, గ్రామంలోని ఎమ్మార్పీఎస్. అనుబంధ వార్తలు, సంఘాలను ఏకం చేయడం కోసం తీసుకున్న నిర్ణయంలో భాగంగా ఎమ్మార్పీఎస్ శ్రేణులు ఇంటికొకరై హైదరాబాద్‌కు తరలి రావాలని, కూలీ పనులు చేసుకున్న దానిలో 4 రోజులకు ఎంత వస్తే అంతా ఉద్యమం కోసం ఖర్చు చేయాలని ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు బెల్లంపల్లి సురేష్‌మాదిగ పేర్కొన్నాడు. ఈప్రచారంలో భాగంగా ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నల్లబూగ ధర్మయ్య మాదిగ, మంచినీళ్ల దుర్గయ్య, వేమునూరి జక్కయ్య మంచినీళ్ల శ్రీనివాస్, మండల అధికార ప్రతినిధి మంథని రవితేజ, ఎమ్మార్పీఎస్ మండల వైస్ ప్రెసిడెంట్ అంబాల వెంకటేష్, గ్రామ శాఖ అన్నారం అధ్యక్షులు ఇరుగురాల్ల రాజ, ఎడపల్లి గ్రామ శాఖ అధ్యక్షులు మహేష్, రాజశేఖర్ బాపు, ఉపాధ్యక్షులు సమ్మరాజు, సీనియర్ నాయకులు శ్రీకాంత్, సొదండి దేవేందర్, మంచినీళ్ళ.రంజిత్, ఇరుగురాళ్ళ పోచయ్య, మంచినీళ్ళ చిన్నయ్య, లింగయ్య, ఇరుగురాళ్ల నగేష్, శ్రీనివాస్ తదితులున్నారు.



గర్భిణీలకు సహకరించిన ఎఎస్‌పీ

కృతజ్ఞతలు తెలిపిన గ్రామస్తులు

నవతెలంగాణ-ఏటూరునాగారంఐటీడీఏ

వాగులను దాటలేక అవస్థలు పడుతున్న గర్భిణీ మహిళకు రక్షణ కల్పించి సురక్షితంగా స్థానిక పోలీసులు ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఏటూరునాగారం మండల వ్యాప్తంగా గత రెండు రోజులుగా భారీ వర్షాలు కురుస్తున్నాయి. కాగా మండలంలోని ఎల్బెట్టిపల్లి గ్రామానికి వెళ్లే దారిలో జంపన్న వాగు, అల్లంవారి ఘనపురం వద్ద కణుకుల వాగు వరదలకు ప్రమాదంగా మారి ప్రవహిస్తున్నాయి. కాగా వీరాపురం గ్రామానికి చెందిన సొలం వాణి పురిటినొప్పులతో బాధపడుతూ వాగులు దాటలేక సతమతమవుతున్న విషయాన్ని తెలుసుకున్న స్థానిక ఎఎస్పి సంకీర్త్, సిఐ రాజులు సిబ్బందితో సంఘటన స్థలానికి వెళ్లి గర్భిణీ మహిళను సురక్షితంగా వాగులు దాటించి ప్రభుత్వ ఆస్పత్రికి అంబులెన్స్ ద్వారా పంపించారు. గ్రామస్తులు పోలీసుల పనితీరును హర్షించి ధన్యవాదాలు తెలిపారు.



మాజీ సీబీఐ జేడీని కలిసిన పద్మశాలి సంఘం నాయకులు

నవతెలంగాణ-భూపాలపల్లిటౌన్

మాజీ సీబీఐ డైరెక్టర్, చైర్మన్ జెడి లక్ష్మీనారాయణను జిల్లా పద్మశాలి సంఘం నాయకులు మర్యాదపూర్వకంగా కలిశారు. మంగళవారం జిల్లా పర్యటనకు వచ్చిన లక్ష్మీనారాయణకు స్వాగతం పలికారు. ఈసందర్భంగా లక్ష్మీనారాయణ మాట్లాడుతూ రాష్ట్రంలో అన్ని గ్రామాలు ఆదర్శంగా రూపుదిద్దుకోవాలని, అందుకోసం ప్రజలు, ప్రభుత్వాలు ఏమి చేయాలన్న అంశంపై పరిశోధన (పీహెచ్‌డి) చేస్తున్నట్లు వివరించారు. ఆదర్శ గ్రామాలుగా అభివృద్ధి చేసుకుంటే గ్రామంతో పాటు అక్కడి ప్రజలకు చాలా గౌరవం పెరుగుతుందని తెలిపారు. లక్ష్మీనారాయణను కలిసిన వారిలో పద్మశాలి సంఘం జిల్లా నాయకులు భాగవతం భిక్షపతి, గోనె భాస్కర్, ఈగ రవికిరణ్, కుసుమ కృష్ణమోహన్, దాసరి సుదర్శన్, అడ్డగట్ల శ్రీధర్ తదితరులు ఉన్నారు.



బెస్తగూడెంలో ఉచిత వైద్య శిబిరం

నవతెలంగాణ-మంగపేట

మండలంలోని చుంచుపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధి బెస్తగూడెం(కొత్తమల్లూరు) గ్రామ ంలో ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు వైద్యురాలు యమున తెలి పారు. ఈసందర్భంగా గ్రామంలోని సుమారు 45 మంది గర్భిణీలకు, ముగ్గురు పిల్ల తల్లులకు, 9 మంది షుగర్ వ్యాధి గ్రస్తులకు, 6 గురు జ్వర పీడితులకు పరీక్షలు నిర్వహించి వందమందికి వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేసినట్లు తెలిపారు. అనంతరం యమున మాట్లాడుతూ వర్షాకాలంలో వచ్చే వ్యాధుల గురించి వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రత గురించి అవగాహన కల్పించడం జరిగింది. ఈకార్యక్రమంలో పిహెచ్ఎన్ శైలజ, హెచ్‌వీ ముత్తమ్మ, ఏఎన్ఎం సీత, ఆశ సుజాతలు పాల్గొన్నారు.

ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలి

నవతెలంగాణ-మంగపేట

వర్షాకాలం సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలున్నందున మండలంలోని 25 గ్రామపంచాయతీలలో ప్రభుత్వం ఉచిత వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని మండల కాంగ్రెస్ వర్కరింగ్ ప్రసిడెంట్ నర్రా కిషోర్ మంగళవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. రెండురోజులుగా మండలంలో వర్షాలు కురుస్తున్నందున గిరిజన గ్రామాల్లో దోమలు, ఈగలు ప్రబలే అవకాశాలున్నందున వైద్యాధికారులు గ్రామాల్లో దోమల మందు పిచికారి చేసి దోమ తెరలు అందించాలని కోరారు. చాలా గ్రామాల్లో కనీస సౌకర్యాలు లేక ప్రజలు ఇబ్బంది పడుతున్నందున వెంటనే మౌళిక సౌకర్యాలపై మండలాధికారులు, పంచాయతీ కార్యదర్శులు దృష్టి సారించాలని కిశోర్ ప్రకటనలో డిమాండ్ చేశారు.